



Truth of News

# సూర్య వాస్తవం

http://www.suryavastavam.in

చీఫ్ ఎడిటర్ : మహ్మద్ షఫీ అహ్మద్

ఆదివారం, 04 ఆగస్టు 2024 | విజయవాడ | సంపుటి 1 | సంచిక 57 | పేజీలు 8+8 | వెల: రూ. 6.50

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi

IRS PUBLICATIONS
irspublications12@gmail.com

## కేదార్‌నాథ్‌లో చిక్కుకున్న తెలుగువారు

ఆహారం, నీరు దొరక్క అవస్థలు
సాయంకోసం కేంద్రమంత్రి బండికి వినతి

న్యూఢిల్లీ,ఆగస్ట్3(సూర్య వాస్తవం): ఉత్తరాఖండ్‌లో భారీ వర్షాలు బీభత్సం సృష్టిస్తున్నారు. కేదారనాథ్ ప్రాంతంలో అయితే మిగతా 2లో..



## పశ్చిమాసియాలో ఉద్రిక్త పరిస్థితులు

ఇజ్రాయిల్‌లో భారతీయులు అప్రమత్తంగా ఉండాలి
హెచ్చరికలుచేసిన భారత ప్రభుత్వం

టెల్‌అవీవ్,ఆగస్ట్3(సూర్య వాస్తవం): పశ్చిమాసియాలో నెలకొన్న ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో పలు విమానయాన సంస్థలు తమ సర్వీసులను రద్దు చేస్తున్న విషయం తెలిసిందే. ఈ క్రమంలో ఇజ్రాయెల్‌లో ఉన్న భారతీయ పౌరులకు మన రాయబార కార్యాలయం తాజా అడ్వైజరీ జారీ చేసింది. అప్రమత్తంగా ఉంటూ భద్రతా నియమాలను పాటించాలని సూచించింది. భారత పౌరుల ప్రయాణాలకు సంబంధించి లెబనాన్‌లోని భారత రాయబార కార్యాలయం అడ్వైజరీ జారీచేసిన మరుసటి రోజు ఇజ్రాయెల్‌లోని కార్యాలయం మన పౌరులను అప్రమత్తం చేసింది. ఇజ్రాయెల్‌లో ఉన్న భారతీయ పౌరులు జాగ్రత్తగా వ్యవహరించండి. దేశంలో అనవసరమైన ప్రయాణాలకు దూరంగా ఉండండి. మిగతా 2లో..

# అక్రమార్కులను వదిలే ప్రసక్తిలేదు

## పాలనను గాడిలో పెడుతున్నాం

మీడియాతో సిఎం చంద్రబాబు
టిడిపి కార్యాలయంలో సిఎం చంద్రబాబు
అర్జీలు సమర్పించేందుకు భారీగా జనం రాక



అమరావతి,ఆగస్ట్3(సూర్య వాస్తవం): అక్రమాలకు పాల్పడిన అధికారులను వదిలేది లేదని సీఎం చంద్రబాబు హెచ్చరించారు. పాలనను గాడిలో పెడుతున్నామని, అక్రమాలను వెలికి తీస్తున్నామని అన్నారు. అక్రమార్కులు ఎవరైనా వదిలి పెటట్బోమని అన్నారు. మంగళగరిలోని తెదేపా కేంద్ర కార్యాలయంలో ప్రజల నుంచి వినతులు స్వీకరించిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. వినతులు అన్నింటిని పరిష్కరించడమే తమ లక్ష్యమన్నారు. రెవెన్యూ సంబంధిత సమస్యలపైనే అధికంగా ఫిర్యాదులు వచ్చాయన్నారు. ఈ సమస్యలకు కారణమైన అధికారులపై చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. వైకాపా కారణంగా ప్రతి మండలంలోనూ ఓ భూకుంభకోణం వెలుగు చూస్తోందని తెలిపారు. రికార్డులను కూడా తారుమారు చేశారని చంద్రబాబు ఆరోపించారు. రీసర్వే అస్తవ్యస్తంగా మిగతా 2లో..

## తల్లిదండ్రులను కోల్పోయిన బాలికకు అండ

మిద్దె కూలి కుటుంబం మృతి చెందిన ఘటనపై బాబు దిగ్భ్రాంతి
బాలిక పేరున పదిలక్షలు.. నానమ్మ పేరున 2 లక్షల డిపాజిట్
తగిన సహాయం అందించాలని కలెక్టర్‌కు సిఎం ఆదేశాలు

అమరావతి,ఆగస్ట్3(సూర్య వాస్తవం): నంద్యాల జిల్లాలో మిద్దె కూలి ఓ కుటుంబంలో నలుగురు మృతి చెందిన ఘటనపై ఏపీ సీఎం చంద్రబాబు స్పందించారు. చాగలమర్రి మండలం చిన్నవంగలి గ్రామంలో అర్ధరాత్రి మట్టి మిద్దె కూలి ఒకే కుటుంబంలో నలుగురు చనిపోవడంపై చంద్రబాబు తీవ్ర విచారం వ్యక్తం చేశారు. ఈ ఘటన తనను తీవ్ర ఆవేదనకు గురిచేసిందన్నారు. అంతా నిద్రిస్తున్న సమయంలో కుటుంబంపై అర్ధరాత్రి మట్టి మిద్దె కూలింది. ఈ ఘటనలో తల్లపురెడ్డి గురుశేఖర్ తో పాటు ఆయన భార్య, ఇద్దరు పిల్లలు మిగతా 3లో..

## త్వరలోనే మహిళలకు ఉచిత బస్సు పథకం

రాష్ట్ర రవాణాశాఖ మంత్రి రాంప్రసాద్ రెడ్డి

చిత్తూరు,ఆగస్ట్3(సూర్య వాస్తవం): ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ఇచ్చిన సూపర్ సిక్స్ పథకాల హామీల అమలుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఎన్డీయే ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి రాంప్రసాద్ రెడ్డి ఉద్ఘాటించారు. మహిళలకు త్వరలోనే ఉచిత బస్సు సౌకర్యం కల్పిస్తామని మంత్రి హామీ ఇచ్చారు. చిత్తూరులో మూడు ఆర్టీసీ డిపోలకు చెందిన మిగతా 2లో..



## చెత్తకుప్పలో ప్రభుత్వ ఫైళ్లు

అమరావతి,ఆగస్ట్3(సూర్య వాస్తవం): ప్రభుత్వ శాఖకు సంబంధించిన ఫైల్స్ రోడ్డుపక్కన చెత్తుకుప్ప దగ్గర ప్రత్యక్షం అయ్యాయి.. ఈ గుంటూరులో పశ్చిమ తహసీల్దార్ కార్యాలయం ఆవరణలోని చెత్తలో దుండగులు ఫైళ్లను పడేశారు. అయితే, అధికారులు వచ్చేసరికి చెత్తలోని దస్త్రాలు మాయం అయ్యాయి. దీంతో సీసీటీవీ ఫుటేజీని పరిశీలించిన తర్వాత పూర్తి వివరాలు వెల్లడిస్తామని తహశీల్దార్ ఫణీంద్ర తెలిపారు. ఈ ఘటనకు సంబంధించిన మరింత సమాచారం తెలియాల్సి ఉంది. గతంలో ఆంధ్రప్రదేశ్ స్టేట్ బేవరేజెస్ కార్పొరేషన్ లిమిటెడ్ సంబంధించిన ఫైల్స్ దగ్ధం ఘటన సంచలనం సృష్టించిన విషయం విదితమే కాగా.. ఈ ఘటనపై సీఐడీ అధికారులు విచారణ కొనసాగిస్తున్నారు..

# సహకార వ్యవస్థలో ఈ-కేవైసీ

## పారదర్శకంగా సేవల అమలుకు కృషి

కౌలురైతు చట్టం రద్దు చేసి.. త్వరలో కొత్త చట్టం
సహకార సంఘాల్లో సభ్యులుగా కౌలు రైతులకు చోటు
ఆప్కాబ్ రాష్ట్రస్థాయి సమావేశంలో మంత్రి అచ్చన్నాయుడు



విజయవాడ,ఆగస్ట్3(సూర్య వాస్తవం): సహకార వ్యవస్థలో ఈ-కేవైసీ అమలు చేసి పారదర్శకంగా సేవలు అందిస్తామని వ్యవసాశాఖ మంత్రి అచ్చెన్నాయుడు తెలిపారు. వైసీపీ ప్రభుత్వం తీసుకొచ్చిన కౌలు రైతు చట్టం రద్దు చేసి, త్వరలో కొత్త చట్టం తీసుకొస్తామని అచ్చెన్నాయుడు స్పష్టం చేశారు. సహకార సంఘాల ద్వారా రైతులకు అన్ని విధాలా సేవలు అందించి, కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తున్నామని అన్నారు. విజయవాడలో శనివారం నిర్వహించిన ఆప్కాబ్ రాష్ట్ర స్థాయి సమీక్ష సమావేశానికి అచ్చెన్నాయుడు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సమావేశంలో మంత్రి అచ్చెన్నాయుడు పాల్గొని పలు కీలక అంశాలపై చర్చించారు. గత ప్రభుత్వం తీసుకొచ్చిన కౌలురైతు చట్టం రద్దు చేసి.. త్వరలో కొత్త చట్టం తెస్తామని హామీ ఇచ్చారు. రాష్ట్రంలో ప్రతి కౌలు రైతుకు న్యాయం జరగాలని మిగతా 2లో..

# వయనాడు సహాయకచర్యల్లో అద్భుతం

కొండలో చిక్కుకున్న గిరిజన కుటుంబం గుర్తింపు
అతి కష్టంమీద కిందకు తీసుకుని వచ్చిన అటవీ బృందం
బృందాన్ని అభినందించిన కేరళ సిఎం విజయ్



వయనాడ్,ఆగస్ట్3(సూర్య వాస్తవం): కేరళలోని వయనాడ్‌లో కొండచరియలు విరిగిపడిన ఘటనలో ఓ వైపు మృతుల సంఖ్య అంతకంతకూ పెరుగుతోంది. అదే సమయంలో మిగతా 2లో..

## సమిష్టి కృషితోనే ఎపి అభివృద్ధి

పార్టీలకు అతీతంగా పనిచేయాల్సిందే
గుంటూరు జడ్పీ సమావేశంలో మంత్రి నాదెండ్ల

గుంటూరు,ఆగస్ట్3(సూర్య వాస్తవం): ఏపీ అభివృద్ధి కావాలంటే సమష్టిగా పని చేయాలని పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ సూచించారు. పార్టీలకు మిగతా 2లో..

# కొవ్వాడ ఎర్రకాలువల ఆధునీకరణ

కేంద్ర నిధులకోసం ప్రయత్నిస్తా..
250 కోట్లతో రాజమండ్రి స్టేషన్ అభివృద్ధి
ఎంపి పురంధేశ్వరి వెల్లడి



రాజమండ్రి,ఆగస్ట్3(సూర్య వాస్తవం): కొవ్వాడ ఎర్ర కాలువలను ఆధునికీకరించడానికి అవసరమైతే కేంద్ర నిధులను తీసుకుని వస్తానని.. ఏపీ బీజేపీ అధ్యక్షురాలు, రాజమహేంద్రవరం ఎంపీ పురందేశ్వరి పేర్కొన్నారు. ఎర్ర కాలువ, కొవ్వాడ కాలువ, తాడిపూడి కాలువ వల్ల రైతులు ఇబ్బందులకు గురవుతున్నారని తెలిపారు. కాలువల వల్ల రైతులు ఇబ్బంది పడకుండా శాశ్వత పరిష్కారం కోసం చూస్తున్నామన్నారు. ప్రస్తుత సీజన్‌లో తుఫాను అధిక వర్షాల ప్రభావంతో 2300 ఎకరాలు ముంపునకు గురయ్యాయన్నారు. ప్రతి సంవత్సరం మిగతా 3లో..

## హెల్త్ వర్సిటీ పేరు మార్పు

ఎన్టీఆర్ హెల్త్ యూనివర్శిటీగా గెజిట్ విడుదల

అమరావతి,ఆగస్ట్3(సూర్య వాస్తవం): వైఎస్సార్ హెల్త్ యూనివర్శిటీ పేరు మార్పుపై ఏపీ ప్రభుత్వం శనివారం గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేసింది. ఇక నుంచి ఎన్టీఆర్ హెల్త్ యూనివర్శిటీ పేరుతో కార్యకలాపాలు కొనసాగనున్నాయి. గతంలో ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ పేరును వైసీపీ ప్రభుత్వం వైఎస్ఆర్ హెల్త్ యూనియర్సిటీగా మార్చింది. గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్ ఆమోదం తెలపడంతో వైసీపీ ప్రభుత్వం మిగతా 2లో..

## కూచిపూడి నర్తకి యామినీ కృష్ణమూర్తి కన్నుమూత

న్యూఢిల్లీ,ఆగస్ట్3(సూర్య వాస్తవం): ప్రముఖ భరతనాట్య, కూచిపూడి నర్తకిగా ఖ్యాతిగాంచిన యామినీ కృష్ణమూర్తి (84) కన్నుమూశారు. వృద్దాప్య సంబంధిత అనారోగ్య సమస్యలతో గత కొంతకాలంగా బాధపడుతున్న ఆమె.. ఢిల్లీలోని అపోలో ఆసుపత్రిలో చికిత్సపొందుతూ శనివారం తుదిశ్వాస విడిచారు. ఆంధ్రప్రదేశ్‌లోని మదనపల్లెలో 1940లో జన్మించారు. యామినీకి 1968లో పద్మశ్రీ, 2001లో మిగతా 2లో..

# శ్రీశైలంలో పర్యాటకుల సందడి

ప్రాజెక్ట్ అందాలు వీక్షించేందుకు భారీగా రాక
వాహనాలతో పదికిలోమీటర్ల మేర ట్రాఫిక్‌జామ్

శ్రీశైలం,ఆగస్ట్3(సూర్య వాస్తవం): శ్రీశైలం జలాశయం పదిగేట్లను ఎత్తడంతో ఆనకట్టకు సందర్శకుల తాకిడి పెరిగింది. వారంతం కావడంతో శనివారం తెలుగు రాష్ట్రాలతో పాటు వివిధ ప్రాంతాల నుంచి పెద్ద ఎత్తున పర్యాటకులు తరలివచ్చారు. ఆనకట్ట వద్దకు చేరుకుని శ్రీశైలం జలాశయం రేడియల్ క్రస్ట్‌గేట్ల నుంచి పరుగులు తీస్తున్న కృష్ణమ్మ పరవళ్లను చూస్తూ ఉత్సాహంగా గడిపారు. దీంతో జలాశయం పరిసర మార్గాల్లో మిగతా 3లో..



## త్వరలోనే మహిళలకు ఉచిత బస్సు పథకం

మొదటిపేజీ తరువాయి..

17కొత్త బస్సులను మంత్రి రాంప్రసాద్ రెడ్డి ప్రారంభించారు. చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్, పూతలపట్టు ఎమ్మెల్యే మురళీ మోహన్, పుంగనూరు నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ చల్లా రామచంద్రారెడ్డి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ.. 'ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు త్వరలోనే మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం తీసుకువస్తాం. దీని కోసం పొరుగు రాష్ట్రాలు అమలు చేస్తున్న ఉచిత బస్సు విధానాన్ని అధ్యయనం చేస్తున్నాం. పూర్తి సమాచారం సేకరించిన అనంతరం కార్యక్రమ అమలుకు శ్రీకారం చుడతాం. ఐదేళ్ల పాలనలో వైసీపీ ప్రభుత్వం ఆర్టీసీని గాలికి వదిలేసింది. ప్రజా రవాణా వ్యవస్థను నిర్లక్ష్యం చేసింది. ఆర్టీసీ సంస్థను గాడిలో పెట్టడంతోపాటు ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాల అందించడం కోసమే కొత్త బస్సులు తెస్తున్నాం. మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అవినీతి అక్రమాలు, భూముల దందాపై చట్టం తన పని తాను చేసుకుపోతుంది. తప్పు చేసిన వారు ఎంతటి వారైనా చట్టం నుంచి తప్పించుకోలేరు. పుంగనూరు నియోజకవర్గంలో పెద్దిరెడ్డి అవినీతి అక్రమాలను బయటకు తీసే క్షేత్రస్థాయి పర్యటనకు ఈనెల 5న శ్రీకారం చుడుతున్నామని వెల్లడించారు.

## కేదార్‌నాథ్‌లో చిక్కుకున్న తెలుగువారు

మొదటిపేజీ తరువాయి..

కుండపోతగా వర్షాలు కురుస్తున్నాయి. దీంతో కేదార్‌నాథ్‌కు వెళ్లిన అనేక మంది యాత్రికులు వర్షాలకు తీవ్ర ఇబ్బందులు పడుతున్న పరిస్థితి ఎదురయ్యింది. అలాగే పలువురు తెలుగు యాత్రికులు కూడా కేదార్‌నాథ్ వద్ద వరదల్లో చిక్కుకున్నట్లు తెలుస్తోంది. క్లౌడ్ బరస్ట్, భారీ వర్షాల కారణంగా నడక మార్గం దెబ్బతిన్నది. గౌరీకుండ్ – కేదార్‌నాథ్ మధ్య 13 చోట్ల మార్గం విధ్వంసమైంది. దీంతో పలువురు యాత్రికులు ఎక్కడికక్కడ చిక్కుకుపోయారు. దీంతో పోలీసులు, సహాయక బృందాలు యాత్రికులను హెలీకాప్టర్లతో తరలిస్తున్నారు. అయితే అక్కడి ప్రతికూల వాతావరణం సహాయ చర్యలకు విఘాతం కల్గిస్తున్నది. స్థానికులకే ప్రాధాన్యతనివ్వడంతో దూరప్రాంత యాత్రికులు అక్కడే నిలిచిపోయారు. దీంతో ఆహారం, నీరు అందక యాత్రికులు ఇబ్బందులు పడుతున్నారు. కాగా.. కేదార్‌నాథ్ స్వర్గ రోహిణి కాటేజిలో పలువురు తెలుగు యాత్రికులు సహాయం కోరుతూ కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌కు మెసేజ్ చేశారు. ఆహారం, నీరు దొరక్క ఇబ్బందులు పడుతున్నామని తమకు సహాయం అందించాల్సింది గా కేంద్రమంత్రిని తెలుగు యాత్రికులు కోరారు. వెంటనే స్పందించిన బండి సంజయ్.. ఉత్తరాఖండ్ అధికార యంత్రాంగంతో మాట్లాడారు. వారిని సురక్షితంగా బయటకి తీసుకొచ్చే ప్రయత్నం చేస్తామని జిల్లా కలెక్టర్ తెలిపారు.

# అక్రమార్కులను వదిలే ప్రసక్తిలేదు



మొదటిపేజీ తరువాయి..

జరగడం వల్లే ప్రజలకు ఇబ్బందులు వస్తున్నాయి. ప్రతి జిల్లాలో రెవెన్యూ సంబంధిత ఫిర్యాదుల స్వీకరణకు ప్రాధాన్యం ఇస్తాం. రెవెన్యూ శాఖను గత ప్రభుత్వంలో నిర్వీర్యం చేశారు. మదనపల్లె ఘటనే రెవెన్యూ శాఖ నిర్వీర్యానికి ఉదాహరణ. వ్యవస్థలను 100 రోజుల్లో గాడిన పెడతాం. రెవెన్యూ శాఖను ప్రక్షాళన చేస్తాం. భూ కబ్జాదారులపై కఠిన చర్యలు తీసుకుంటాం. సమస్యలను విభాగాల వారీగా విభజించి పరిష్కరిస్తాం. వినతులు ఇచ్చేందుకు అమరావతి రాకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేస్తాం. నియోజకవర్గాలు, జిల్లాల్లో ఫిర్యాదులు తీసుకునేలా ఏర్పాట్లు చేస్తాం.
నా పర్యటనల వల్ల ఎవరూ ఇబ్బందిపడకుండా మార్పులు తెస్తాం. శాఖల వారీగా సమీక్షలు సత్ఫలితాలు ఇస్తున్నాయని చంద్రబాబు తెలిపారు. ప్రజా సమస్యలను వినేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయు శనివారం ఉదయం టీడీపీ కేంద్ర కార్యాలయానికి చేరుకున్నారు. ప్రజల వద్ద నుంచి వినతి పత్రాలు, పార్టీ శ్రేణుల నుంచి అర్జీలను సీఎం స్వీకరించారు.
ఈ సందర్భంగా సీఎంను కలిసి వినతి పత్రాలు సమర్పించేందుకు పార్టీ కార్యాలయానికి పెద్ద సంఖ్యలో అర్జీదారులు తరలివచ్చారు. ముందుగా దివ్యాంగుల నుంచి వినతి పత్రాలను స్వీకరించి చంద్రబాబు వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రతీ ఒక్కరి సమస్యలు పరిష్కరిస్తామని వారికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు హామీ ఇచ్చారు. కాగా.. టీడీపీ శ్రేణులు గడిచిన 50 రోజులుగా 10 వేలకుపైగా అర్జీలు తీసుకున్నారు. కాగా... గత నెల జూలై 17 నుంచి ప్రజల నుంచి అర్జీలను స్వీకరించే కార్యక్రమం మొదలైంది. ప్రతీరోజు ఏపీ మంత్రులు, ఎమ్మెల్యేలు, తెలుగుదేశం నేతలు ప్రజా సమస్యలపై వినతి పత్రాలను స్వీకరించారు. టీడీపీ పార్టీ కేంద్ర కార్యాలయంలో ప్రజల నుంచి వినతులు స్వీకరించి వారి సమస్యలను పరిష్కరించడానికి కృషి చేశారు. ఈమేరకు టీడీపీ ప్రత్యేక ఏర్పాట్లు చేపట్టారు. పార్టీ కార్యాలయంలో తప్పనిసరిగా మంత్రులు అందుబాటులో ఉండాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశించారు. తెలుగుదేశం పార్టీ శ్రేణుల, ప్రజల కోసం కేంద్ర కార్యాలయంలో మంత్రులు అందుబాటులో ఉండనున్నారు. 10 రోజులు పాటు రోజుకో మంత్రి , ఒక సీనియర్ టీడీపీ నేత అందుబాటులో ఉండే విధంగా అధిష్ఠానం కార్యాచరణ రూపొందించిన విషయం తెలిసిందే.



## సమిష్టి కృషితోనే ఎపి అభివృద్ధి

మొదటిపేజీ తరువాయి..

అతీతంగా అభివృద్ధి కోసం అందరూ కలిసి రావాలని పిలుపునిచ్చారు. లా అండ్ ఆర్డర్ విషయంలో ఏ పార్టీ అయినా చర్యలు ఒకేలా ఉంటాయని చెప్పారు. శనివారం నాడు గుంటూరు జిల్లా పరిషత్ సమావేశంలో క్షేత్ర స్థాయిలో జరగాల్సిన అభివృద్ధి పనుల గురించి మంత్రి నాదెండ్ల మనోహర్ చర్చించారు. ఈ సమావేశంలో అధికారులకు మంత్రి నాందెడ్ల మనోహర్ పలు కీలక సూచనలు, సలహాలు ఇచ్చారు. పేదలకు అందించే బియ్యం పంపిణీలో వైసీపీ ప్రభుత్వంలో చాలా అక్రమాలు జరిగాయని ఆరోపించారు. రేషన్ బియ్యం దారి మళ్లించడంలో బడా బాబులు పాత్ర ఉందని విమర్శించారు. పేదలకు అందించాల్సిన రేషన్‌లో అవినీతి చేసిన వారిపై కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ఉచిత ఇసుక విధానంలో తమ నాయకుడు పవన్ కళ్యాణ్ చాలా కఠినంగా ఉన్నారని అన్నారు. ద్వితీయ శ్రేణి నాయకులు ఎవరూ కూడా ఉచిత ఇసుక విధానంలో జోక్యం చేసుకోవద్దని సూచించారు. రేషన్ వ్యవస్థ ద్వారా పేదలకు తక్కువ ధరకు కందిపప్పు అందిస్తామని హామీ ఇచ్చారు. వచ్చే నెల నుంచి బియ్యంతో పాటు నిత్యావసర వస్తువులు అందిస్తామని నాదెండ్ల మనోహర్ హామీ ఇచ్చారు.

## కూచిపూడి నర్తకి యామినీ కృష్ణమూర్తి కన్నుమూత

మొదటిపేజీ తరువాయి..

పద్మభూషణ్, 2016లో పద్మ విభూషణ్ పురస్కారాలతో కేంద్ర ప్రభుత్వం సత్కరించింది. గతంలో తితిదే ఆస్థాన నర్తకిగా కూడా ఆమె సేవలందించారు. దిల్లీలో 'యామినీ స్కూల్ ఆఫ్ డ్యాన్స్' స్థాపించి ఎంతో మంది యువతకు భరత నాట్యం, కూచిపూడి నృత్యంలో శిక్షణ ఇచ్చారు. ఏ ప్యాషన్ ఫర్ డ్యాన్స్ పేరుతో పుస్తకం రచించారు.

## హెల్త్ వర్సిటీ పేరు మార్పు

మొదటిపేజీ తరువాయి..

ఆ బిల్లును చట్టంగా మార్చింది. గెజిట్ నోటిఫికేషన్ కూడా జారీ చేసింది. దీనిపై తీవ్ర విమర్శలు వెల్లువెత్తాయి. ఇప్పుడు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక హెల్త్ యూనివర్సిటీకి తిరిగి ఎన్టీఆర్ పేరు పెట్టాలని నిర్ణయించారు. దీనిపై జూన్ 24న ఏపీ అసెంబ్లీలో వైద్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ ప్రవేశ పెట్టిన తీర్మాణం ప్రవేశపెట్టగా.. ఏకగ్రీవంగా ఆమోదం పొందింది. దీంతో ఇవ్వాళ ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీగా గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేశారు.

# సహకార వ్యవస్థలో ఈ-కేవైసీ



మొదటిపేజీ తరువాయి..

తెలిపారు. కౌలు రైతులను సహకార సంఘాల్లో సభ్యులుగా చేర్చి రుణాలు ఇస్తామని అన్నారు. నేటి నుంచే వ్యవస్థలో మార్పు రావాలి.. లోపాలు సరిదిద్దాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. సహకార సంఘాల్లో అవినీతి జరిగిందని వస్తున్న వార్తలపై విచారణ చేయిస్తామని హెచ్చరించారు. ఆప్కాబ్ వాట్సాప్ బ్యాంకింగ్ సేవలు ప్రారంభిస్తా రని మంత్రి అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. మంత్రి అచ్చెన్నాయుడు మాట్లాడుతూ.. ఏ ప్రభుత్వానికైనా, ప్రజలకైనా వ్యవసాయం మరియు సహకార సంఘాలు అత్యంత ప్రభుత్వ ప్రయోజనాలు అందక, రైతులు కష్టాల ఊబిలో కూరుకుపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. అయితే, కూటమి ప్రభుత్వం రాకతో రైతాంగానికి మళ్లీ మంచిరోజులు రావాలని, వ్యవసాయానికి ఊతమిచ్చేలా సహకార వ్యవస్థ పనిచేయాలని దిశానిర్దేశర చేశారు. కౌలు రైతులకు రుణాలు సులభంగా అందే పరిస్థితి రావాలని, ఇప్పటికే రాష్ట్ర స్థాయి బ్యాంకర్ల కమిటీ సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు బ్యాంకర్లకు ఆదేశాలు జారీ చేశారన్నారు.
ప్రకృతి వైపరీత్యాలు కూడా రైతులను చుట్టుముట్టడటంతో



ప్రాధాన్యమైనవి అన్నారు. ఈ రంగాలు లేని సమాజాన్ని కూడా ఊహించలేమన్నారు. 2019లో తీసుకొచ్చిన చట్టాన్ని రద్దు చేసి 2016లో చేసిన చట్టాన్ని అమలు చేస్తామని పేర్కొన్నారు. భూ యజమాని అంగీకారం ఉంటేనే కార్డు ఇవ్వాలని మెలిక పెట్టడంతో, గతంలో వచ్చిన ప్రయోజనాలు కూడా అందక రైతులకు అన్యాయం జరుగుతోందన్నారు. ప్రతి కౌలు రైతుకు బ్యాంక్ రుణాలు, ప్రభుత్వ పరిహారం అందేలా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. సహకార వ్యవస్థలో ఈ-కేవైసీ అమలు చేసి పారదర్శకంగా సేవలు అందించాలన్నారు. కౌలు రైతులను సహకార సంఘాల్లో సభ్యులుగా చేర్చి రుణాలు అందించాలని, చిట్టచివరి కౌలు రైతుకు కూడా న్యాయం జరగాలన్నదే ప్రభుత్వం లక్ష్యమన్నారు. కమర్షియల్ బ్యాంకులకు ధీటుగా సహకార సంఘాలను తీర్చిదిద్దాలని, నూతన సంస్కరణలతో రైతుల జీవితాల్లో మార్పు తీసుకురావడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పని చేస్తోందన్నారు. సొంత రైతులే వ్యవసాయాన్ని వదిలేస్తున్న నేపథ్యంలో, సాగు బాధ్యతను కౌలు రైతులే తీసుకుంటున్నారని తెలిపారు. మన రాష్ట్రంలో 90 శాతానికిపైగా కౌలు రైతులే వ్యవసాయం చేస్తున్నారన్నారు. సీసీఆర్సీ పేరిట అనాలోచిత చట్టాన్ని తెచ్చి అన్నదాతలను గత ప్రభుత్వం నట్టేట ముంచిందన్నారు. సీసీఆర్సీ కార్డులు రాక, చేతికొచ్చిన పంట పాడవుతోందని, రెక్కలు ముక్కలు చేసుకుని పంట పండించినా రాబడి లేక అన్నదాత తీవ్రంగా నష్టపోతున్నాడన్నారు. ఈ క్రమంలో పెత్తందారులకు కాకుండా పేదరికంలో ఉన్న నిజమైన రైతులకు రుణాలు ఇవ్వాలని, డిజిటైలేజేషన్ తో అక్రమాలకు తావులేకుండా అధికారులంతా సమన్వయంతో పనిచేయాలన్నారు. సహకార సంఘాల్లో అవినీతి జరిగిందని వస్తున్న వార్తలపై విచారణ జరపాలని ఉన్నతాధికారులను ఆదేశించారు. రైతులకు కూటమి ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందని, ప్రతి రైతు భూమిని వెబ్ ల్యాండ్‌లో పెట్టి గత ప్రభుత్వంలో జరిగిన పొరపాట్లు జరగకుండా చూడాలని అధికారులకు సూచించారు. ఆప్కాబ్ - డీసీసీబీ, సహకార సంఘాల ద్వారా మహిళా సంఘాలకు అధిక శాతం రుణాలను అందించాలన్నారు. అన్ని జిల్లాల్లో ఆప్కాబ్ మరియు డీసీసీబీ శాఖలను విస్తరించి ప్రజలకు ఇంకా మెరుగైన సేవలు అందించాలన్నారు. అలాగే, సహకార బ్యాంకులకు మరియు సంఘాలకు రావల్సిన బకాయిలను అందజేసేలా చర్యలు తీసుకుంటామని మంత్రి స్పష్టం చేశారు. మంత్రి శాఖల అడ్మినిస్ట్రేషన్‌లో తనకంటూ ఒక బ్రాండ్ ఉందని.. తాను సేవలందించే శాఖలకు మరింత వన్నె తీసుకురావడమే తన లక్ష్యమన్నారు.

## దేశవ్యాప్తంగా 2కోట్ల ఇళ్ల నిర్మాణం

### మంత్రి పెమ్మసాని చంద్రవేఖర్ వెల్లడి

గుంటూరు,ఆగస్ట్3(సూర్య వాస్తవం): దేశవ్యాప్తంగా 2 కోట్ల ఇళ్ల నిర్మాణానికి కేంద్రం అనుమతిచ్చిందని కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ తెలిపారు. గత ప్రభుత్వ తీరు వల్లే ఇళ్ల నిర్మాణాల్లో రాష్ట్రం వెనకబడిందని అన్నారు. గుంటూరులో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. కేంద్ర నిధులను వినియోగించుకుంటే ఇప్పటికే 5, 6 లక్షల ఇళ్లు కట్టించి ఉండొచ్చన్నారు. ఉపాధి హామీకి సంబంధించి కేంద్రం పరిమితి లేకుండా నిధులు మంజూరు చేస్తోందని చెప్పారు. నరేగా నిధుల వినియోగంలోనూ గత ప్రభుత్వం విఫలమైందన్నారు. పూర్తి స్థాయిలో నిధులు వినియోగించుకొని జల్‌జీవన్ మిషన్ పూర్తి చేసుకోవాల్సిన అవసరముందని పెమ్మసాని అన్నారు.

# వయనాడు సహాయకచర్యల్లో అద్భుతం

మొదటిపేజీ తరువాయి..

సహాయకచర్యల్లో సిబ్బంది నిరంతరాయంగా ప్రమిస్తోంది. ఈ రక్రమంలో గిరిజన కుటుంబాన్ని కాపాడిన తీరు ఇప్పుడు సర్వత్రా ప్రశంసలు అందుకుంటోంది. విపత్తులో కొండ చరియలు విరిగిపడటంతో గ్రామాల ఆనవాళ్లు లేకుండా పోయాయి. వందల ఇళ్లు నేలమట్టమయ్యాయి. వందల మంది బురద మట్టిలో కూరుకుపోయారు. విపత్తు నిర్వహణ బృందాలు, సైనికులు నేటికీ సహాయక చర్యలు కొనసాగిస్తున్నారు. కాగా కల్పేట ఫారెస్ట్ ఆఫీసర్ కె.హాషిస్ నేతృత్వంలోని రెస్క్యూ బృందం తమ ప్రాణాలకు తెగించి ఓ గిరిజన కుటుంబాన్ని రక్షించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. అధికారులు తెలిపిన వివరాల మేరకు... ఇంకా అక్కడక్కడ కొండ చరియలు విరిగిపడుతున్నా సహాయక బృందం సహాయక చర్యలు కొనసాగిస్తోంది. ఈ సమయంలో అటవీ ప్రాంతంలో ఉన్న లోయకు ఎదురుగా ఉన్న కొండపై ఓ గిరిజన కుటుంబం చిక్కుకొని ఉండడాన్ని బృందం గమనించింది. వారిని ఎలాగైనా కాపాడాలనే ఉద్దేశంతో నాలుగున్నర గంటల పాటు శ్రమించి తాళ్ల సహాయంతో కొండపైకి చేరుకున్నారు. అక్కడ పనియా తెగకు చెందిన ఓ గిరిజన కుటుంబం గుహలో చిక్కుకొని ఉండగా వారిని రక్షించారు. కాగా వారు కొద్దిరోజులుగా ఆహారం తీసుకోకపోవడంతో నలుగురు చిన్నారులు, వారి తల్లిదండ్రులు నీరసించి పోయి ఉన్నారని రెస్క్యూ అధికారి తెలిపారు. దీంతో తమ వద్ద ఉన్న ఆహారాన్ని వారికి తినిపించామన్నారు. తమతో రావాల్సిందిగా వారిని కోరగా ఆ కుటుంబం నిరాకరించిందని, సురక్షిత ప్రాంతానికి తరలిస్తామని ఎంతో బతిమాలగా వారి తండ్రి ఒప్పుకున్నారని తెలిపారు. పిల్లలు ఇద్దరినీ తమ శరీరాలకు కట్టుకొని తాళ్ల సహాయంతో గిరిజన కుటుంబాన్ని కొండపై నుంచి సురక్షితంగా కిందకు తీసుకువచ్చామని ఆయన వెల్లడించారు. అనంతరం వారిని అత్తమాల యాంటీ-పోచింగ్ కార్యాలయానికి తరలించినట్లుగా పేర్కొన్నారు. ప్రస్తుతం వారు అక్కడ సురక్షితంగా ఉన్నారన్నారు. వర్షాలు తీవ్రరూపం దాల్చడంతో అటవీశాఖ వాయనాడ్‌లోని అటవీ ప్రాంతాల్లో ఉన్న గిరిజన తెగలకు చెందిన చాలామందిని సురక్షిత ప్రాంతాలకు తరలించింది. సహాయక చర్యలు ఇంకా కొనసాగు తున్నాయని అధికారులు వెల్లడించారు. రెస్క్యూ బృందం తమ ప్రాణాలకు తెగించి ఓ కుటుంబాన్ని కాపాడిన వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారడంతో కేరళ సీఎం పినరయి విజయన్ స్పందించారు. సహాయక బృందాన్ని కొనియాడారు. వయనాడ్‌లో నెలకొన్న బీభత్సంలో అటవీ అధికారులు, రెస్క్యూ బృందాలు తీవ్రంగా శ్రమిస్తున్నాయి. రెస్క్యూ బృందం 8 గంటలపాటు శ్రమించి, ప్రాణాలకు తెగించి ఓ మారుమూల గిరిజన కుటుంబంలోని ఆరుగురి ప్రాణాలను కాపాడింది. ఈ విషాద సమయంలో సహాయక బృందాలు అందిస్తున్న తోడ్పాటు వారిలోని గొప్పతనాన్ని తెలియజేస్తోంది. మనం ఇలా ఐక్యంగా ఉంటూ ధైర్యంగా కష్టాలను ఎదుర్కొందాం.. పునర్నిర్మించుకుందాం అని ఎక్స్‌లో పోస్ట్ చేశారు.



## పశ్చిమాసియాలో ఉద్రిక్త పరిస్థితులు

మొదటిపేజీ తరువాయి..

సురక్షిత ప్రదేశాలకు దగ్గర్లో ఉండండి. పరిస్థితులను ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నాం. మన దేశ పౌరుల భద్రతకు సంబంధించి ఇజ్రాయెల్ అధికారులతో ఎప్పటికప్పుడు సంప్రదింపులు చేస్తున్నాం అని ఇజ్రాయెల్‌లోని భారత రాయబార కార్యాలయం వెల్లడించింది. ఇంగ్లిష్, హిందీ, తెలుగు, కన్నడ భాషల్లోనూ అడ్వైజరీ జారీ చేసింది. అత్యవసర పరిస్థితుల్లో సంప్రదించాల్సిన నంబర్లను పోస్టు చేసింది. హమాస్ అగ్రనేత ఇస్మాయిల్ హనియా గత మంగళవారం ఇరాన్‌లో హత్యకు గురికావడం, మరోవైపు హమాస్ సైనిక విభాగాధిపతి మహమ్మద్ డెయిఫ్‌ను హతమార్చినట్లు ఇజ్రాయెల్ తాజాగా ప్రకటించింది. ఇక, లెబనాన్‌లోని హెజ్‌బొల్లా సీనియర్ మిలిటరీ కమాండర్ ఫాద్ షుక్ర్ ఇజ్రాయెల్ జరిపిన దాడిలో మృతిచెందినట్లు వెల్లడైంది. ఈ వరుస పరిణామాలతో పశ్చిమాసియాలో మళ్లీ ఉద్రిక్తతలు తీవ్రమయ్యాయి. ఈ క్రమంలోనే ఎయిరిండియా కూడా ఇజ్రాయెల్‌కు విమాన సర్వీసులను నిలిపివేసింది.

## రౌడీమూకల పట్ల అప్రమత్తంగా ఉండాలి

### ప్రభుత్వానికి మాజీమంత్రి డొక్కా హెచ్చరిక

అమరావతి,ఆగస్ట్3(సూర్య వాస్తవం): నూతనంగా ఏర్పడిన ప్రభుత్వానికి ఆరు నెలలైనా సమయం ఇవ్వాలని... అయితే ఆ సమయం ఇవ్వకుండా కల్కి సినిమాలో కమాండర్ చేసినట్టు వైకాపా నేతలు కుట్రలు పన్నుతున్నారని మాజీ మంత్రి డొక్కా మాణిక్య వరప్రసాద్ వ్యాఖ్యలు చేశారు. శనివారం మీడియాతో మాట్లాడుతూ... కాంప్లెక్స్‌లో కూర్చుని ఆ కుట్రలు చేస్తోంది సజ్జల రామకృష్ణారెడ్డి అని అన్నారు.రాష్ట్రంలో ఉన్న రౌడీలను అక్కడికి పిలిచి అరాచకాలు సృష్టించాలని చూస్తున్నారని విమర్శించారు. ఈ విషయంలో నూతన ప్రభుత్వం అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ రౌడీలపైన ప్రభుత్వం కన్నేసి ఉంచాలన్నారు. గతంలో ఎక్కడ శవం దొరికిన అది మాదే అని పరామర్శకు వెళ్లేవారు ఇప్పుడు ఎక్కడ మర్డర్ జరిగిన దానికికారణం టీడీపీ అంటూ వారిపై నెట్టేస్తున్నారని మండిపడ్డారు. గత ఐదేళ్లలో మద్యం అమ్మకాల్లో లక్ష కోట్ల అవినీతి జరిగిందన్నారు. దీనిపై పూర్తిస్థాయి విచారణ చేసి బాధ్యుల నుండి ఆ సొమ్మును రికవరీ చేయాలని కోరారు. మద్యం తాగి ఆరోగ్యాన్ని చెడగొట్టుకున్న కేసులు గత ఐదేళ్లలో భారీ సంఖ్యలో ఉన్నాయన్నారు. వారంతా జే బ్రాండ్ మద్యం తాగి లివర్లు చెడిపోయి ఇబ్బంది పడుతున్నారని తెలిపారు. మద్యం కుంభకోణంలో బాధ్యుల నుంచి రికవరీ చేసిన సొమ్మును వారికి కాంపెన్సేషన్‌గా ఇవ్వాలన్నారు. గడిచిన ఐదేళ్లలో జే బ్రాండ్ మద్యం తాగి అనేక మంది యువకులు కూడా అనారోగ్యానికి లోనవుతున్నారని డొక్కా మాణిక్య వరప్రాసద్ విరుచుకుపడ్డారు.

Truth of News సూర్య వాస్తవం http://www.suryavastavam.in


# సంపాదకీయం

## సమగ్ర వ్యవసాయ ప్రణాళికలు ముఖ్యం !

రుణమాఫీ యావత్తు ప్రక్రియ పంద్రాగస్ట్ నాటికి పూర్తవుతుందని తెలంగాణ ప్రభుత్వం ఇప్పటికే ప్రకటించింది. ఈ క్రమంలో ఇక రైతులకు ఏం చేస్తే మంచిదో ఆలోచన చేయాలి. అదేపనిగా రుణమాఫీలు లేకుండా వ్యవసాయాన్ని పరిశ్రమగా చేయగలగాలి. వ్యవసాయ అనుబంధ రంగాలను ప్రోత్సహించాలి. ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమలకు ప్రోత్సాహం ఇవ్వాలి. పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించాలి. పెరుగుతున్న పప్పులు, బియ్యం, ఉల్లిగడ్డలు, అల్లం వెల్లుల్లి ధరలను దృష్టిలో పెట్టుకుని, ఆ పంటలను ప్రోత్సహించాలి. మార్కెట్లో డిమాండ్ ఉన్న పంటుల ఎక్కడెక్కడ పండుతాయో ప్రణాళికలు సిద్ధం చేసి, రైతులు ఆయా పంటలు పండిచేలా చేయాలి. భూసార పరీక్షలు జరిపించి, సేంద్రియ ఎరువులను సిద్ధంచేసి రైతులకు అందుబాటులోకి తేవాలి. దీంతో వారు కూడా ఆయా పంటలు వేయడానికి సిద్ధం అవుతారు. అవసరమైతే రైతులకు పంటలపై అవగాహనా శిబిరాలు నిర్వహించాలి. ఇలా చేయడం వల్ల ఆహారా ధాన్యాల కొరతను అధిగమిస్తాం. రైతులకు కూడా పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు దక్కుతాయన్న భరోసా కలుగుతుంది. నిజానికి దేశవ్యాప్తంగా ఇలాంటి ప్రణాళిక రావాలి. కనీసం తెలుగు రాష్ట్రాల్లో అయినా ఇలాంటి ప్రణాళికలు వస్తే దేశానికి ఆదర్శంగా ఉంటుంది. వ్యవసాయం బాగుపడాలంటే కొంతవరకు రైతులను ఆదుకోవాల్సిందే. వారికి అండగా నిలవాల్సిందే. అన్నింటికి మించి వ్యవసాయ పరంగా అన్ని రకాల సాయం అందించాల్సిందే. ఇదే సందర్భంలో వారు స్వయం సమృద్ధి సాధించేలా ప్రణాళికలు సిద్ధం చేయాలి. ప్రధానంగా వారు ఏ పంటలు వేయాలో ప్రభుత్వమే సూచించాలి. అలాగే పండించిన పంటలకు మద్దతు ధరలను ఇచ్చి కొనుగోలు చేయడంవల్ల సగం సమస్యలు తీరుతాయి. ఎరువులు, విత్తనాలు అందుబాటులో ఉంచడం, వరదలు, అకాల వర్షాల వంటి సమయాల్లో బీమా వర్తించేలా సమగ్ర బీమా పథకం ప్రవేశపెట్టి ఆదుకోవాల్సి ఉంది. మార్కెట్లో దోపిడీని అరికట్టాలి. ఇవన్నీ సమయా నుకూలంగా జరిగితే రైతులకు అంతకుమించిన సాయం అక్కర్లేదు. కానీ ఇవన్నీ పక్న పెట్టి రైతులకు ఏం చేయాలో అది చేయకుండా ప్రకటనలతో మభ్య పెట్టే ప్రయత్నం చేస్తున్నారు. వీలైతే వడ్డీలేని రుణాలకు అవకాశం ఇవ్వాలి. సహకార వ్యవస్థను బలోపేతం చేయడం ద్వారా వారికి అండగా నిలవాలి. ఇవన్నీ పక్కన పెట్టి ఎన్నికల సమయంలో తాయిలాలు ప్రకటించడం జరుగుతోంది. నిజానికి రుణమాఫీ అవసరం లేని విధంగా రైతులు ఆర్థికంగా ఎదిగేందుకు దోహదపడాలి. ఉచిత విద్యుత్ పాటు, రుణమాఫీలు లేని విధానాలు రావాలి. ఈ క్రమంలో ఉచిత విద్యుత్ అన్నది కూడా సమీక్షించాలి. ఎలాంటి రైతులకు ఇవ్వాలి...ఎంతవరకు ఇవ్వాలన్నది కూడా ముఖ్యమే. దీంతో విద్యుత్ ఆడిటింగ్ జరగాలి. వ్యవసాయం పంపుసెట్లకు ఇస్తున్న విద్యుత్‌లో ఎలాంటి పంటలు వేస్తున్నారో చూడాలి. దానికి లెక్కాపత్రం ఉండాలి. లేకుంటే దుర్వినియోగం అయ్యే ప్రమాదం ఉంది. ఇదే సందర్భంలో వ్యవసాయ పంపు సెట్లకు విద్యుత్ మీటర్లు బిగింపు ద్వారా విద్యుత్ ఆడిటింగ్ ప్రక్రియను చేపట్టాలి. ఉచిత విద్యుత్ పొందుతున్న రైతు..ఏ పంపట పండిస్తున్నాడో లెక్కలు వేయాలి. విద్యుత్ ఉచితమే అయినా ఆడిట్ జరగాల్సిందే. ఏ రైతు ఎంత విద్యుత్ వాడుతున్నాడో తెలియాలి. అలాగే ఎంత విద్యుత్ ఖర్చవుతుందో తెలుసుకోవాల్సిన అవసరం కూడా ఉంది. విద్యుత్ పేరుతో ఇతరత్రా పనులకు విద్యుత్ వినియోగిస్తున్నారా అన్నది కూడా తెలుసు కోవాలి. విద్యుత్ అక్రమాలు జరగకుండా చూసుకోవాల్సిందే. ఉచిత విద్యుత్‌ను కేవలం వ్యవసాయానికే వాడాలి. ఇందులో కూడా పారదర్శకత రావాలి. దీంతో పాటు ఒక్కో రైతుకు ఎంత భూమి ఉంది..ఏయే పంటలు వేస్తున్నారన్నది ఆరా తీయాలి. నిజంగానే ఉచిత విద్యుత్ సద్వినియోగం అవుతుందా లేదా అన్నది కూడా క్షేత్రస్థాయిలో పరిశీలన చేయాలి. ఏ పథకం కూడా దుబారా కారాదు. ఇలా కాకుండా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వానిది. ఈ ఉచిత విద్యుత్ ఖర్చులో ప్రజల భాగస్వామ్యం ఉంది. మీటర్ల విషయంలో రైతుల ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. ఎందుకంటే మీటర్లు బిగించినా ఉచిత విద్యుత్ కొనసాగుతుందనిప్రభుత్వం భరోసా ఇవ్వాలి. ఒకవేళ దీనిని నిలిపివేస్తే అప్పుడు ఆందోళనలు చేయాలి. నిజానికి మీటర్లు బిగించి రైతులకు అకౌంటబులిటీ విధించాల్సిందే. వ్యవసాయ పంపు సెట్లకు విద్యుత్ మీటర్లు బిగిస్తే జరిగే ప్రయోజనాలపై రైతులకు అవగాహన కల్పించాలి. ఏ రాష్ట్రం అయినా పారదర్శక విధానాలు అవలంబిం చాలి. రాష్ట్రంలో ప్రాజెక్టుల నిర్మాణాలు, వాటికి అవసరమయ్యే విద్యుత్ వంటి విషయాల్లో నిజాయితీ ఉండాలి. ఓ అవగాహన ఉండాలి. ప్రాజెక్టుల పనులు వేగంగా సాగుతున్న నేపథ్యం లో విద్యుత్ ప్లాంట్ల పనులు అదేస్థాయిలో ముందుకు వెళ్లాల్సిన అవసరం ఇరు తెలుగు రాష్ట్రాలపై ఉంది. రాష్ట్రంలో ఉన్న విద్యుత్ అవసరాల దృష్ట్యా నిర్మాణ పనుల్లో వేగం పెంచాల్సి ఉంది. రైతులకు ఏంకావాలో వారినే అడగాలి. ఎలాంటి సాయం కవాలో వారినుంచే సమాచారం తీసుకోవాలి. వ్యవసాయరంగం బలోపేతానికి ఇలాంటి చర్యలు దోహదపడతాయి. వాటినే అమలు చేస్తే వారు ఆనందిస్తారు. విత్తనాలు మొదలు, ఎరువులు, నీటి లభ్యత, పంటలు తదితర అంశాల సమచారమంతా ఎప్పటికప్పుడు రైతులకు చేరవేయాలి. అన్‌ఇనంటికి మించి అవసరమైన పంటలు వేసేలా రైతులను సిద్ధం చేయాలి. అలాగే వేసిన పంటలను కొనుగోలు చేసేలా మార్కెటింగ్ వ్యవస్థను బలోపేతం చేయాలి. ఇలా సమగ్ర వ్యవసాయ విధానాలను రాష్ట్రాలు అమలు చేస్తే వ్యవసాయ సంక్షోభాలు రావు.

# సాహిత్య వారసత్వానికి నూరేళ్ళ నిదర్శనం..!
# బెంగళూరు ముస్లిం లైబ్రరీ ఘన చరిత్ర..

సూర్యవాస్తవం, ప్రత్యేక ప్రతినిధి బెంగళూరు: బెంగళూరులోని శివాజీనగర్‌లోని వంద సంవత్సరాల నాటి ముస్లిం లైబ్రరీ 2014లోనే తన శతాబ్దిని ఘనంగా జరుపుకుంది. ఉర్దూ భాషను దశ దిశలా .. ప్రోత్స హించడానికి 20వ శతాబ్దపు



తొలినాళ్లలో బెంగళూరు నగరంలోని మేధావులు, ఉర్దూ భాషాభిమానులు 5 మే, 1912న ఈ లైబ్రరీని స్థాపించారు. జనవరి 1929లో, విశ్వవిఖ్యాత మహాకవి అల్లామా డాక్టర్ ముహమ్మద్ ఇక్బాల్ గౌరవార్థం ముస్లిం లైబ్రరీని ఆయన పేర అంకితం చేస్తూ..
"ఇక్బాల్ ఫండ్" పేరుతో అల్లామా ఇక్బాల్ సందర్శన నిమిత్తం విరాళాలుసేకరించారు. 'ముస్లిం లైబ్రరీ' దాని వ్యవస్థాపక వార్షి కోత్సవాన్ని 9 మే 1937న ఘనంగా జరుపుకుంది.
ముస్లిం లైబ్రరీ నిర్వ హణకు "ముస్లిం లైబ్రరీ ట్రస్ట్, బెంగుళూరు" అనే పేరుతో ఒక ట్రస్ట్ కూడా స్థాపించబడింది. మరియు ముస్లిం లైబ్రరీ నిర్వహణ నిమిత్తం ఒక నివాస భవనం అప్పట్లోనే కొనుగోలు చేయబడింది.
100 సంవత్సరాల ముస్లిం లైబ్రరీ సుదీర్ఘ చరిత్రలో, దేశం మరియు రాష్ట్రా నికి చెందిన అనేక మంది ప్రముఖులు మరియు ప్రసిద్ధ వ్యక్తులు ముస్లిం లైబ్రరీ సంద ర్శించి నిర్వాహకులకు శు భాకాంక్షలు తెలు పుతూ.. తీరు,తెన్నును కొనియాడేవారు. పలు సందర్భాల్లో లైబ్రరీని సందర్శించిన వారిలో.. ప్రఖ్యాతులు.. సయ్యద్ సులైమాన్ నద్వీ, అల్లామా డాక్టర్ సర్ ముహమ్మద్ ఇక్బాల్, మౌలానా షౌకత్ అలీ (అలీ బ్రదర్స్), మౌలానా జాఫర్ అలీ ఖాన్ (డైరెక్టర్ జమీందార్- లాహోర్), బాబా ఉర్దూ మౌల్వీ అబ్దుల్ హక్, ప్రొఫెసర్ అబ్దుల్ వహాబ్ బుఖారీ, సాగర్ నిజామీ, హజ్రత్ జోష్ మలీ హబాదీతో పాటు అనేక మంది ప్రముఖులు ఉన్నారు. ఉర్దూ సాహితీ రంగంలో పేరెన్నికగన్న .. సీమాబ్ అక్బరాబాది, మీర్జా యాస్



యగానా చింగిజి, ఎజాజ్ సిద్ధిఖీ, హజ్రత్ జిగర్ మొరద బాది, హజ్రత్ హఫీజ్ జలంధ్రి, హజ్రత్ అమ్జాద్ హైదరాబాదీ, మౌలానా ముఫ్తీ ముహమ్మద్ అష్రఫ్ అలీ, మరియు ప్రొఫెసర్ బి షేక్ అలీలు కూడా ఆ తరువాతి కాలంలో సందర్శకుల జాబితాలో ఉన్నారు.
రెండు-అంతస్తుల ముస్లిం లైబ్రరీలో




వివిధ భాషలలో 30,000 కంటే ఎక్కువ పుస్తకాలు ఉన్నాయి. ముస్లిం లైబ్రరీ ఉర్దూ మరియు పర్షి యన్ భాషలలో విలువైన మరియు అరుదైన మాన్యుస్క్రిప్ట్ సేకరణను కలిగి ఉంది. ముస్లింలైబ్రరీలో వివిధ విషయాలపై అరుదైన మరియు విలువైన పుస్తకాలు, పురాతన మ్యాగజైన్‌లు, 1980ల వార్తాపత్రికలు మరియు హైదరీ శకంలోని మాన్యుస్క్రిప్ట్‌లు ఉన్నాయి. మొత్తం మాన్యుస్క్రిప్ట్‌ల సంఖ్య 29. కొన్ని ముఖ్యమైన వ్రాతప్రతులు ఉన్నాయి.

ముస్లిం లైబ్రరీ ఇప్పుడు దాదాపు 25,000 అరుదైన పుస్తకాలు మరియు. మాన్యు స్క్రిప్టను కలిగి ఉంది మరియు షేర్ వివిధ రకాల రికార్డులను కలిగి ఉంది. ఎటువంటి, ప్రభుత్వ గ్రాంట్లు, ఎన్జీఓల సహకారం.. డబ్బు లేదా విదేశీ నిధులు లేకుండానే మనుగడలో ఉన్న ఏకైక పబ్లిక్ లైబ్రరీ ఇది.
బెంగుళూరు..
శివాజీనగర్ లోని జుమ్మా మసీదు రోడ్ సమీపంలో ఉన్న 8వ నంబర్, వీరపిళ్లై స్ట్రీట్లో ఉన్న ముస్లిం లైబ్రరీ కిండిల్స్ మరియు ఐబుక్స యుగంలో ప్రశాంతంగా మరియు నిశ్శబ్దంగా లైబ్రరీ-పఠనం యొక్క పాత ఆకర్షణను నిలుపుకుంటూ మరియు ప్రచారం చేస్తూనే ఉంది. లైబ్రరీని ఎక్కువగా సీనియర్ సిటిజన్లు ప్రోత్స హిస్తున్నప్పటికీ, యువ విద్యావేత్తలు మరియు పరిశోధకులు ప్రతిరోజూ లైబ్రరీలో టోమ్లను పోయడం చూడవచ్చు. ఇంకా ఈ లైబ్రరీలో.. "మహాభారతం, రామాయణం మరియు అనువాదాలతోపాటుది బైబిల్లోఉర్దూ, లైబ్రరీలో పర్షియన్లో దాదాపు 2,000 పుస్తకాలు ఉన్నాయి మరియు అరబిక్ సమాన సంఖ్యలో ఉన్నాయి, పేరెన్నికగన్న గ్రంథాలు..
మౌల్వీ అబ్దుల్ హక్ బిన్ సైఫుద్దీన్ యొక్క "విశ్వాసం మరియు విశ్వాసం యొక్క తాఖ్యా "అల్-తజిరత్" (దఖినీ ఉర్దూ), 1235లో హాఫీజ్ అహ్మద్ బిన్ ముహ మ్మద్ మగ్రిబ్ సంకలనం కూడా అందుబాటులో ఉంది. "దీవాన్ నజీరి" (ఫారీ కలాం) నజీర్ నేషాపురి, "కలియాత్ కమల్" (ఉర్దూ) కమల్ షా పీర్ (దఖినీ ఉర్దూ). అదనంగా,ఫ్రీడమ్ ఫైటర్ షహీద్ టిప్పు సుల్తాన్ అనేకమంది స్నేహి తులకు వ్రాసిన ఎంపిక చేసిన ఉత్తరాలు ఇక్కడ అందుబాటులో ఉన్నాయి. 1912లో ప్రారంభించబడినప్పటికీ, ఇది 867 పుస్తకాల సేకరణతో అద్దె గది నుండి కొన్ని సంవత్సరాల తరువాత (అందుకే ఈ సంవత్సరం శతాబ్ది ఉత్సవాలు) పూర్తి స్థాయి కార్య కలాపాలను ప్రారంభించింది. అబూ మహమ్మద్ అబ్దుల్ వాహెద్, దిసప్తవర్ణ కార్యదర్శిలైబ్రరీలో, "1929 నాటికి, లైబ్రరీలో 29 మంది సభ్యులు మరియు 12,000 పుస్తకాలు ఉన్నాయి. ఇప్పుడు బెంగు ళూరు నుంచే కాకుండా కోలార్, ముల్బాగల్ మరియు దొడ్డబలాపూర్ నుండి కూడా 600 మంది సభ్యులు ఈ లైబ్రరీకి ఉన్నారు. లైబ్రరీలో ప్రస్తుతం ఉన్న సభ్యులు %ూూా, ూూా% అధికారులు, వైద్యులు మరియు న్యాయవాదులతో సహా సుప్రసిద్ధ వ్యక్తులు, వీరందరూ లైబ్రరీతో అనుబంధం కలిగి ఉన్నందుకు ఎంతగానో గర్వపడుతున్నారు. సభ్యులందరూ పుస్తకాలను విరాళంగా ఇచ్చారు. దాంతో పుస్తక సేకరణ ఇప్పుడు 32,000కి పెరిగింది. ద్రవ్యోల్బణం కారణంగా సభ్యత్వ రుసుము మిస్ అయినట్లు కనిపిస్తోంది. ఇది 1928లో రూ. 10 మరియు ఇప్పుడు చాలా సరళ మైన రూ. 200. ఉంది.
ముస్లిం లైబ్రరీలో ప్రముఖ ప్రచురణకర్త మున్షీ కిషోర్ ప్రచురించిన అనేక అరుదైన పుస్తకాలు కూడా ఉన్నాయి. వాటిలో ముఖ్యమైనవి 1889లో ప్రచు రించబడిన "అజబ్ అల్-మఖ్లూకత్" మరియు 1895లో ప్రచురించబడిన "తల్బ్ అక్బరీ," వాల్యూం %×%, మరియు ఇస్లామిక్ వైద్యంపై మొయినుద్దీన్ ఫరూఖీ హకీమ్ రచించిన "మఖ్జాన్-ఎ-అదావియా" అనువాదం రెండు సంపుటాలలో. వంటి వైద్యానికి సంబంధించిన పురాతన మరియు అరుదైన పుస్తకాలు. ముహమ్మద్ నూర్ కరీం పుస్తకాలు కూడా లైబ్రరీలో అందుబాటులో ఉన్నాయి. ముస్లిం లైబ్రరీ భారతదేశం యొక్క భాషా మరియు సాంస్కృతిక సంపద యొక్క రిపోజిటరీలలో ఒకటి. గతంలో ఉర్దూ వార్తాపత్రికలు, మ్యాగజైన్లు మరియు నవలలు కల ప్రదేశం ఇప్పుడు నిర్జనమై నిశ్శబ్దంగా ఉంది.
ముస్లిం లైబ్రరీ విలువైన సేకరణలను డిజిటలైజ్ చేయడం ద్వారా డిజిటల్ ఆర్కైవ్‌లుగా మార్చవచ్చు. ప్రభుత్వం, కార్పొరేషన్లు మరియు ప్రజలతో వ్యూహాత్మక భాగస్వామ్యం సమిష్టి కృషితో, భారతదేశ సాహిత్య వారసత్వం యొక్క ఆత్మను తిరిగి పునరుద్ధించ గలము. కర్ణాటక ప్రభుత్వం ఈ అరుదైన గ్రంథాలయాన్ని అభివృద్ధి చేయాలని అఖిల భారత షహీద్ టిప్పు సుల్తాన్ యునైటెడ్ ఫ్రంట్ జాతీయ అధ్యక్షుడు కల్లూరు మొహమ్మద్ ఉమర్ ఫారూక్ ఖాన్ విజ్ఞప్తి చేస్తున్నారు.





# ప్రజాసేవా తత్పరులు.. ఎంపీ కేశినేని చిన్ని

### ఘనంగా కేశినేని చిన్ని జన్మదిన వేడుకలు.. అభిమానుల సంబరాలు

సూర్యవాస్తవం, విజయవాడ,ప్రతినిధి: విజయవాడ పార్లమెంట్ సభ్యులు కేశినేని శివనాథ్ చిన్ని పుట్టిన రోజు సందర్భంగా నగరంలోని అనేక చోట్ల అభిమానులు,తెలుగుదేశం కార్యకర్తలు పలు సేవా కార్యక్రమాలు నిర్వహించి.. వేడుకలను ఘనంగా జరిపారు. నైజాం గేట్ సెంటర్ వద్ద 55వ డివిజన్ టీడీపీ అధ్యక్షులు మొహమ్మద్ జాహిద్ ఆధ్వర్యంలో చిన్ని పుట్టినరోజు వేడుకల కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర తెలుగుదేశం పార్టీ నాయకులు ఖాదీమ్ - ఏ - మిల్లత్ (ప్రజాసే వకుడు ) మొహమ్మద్ ఫతాఉల్లాహ్ విచ్చేసి కేక్ కటింగ్ చేయడం తో పాటు .. కేశినేని చిన్ని సేవాతత్పరతను కొనియాడుతూ ప్రసం గించారు. కేశినేని చిన్ని లాంటి పార్లమెంట్ సభ్యుడు దొరకడం విజయవాడ నగర ప్రజలు చేసుకున్న అదృష్టం అని అన్నారు.
పార్లమెంటు మొదటి సమావేశాల్లోనే విజయవాడకు కావల సిన నీధుల గురించి మాట్లాడి విజయవాడ ప్రజల వాణిని బలంగా వినిపించారన్నారు. రామవరపాడు ఫ్లైఓవర్ అలాగే విజయవాడ రైల్వే స్టేషన్ అభివృద్ధి గురించి బడ్జెట్లో నిధులు కేటాయించడం చిన్ని కృషి మేరకే జరిగిందని ఫతావుల్లా అన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు గారి సహాయ సహకారాలతో ఎంపీ చిన్ని ఇంకా అనేక ప్రజాహిత కార్యక్రమాలు చేపడతారని, విజయవాడ ప్రజల ఆకాంక్షకు అనుగుణంగా విజయవాడ నగరాన్ని అభివృద్ధి పథంలో నడుపుతారన్నారు. అన్ని సామాజిక వర్గాల అభివృద్ధి కోరే నాయ కుడు కేసినేని శివనాథ్ చిన్ని అని కార్యకర్తల హర్షద్వానాల మధ్య ప్రకటించారు.
ఈ కార్యక్రమానికి రాష్ట్ర తెలుగు మహిళ ఉపాధ్య క్షురాలు షేక్ ఆష, విజయవాడ పార్లమెంట్ మైనార్టీ సెల్ ఉపా ధ్యక్షులు మొహమ్మద్ తమీమ్ అన్సర్, మరియు 55వ డివిజన్ తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్య కర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## విటమిన్ ఏ ఎక్కువగా తీసుకోవాలి

ప్రొద్దుటూరు, (సూర్య వాస్తవం): ప్రతి ఒక్కరూ విటమిన్ ఏ కలిగిన ఆహారాన్ని ఎక్కువగా తీసుకోవాలని నేత్ర వైద్య అధికారి కె జే రఘురామ్ రెడ్డి తెలిపారు. శనివారం పట్టణంలోని బుడ్డాయపల్లెలోని రెండవ వార్డులోని మున్సిపల్ హైస్కూల్ లో స్కూల్ ఐ స్క్రీనింగ్ ప్రోగ్రాంను ఆయన ఆధ్వర్యంలో శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా స్కూల్ పిల్లలు అందరికి కంటి పరీక్షలు నిర్వహించారు.



394 మందికి గాను 33 మందికి దృష్టి లోపం ఉన్నట్లు గుర్తించారు. వీరందరికి కేంద్ర అంధత్వ నివారణ సంఘం ఆధ్వర్యంలో జిల్లా అంధత్వ నివారణ సంఘం ద్వార ఉచితము గా కళ్ల అద్దాలు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. కంటి సంబందిత వ్యాధులకు మందులు ఉచితంగా ఇస్తామని, అలాగే పుట్టుకతో ఎవరికి అయిన శుక్లాలు ఉన్నట్లు అయితే ఉచిత శస్త్రచికిత్స లు కూడ కడప రిమ్స్ లో చేస్తారని తెలిపారు. కళ్ల అద్దాలు వచ్చిన తరువాత ప్రతి ఒక్కరు రాత్రిపూట తప్ప మిగతా టైమ్ లో కంటిన్యూగా అద్దాలు వాడి నట్లు అయితే నెంబర్ పెరిగ కుండా కంటి చూపు కోల్పోకుండా కాపాడుకోవచ్చని తెలిపారు. విటమిన్ ఏ ఎక్కువగా ఉండే బొప్పాయ, మామిడి పండ్లు, చేపలు, అన్ని రకాల ఆకు కూరలు తినాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆశా కార్యకర్తలు గంగా భవాని, పుష్ప కుమారి, రమణమ్మ, మరియు హెడ్ మాస్టర్ గీత, క్రాఫ్ట్ టీచర్ పద్మ పాల్గొన్నారు.

# కొవ్వాడ ఎర్రకాలువల ఆధునీకరణ

మొదటిపేజీ తరువాయి..

తుఫాన్ వల్ల 5000 ఎకరాలు రైతులు నష్టపోతున్నారని పురందేశ్వరి పేర్కొన్నారు. పంట నష్టం వివరాలను అధికారులు అంచనా వేస్తున్నారని తెలిపారు. రైతులు నష్టపోకుండా శాశ్వత పరిష్కారానికి ప్రణాళిక సిద్ధం చేస్తున్నామన్నారు. రైతులను ఆదుకునేందుకు కేంద్రంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అనే పథకాలు తీసుకొచ్చారని పురందేశ్వరి అన్నారు. రైతులు ఆదాయాన్ని రెట్టింపు చేసే విధంగా కేంద్రం ఫసల్ బీమా యోజన, కిసాన్ సమ్మాన్ పథకాలు తీసుకొచ్చారన్నారు. రైతులను ఆదుకునేందుకు ఎన్డీఏ ప్రభుత్వం ముందుంటుందన్నారు. సీఎం చంద్రబాబు ప్రభుత్వం రైతులను ఆదుకునే విధంగా పనిచేస్తోందన్నారు. రాష్ట్రంలోనూ కేంద్రంలోని రెండు చోట్ల ఎన్డీఏ ప్రభుత్వం ఉందని.. రైతుల ఆదుకునే విధంగా పనిచేస్తోంద ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి తెలిపారు. రాజమహేంద్రవరం రైల్వే స్టేషన్‌ను రూ.250 కోట్లతో ప్రపంచస్థాయి రైల్వేస్టేషన్‌గా అభివృద్ధి చేస్తామని భాజపా ఎంపీ పురందేశ్వరి తెలిపారు. ఎమ్మెల్యేలు బుచ్చయ్య చౌదరి, నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, పలువురు భాజపా నేతలతో కలిసి ఆమె రాజమహేంద్రవరం రైల్వేస్టేషన్‌ను సందర్శించారు. పుష్కరాలు జరిగే 2027లోగా పనులు పూర్తి చేస్తామన్నారు. స్టేషన్ సమస్యలపై రైల్వేశాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ సానుకూలంగా స్పందించారని పురందేశ్వరి తెలిపారు. కొవ్వూరు, అనపర్తిలో మరికొన్ని రైళ్లు ఆపాలని కోరినట్లు చెప్పారు. రాజమహేంద్రవరం స్టేషన్ తూర్పువైపున కూడా అభివృద్ధి చేస్తామని డీఆర్ఎం పాటిల్ తెలిపారు. రోడ్ కమ్ రైలు వంతెనపై భారీ వాహనాలు నిషేధించాలని కోరామన్నారు.



# శ్రీశైలంలో పర్యాటకుల సందడి

మొదటిపేజీ తరువాయి..

వాహనాలు బారులు తీరాయి. తొలుత శ్రీభ్రమరాంబ మల్లికార్జున స్వామి అమ్మవార్లను దర్శించుకున్న భక్తులు, సందర్శకులు ఆ తర్వాత జలాశయం వద్దకు చేరుకుని కృష్ణమ్మ అందాలను వీక్షించారు. దీంతో ఆనకట్టకు ఇరువైపులా వాహనాలు భారీగా రావడంతో ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. లింగాల గట్టు ప్రాంతంలో చేపల విక్రయాలు చేస్తుండటంతో ట్రాఫిక్ మరింతగా పెరిగింది. ఆగస్టు, సెప్టెంబర్ నెలల్లో చేపలు పట్టడంపై నిషేధం ఉన్నా.. లింగాల గట్టు ప్రాంతంలో అధికారులు పట్టించుకోకుండా చోద్యం చూస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. చేపల విక్రయాలు నిషేధిస్తే ట్రాఫిక్ రద్దీ తగ్గుతుందని వాహనదారులు, ప్రయాణికులు చెబుతున్నారు. ఎగువ ప్రాంతాల నుంచి శ్రీశైలం జలాశయానికి వరద ప్రవాహం కొనసాగుతోంది. దీంతో శ్రీశైలం జలాశయం 10 క్రస్ట్ గేట్ల ద్వారా 4,64,740 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. శ్రీశైలం కుడి, ఎడమ గట్టు విద్యుత్ కేంద్రాల్లో విద్యుత్‌ను ఉత్పత్తి చేస్తూ 62,668 క్యూసెక్కుల నీటిని అదనంగా నాగార్జున సాగర్‌కు విడుదల చేస్తున్నారు. ఎగువ పరివాహక ప్రాంతాలైన జూరాల, సుంకేసుల జలాశయాల నుంచి 4,81,246 క్యూసెక్కుల వరద



నీరు శ్రీశైలం జలాశయానికి వస్తోంది. శ్రీశైలం జలాశయం నీటి మట్టం శనివారం మధ్యాహ్నం సమయానికి 882.80 అడుగులు, నీటి నిల్వ 203.490 టీఎంసీలుగా నమోదైంది. సహజంగానే వీకెండ్ రోజుల్లో శ్రీశైలం మహా పుణ్య క్షేత్రానికి వచ్చే భక్తులు.. ఇలా రద్దీ విపరీతంగా పెరిగింది. డ్యాం దగ్గర గేట్లు ఎత్తటంతో.. నీటి ప్రవాహాన్ని చూసేందుకు జనం ఎక్కడపడితే అక్కడ తమ వాహనాలు ఆపేస్తుండటంతో.. శ్రీశైలం ఘాట్ రోడ్డుపై ట్రాఫిక్ జాం అయ్యింది. 10 కిలోమీటర్ల మేర వాహనాలు నిలిచిపోయాయి. ట్రాఫిక్ పోలీసులు క్లియర్ చేస్తున్నా.. ఎప్పటికప్పుడు భారీగా వస్తున్న వాహనాలతో చాలా నిదానంగా ముందుకు కదిలాయి వాహనాలు. వ్యూ పాయింట్ నుంచి దోమల పెంట వరకు ఫుల్ ట్రాఫిక్ నెలకొంది. శ్రీశైలం ప్రాజెక్ట్ 10 గేట్లు ఎత్తడంతో డ్యామ్ చూసేందుకు పర్యటకుల తాగిడి పెరిగింది. రెయినీ సీజన్ లో నల్లమల్ల అందాలను వీక్షించడానికి టూరిస్టులు క్యూ కడుతున్నారు. మెయిన్ రోడ్డు పక్కనే వాహనాలు నిలిపడంతో ట్రాఫిక్ కు అంతరాయం కలుగుతుంది. ట్రాఫిక్ క్లియర్ చేసేందుకు శ్రీశైలం పోలీసులు అవస్థలు పడ్డారు.

## తల్లిదండ్రులను కోల్పోయిన బాలికకు అండ

మొదటిపేజీ తరువాయి..

మృతిచెందారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు నానిపోయి మట్టి మిద్దె కూలిపోయింది. ఇంట్లో నిద్రిస్తున్న గురుశేఖర్‌తో పాటు అతడి భార్య దస్తగిరమ్మ, కుమార్తెలు గురులక్ష్మి, పవిత్ర సైతం ప్రాణాలు కోల్పోయారు. రెండో కుమార్తె తల్లపురెడ్డి గురు ప్రసన్న(15) ప్రస్తుతం ప్రొద్దుటూరులో పదో తరగతి చదువుకుంటోంది. అయితే రాత్రికి రాత్రి తల్లిదండ్రులు సహా తోబుట్టువులు మొత్తం నలుగురు చనిపోవడంతో ప్రసన్న అనాథగా మారింది. ఈ ఘటనపై ముఖ్యమంత్రి చంద్రబాబు సమాచారం తెలుసుకుని, బాధిత బాలిక ప్రసన్నకు అండగా ఉంటామన్నారు.
ఏపీ ప్రభుత్వం తరుపున రూ.10 లక్షల సాయం ప్రకటించారు. బాలిక ప్రస్తుతం తన నాయనమ్మ తల్లపురెడ్డి నాగమ్మ సంరక్షణలో ఉంది. ఈ విషయాన్ని అధికారులు సీఎం చంద్రబాబుకు వివరించారు. దాంతో విద్యార్థిని ప్రసన్న పేరుతో రూ.10 లక్షలు డిపాజిట్ చేశారు. వృద్ధురాలు నాగమ్మకు సైతం రూ.2 లక్ష సాయం అందించాలని సీఎం చంద్రబాబు అధికారులను అదేశించారు. జిల్లా అధికారులు కుటుంబాన్ని కోల్పోయిన బాలిక ప్రసన్నను కలిసి ధైర్యం చెప్పాలని ఆయన సూచించారు.

Truth of News
సూర్య వాస్తవం
http://www.suryavastavam.in



## కోడుమూరు అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో క్రికెట్ టోర్నమెంట్

కోడుమూరు సూర్య వాస్తవం:
కర్నూలు జిల్లా కోడుమూరు పట్టణంలోనీ కోడుమూరు అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో లో నిర్వహిస్తున్న నియోజకవర్గ స్థాయి క్రికెట్ టోర్నమెంట్ పోటీలు ముగిశాయి. పోటీలలో విజేతలకు శనివారం నాడు అభివృద్ధి కమిటీ అధ్యక్షులు డాక్టర్ షాకీర్ గౌరవ అధ్యక్షులు రాముడు, వైస్ ప్రెసిడెంట్ జయ రామ్, జాయింట్ సెక్రెటరీ హుస్సేనప్ప స్వామి



బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ షాకీర్ మాట్లాడుతూ యువతను, సహకరించిన ప్రతీ ఒక్కరినీ ఆయన అభినందించారు. తనవంతు తోడ్పాటు ఎప్పుడూ ఉంటుందని, ఇదే రీతిలో పోటీలను కొనసాగించాలని అన్నారు.

## 100 మంది విద్యార్థులకు ఫుడ్ పాయిజన్..

నంద్యాల (సూర్య వాస్తవం):
నంద్యాల ఏస్ . డి.ఆర్ స్కూల్‌లో ఫుడ్ పాయిజన్ కలకలం రేపింది. 100 మంది విద్యార్థులకు ఫుడ్ పాయిజన్ అయినట్లు అధికారులు గుర్తించారు.వెంటనే అస్వస్థతకు గురైన విద్యార్థులను ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ఫుడ్ పాయిజన్ అయిన విషయాన్ని గోప్యంగా ఉంచిన స్కూల్ యజమాన్యంపై ఉన్నత అధికారులు సీరియస్ అయ్యారు.స్కూలు హాస్టల్‌లో విద్యార్థులు రాత్రి భోజనం చేశారు. అయితే కొద్దిసేపటికే విద్యార్థులు వాంతులు, విరేచనాలతో బాధపడ్డారు. కడుపులో ఒక్కసారిగా మంట రావడంతో విద్యార్థులు అల్లాడిపోయారు. విషయం



తెలుసుకున్న స్కూలు సిబ్బంది గుట్టు చప్పుడు కాకుండా విద్యార్థులకు హాస్టల్‌లోనే చికిత్స అందిస్తున్నారు. అయితే విషయం బయటకు తెలియడంతో విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. స్కూలు వద్దకు భారీగా చేరుకున్నారు. తమ పిల్లలు ఎందుకు అస్వస్థతకు గురయ్యారని ప్రశ్నించారు. తమ పిల్లల ఆరోగ్య పరిస్థితి తెలపాలంటూ నిలదీశారు. స్కూలు సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు.

## కర్నూల్ డిఐజిని మర్యాదపూర్వకంగా కలిసిన కోడుమూరు ఎమ్మెల్యే, కర్నూలు జిల్లా టిడిపి అధ్యక్షులు

కోడుమూరు సూర్య వాస్తవం:
కోడుమూరు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి,



కర్నూలు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు తిక్కరెడ్డి శనివారం నాడు కర్నూలు డిఐజి కోయ ప్రవీణ్ నీ మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛన్ని అందించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు పలు విషయాలపై చర్చించారు

## శ్రీ సాయి ఇంజినీరింగ్ కళాశాలలో పచ్చదనం -పరిశుభ్రం కార్యక్రమం నిర్వహణ

రాయచోటి సూర్య వాస్తవం
అన్నమయ్య జిల్లా కేంద్రం రాయచోటి శ్రీ సాయి ఇంజినీరింగ్ కళాశాలలో శనివారం నాడు మొదటి సంవత్సరం ఇంజనీరింగ్ విద్యార్థుల ఇండక్షన్







తరగతుల నిర్వహణలో భాగంగా పచ్చదనం-పరిశుభ్రం(క్లీన్ అండ్ గ్రీన్) కార్యక్రమాన్ని నిర్వహించారు .ఈ కార్యక్రమాన్ని కళాశాల హ్యుమానిటీస్ అండ్ సైన్స్ విభాగాధిపతి డాక్టర్ ఎన్.నాగేంద్ర ఎన్.ఎస్.ఎస్ విద్యార్థులు, మరియు ఎన్.ఎస్.ఎస్ అధికారి కరుణాకర్ ఆధ్వర్యంలో కళాశాల ఆవరణలో మొక్కలను నాటి, చెత్తను తొలగించి పరిసరాలను శుభ్రపరిచారు . ఈ సందర్భంగా శ్రీ సాయి విద్యా సంస్థల అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ ఎం. సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ చెట్లు పర్యావరణాన్ని కాపాడి కాలుష్యాన్ని తగ్గిస్తాయిని తద్వారా ప్రజల ఆరోగ్యం మరియు జీవితకాలం మెరుగవుతాయని అభిప్రాయపడ్డారు .పరిసరాలను శుభ్రంగా ఉంచుకుంటే వ్యాధులకు దూరంగా ఉంటామని తెలియజేశారు .చెట్లు మానవాళికి రక్ష అని చెట్లను పెంచడం వల్ల జీవవైవిధ్యం ను పెంపొందించవచ్చని కళాశాల ఎన్ ఎస్ ఎస్ అధికారి కరుణాకర్ తెలియజేశారు .ఈ కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులను డాక్టర్ ఎం. సుధాకర్ రెడ్డి అభినందించారు ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వి. బాలాజీ, వివిధ విభాగాధిపతులు అధ్యాపకులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు .

# అస్పరి మండలం బిల్లెకల్ గ్రామంలో తీవ్ర ఉద్రిక్తత

– సీఐ హనుమంతప్పకు తీవ్ర గాయాలు

కర్నూలు (సూర్య వాస్తవం):
కర్నూలు జిల్లా ఆలూరు నియోజకవర్గం లోని అస్పరి మండలం బిల్లెకల్ గ్రామంలో ఉద్రిక్తత నెలకొంది. కూరగాయల వేలం పాట



నేపథ్యంలో టిడిపి, వైసిపి వర్గాల మధ్య ఘర్షణ చోటుచేసుకుంది. పరస్పరం దాడులు చేసుకున్నారు.ఒకరిపై మరొకరు రాళ్లు రువ్వుకున్నారు. ఆందోళనకారులను చెదరగొట్టేందుకు వెళ్లిన అస్పరి సర్కిల్ ఇన్స్పెక్టర్ హనుమంతప్పపై కూడా దాడి చేశారు. ఈ ఘటనలో ఆయన తలకి తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే ఆయనను ఆస్పత్రికి తరలించారు.గతంలో వైసిపి కాంట్రాక్టర్ నల్లన్న రూ. 78 లక్షలకు వేలం పాటలో బిల్లేకల్ కూరగాయాల మార్కెట్ దక్కించుకున్నారు. వీరేశ్ అనే రైతు మిరప పంటను విక్రయించేందుకు మార్కెట్ కు వచ్చాడు. వేలం పాట తర్వాత డబ్బులు చెల్లించారు. కాగా డబ్బుల విషయంలో కాంట్రాక్టర్ నల్లన్న, మార్కెట్ నిర్వాహకుడు హనుమంత



రెడ్డి నిర్లక్ష్యంగా వ్యవహరించారని రైతు వీరేశ్ ఆగ్రహం వ్యక్తం చేశాడు. వేలం పాటను నిలిపేయాలని డిమాండ్ చేశాడు. దాంతో మార్కెట్ నిర్వాహకుడు హనుమంత రెడ్డి, రైతు వీరేశ్ లకు మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. విషయం తెలియడంతో వైసిపి కన్వీనర్, టిడిపి మండల మాజీ కన్వీనర్ మార్కెట్ కు చేరుకున్నారు. దాంతో ఇరువర్గాల మధ్య ఘర్షణ తలెత్తింది. మార్కెట్ అంతా ఉద్రిక్తంగా ఉంది. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## ఉన్నత విద్య విద్యార్థుల లక్ష్య సాధనకు దోహదం : ఎస్వీయు వీసీ అప్పారావు

తిరుపతి సూర్య వాస్తవం ప్రతినిధి
లక్ష్య సాధనతో ఉద్యోగాల్లో స్థిరపడి ఉజ్వల భవిషత్ పొందేందుకు విద్యార్థులకు ఉన్నత చదువులు ఎంతో దోహదపడుతాయని ఎస్వీయూనివర్శిటీ వీసీ అప్పారావు తెలిపారు. దేశంనే పేరు ప్రఖ్యాతలు




కలిగిన ఇంటర్నేషనల్ క్యాంపస్ కనెక్ట్ సంస్థ ఆధ్వర్యంలో తిరుపతిలోని ఓ ప్రైవేటు హెూటల్లో గ్లోబల్ ఎడ్యుకేషన్ ఫెయిర్-2024 సమ్మిట్ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎస్వీయూ వీసీ పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించి ప్రసంగించారు. విదేశీ యూనివర్శిటీలో ఉన్నత విద్య, ప్రవేశాలపై అవగాహన కార్యక్రమాన్ని తిరుపతిలో నిర్వహించడం అభినందనీయమన్నారు. దీని ద్వారా ఇక్కడ చదువుకుంటున్న విద్యార్థి విద్యార్థులు ఉన్నత చదువులకు వెళ్లే అవకాశం కలుగుతుందన్నారు. మొదటిగా తల్లిదండ్రులకు ఉన్నత చదువుపై అవగాహన కల్పించడం ద్వారా వారి పిల్లలను మంచి ఉన్నత చదువులతో పాటు మంచి ఉద్యోగాల్లో స్థిరపడేందుకు ముఖ్య కారకులవుతారని తెలిపారు. గతంలో అయితే విద్యార్థులు ఉన్నత చదువుకుని దిక్కుతోచని స్థితిలో దేశాలకు వెళ్లి పెట్రోల్ బంకులు, హెూటల్లో పని చేసే దుస్థితి ఏర్పడే నేపథ్యంలో ఐసీసీ డైరెక్టర్ నరసింహ ఆధ్వర్యంలో ఇలాంటి సమ్మిట్ను ఏరాపటు చేయగడం అభినందనీయమన్నారు. తిరుపతితో పాటు విజయవాడ.ర వైజాగ్ వంటి మహానగరాల్లో మరిన్ని సమావేశాలను ఏరాపటు చేస్తే ఏపీలోని విద్యార్థులు విదేశాల్లో రాణిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. అనంతరం ఐసీసీ డైరెక్టర్ పాటు వారి బృందాన్ని అభినందించారు.



మహిళా వర్సిటీ రిజిస్ట్రార్ రజిని మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత చదువుకు తగిన ఫలితాలను సాధించలేకపోతున్నారన్నారు. ఇలాంటి సమావేశాల ద్వారా విద్యార్థులు మంచి నైపుణ్యత సాధించుకొని విదేశాల్లో వారి ఉద్యోగాల్లో నైపుణ్యత సంపాదించి అందిరికీ ఆదర్శమవుతాఉని తెలిపారు. ఐసీసీ డైరెక్టర్ నరసింహ మాట్లాడుతూ సంస్థ ద్వారా విద్యార్థులకు శిక్షణ ఇవ్వడంతో పాటు వారిని మంచి ఉద్యోగాల్లో స్థిరపడేలా ప్రోత్సహిస్తున్నామని తెలిపారు. సినీ మ్యూజిక్ డైరెక్టర్ అనూప్ రూబెన్స్ మాట్లాడుతూ ఇలాంటి అవకాశాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకొని ఉన్నత శిఖిరాలను అధిరోహించాలని కోరాడు. అనంతరం ఈ కార్యక్రమానికి విచ్చేసిన సుమారు 500 మంది విద్యార్థులు, తల్లిదండ్రులకు విదేశీ ప్రతినిధులు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఐసీసీ ప్రతినిధులు, వివిధ యూనివర్శిటీల ప్రొఫెసర్లు, ఫ్యాకల్టీలు, ప్రతినిధి బృందాలు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# అవయవదానం అవగాహనతో మరో ప్రాణరక్షణ

తిరుపతి సూర్య వాస్తవం ప్రతినిధి
అవయవ దానం పట్ల ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండడంతో పాటు అవయవ దానం చేయడంతో మరో ప్రాణాన్ని కాపాడవచ్చని స్విమ్స్ ఉపకులపతి డా ॥ ఆర్.వి.కుమార్ తెలిపారు. ఈ మేరకు శనివారం ప్రపంచం అవయవ దానం దినోత్సవం పురస్కరించుకొని అవయవ దానం అవగాహన ర్యాలీ చేపట్టారు. ఈ ర్యాలీ పద్మావతి హాస్పిటల్ నుంచి వాల్మీకి సర్కిల్ వరకు కొనసాగింది. ఈ సందర్భంగా అవయవ దానంపై కరపత్రాలను పంపిణీ చేస్తూ దాని ఆవశ్యకతపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్విమ్స్ లో స్వచ్ఛందంగా అవయవదానం చేసే వారి కోసం మొట్ట మొదటిసాం ఆన్ లైన్ రిజిస్ట్రేషన్ ద్వారా ఎన్రోల్మెంట్ చేసుకొనే పద్ధతిని ప్రవేశపెడుతున్నానని, అవయవదానం అనేది ఒక వ్యక్తి వారి సమ్మతితో వారి అవయూలను చట్టబద్ధంగా తొలగించి మరొక వ్యక్తికి మార్పిడి చేయడానికి అనుమతించే ప్రక్రియ అని పేర్కొన్నారు. అవయవ మార్పిడి శస్త్ర చికిత్సలతో స్విమ్స్ స్థాయిని ఖ్యాతిని ఇనుమడింప చేస్తున్నానున్నారు. ప్రభుత్వ రంగ సంస్థలలో ఇలాంటి శస్త్ర చికిత్సలు దేశంలో ఎక్కడ జరగలేదని తొలిసారిగా స్విమ్స్ లోనే ఆవిష్కృతమైందన్నారు. 2024 జనవరి నెలలో స్విమ్స్ నందు ట్రిపుల్ ట్రాన్స్ ప్లాంటేషన్ విజయవంతంగా నిర్వహించామని ఇలాంటి అవయవమార్పిడి చికిత్సలు భవిష్యత్తులో మరెన్నో జరుగుతాయని తెలియజేశారు.శ్రీపద్మావతి చిన్నపిల్లల హృదయాల హాస్పిటల్ డైరెక్టర్ డాఎం శ్రీనాథరెడ్డి,స్విమ్స్ మెడికల్ సూపరింటెండెంట్ డా.రామ్, ఆర్ఎ.ఎం.ఓ. డా ॥ కోటిరెడ్డి, శ్రీపద్మావతి మహిళా వైద్య కళాశాల ప్రిన్సిపల్ డాఎం ఉషాకళావత్, కాలేజ్ ఆఫ్ ఫిజియోథెరఫీ ప్రిన్సిపల్ డా ॥ కె.మాధవి, కాలేజ్ ఆఫ్ నర్సింగ్ ప్రిన్సిపల్ డా ॥ సుధారాణి,




డిప్యూటి డైరెక్టర్ ప్రభావతి, గ్యాస్ట్రో ఎంట్రాలజీ విభాగాధిపతి డా ॥ వెంకటారామి రెడ్డి, మెడిసిన్ డా ॥ హరిక్రిష్ణ, పిఆర్ఓ వి.రాజశేఖర్ ఎంఎస్ డబ్ల్యూ, విభాగాధిపతులు, వైద్యులు, ఎం.బి.బి.ఎస్. ఫిజియోథెరఫి నర్సింగ్ కళాశాలల విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.



# విద్యార్థుల హక్కులను గౌరవిద్దాం

– జిల్లా జాయింట్ కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్రన్

రాయచోటి సూర్య వాస్తవం
విద్యార్థుల హక్కులను గౌరవిస్తూ, వారికి భద్రమైన, సురక్షితమైన బాల్యాన్ని అందించాల్సిన బాధ్యత సమాజం మీద ముఖ్యముగా పాఠశాల యాజమాన్యాల మీద వుంటుంది అని జిల్లా జాయింట్ కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్రన్ ఉద్బోధించారు. స్థానిక కలెక్టరేట్ లోని మీటింగ్ హాల్ లో శనివారం, నేషనల్ కమీషన్ ఫర్ ప్రొటెక్షన్ ఆఫ్ చైల్డ్ రైట్స్ ఆధ్వర్యములో జిల్లాస్థాయి వర్క్ షాప్ నిర్వహించబడింది. జిల్లాలోని అన్ని మండలాల నుండి ఎంపిక చేయబడిన పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, మండల విద్యాశాఖాధికారులు మరియు ఉపాధ్యాయులకు నిర్వహించిన ఈ వర్క్ షాప్ కు జాయింట్ కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్రన్ ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భముగా పాఠశాలల్లో బాలల భద్రతకు సంబంధించిన పలు అంశాల గురించి వివరించారు. మౌళికసదుపాయల మొదలుకుని,పాఠశాలలో విద్యార్థులకు కల్పించాల్సిన పరిశుభ్ర పరిస్థితులు, సైకో సోషియల్ అంశాలు మరియు వీటి కల్పనలో ఉపాధ్యాయుల బాధ్యత గురించి చర్చించారు.




%చీజూజ=% ప్రతినిధి డాక్టర్ చిట్టిబాబు మాట్లాడుతూ విద్యార్థులకు సైబర్ సేఫ్టీ మీద అవగాహన కల్పించాల్సిన బాధ్యత అందరు ఉపాధ్యాయుల మీద వుందన్నారు. జిల్లా విద్యాశాఖాధికారి శివ ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ పిల్లలను మానసికముగా లేదా శారీరకంగా హింసించరాదు అన్నారు. బాలల హక్కులను గౌరవిస్తూ, ప్రతి పాఠశాలలో బాలలకు అవసరమైన అన్ని సురక్షిత మార్గాలు అవలంభించాలన్నారు. ఈ కార్యక్రమంలో నోడల్ ఆఫీసర్ కరుణాకర్, డైట్ లెక్చరర్లు అజయ్ కుమార్, శ్రీదేవి, అసదుల్లా, సెక్టోరల్ అధికారులు రాధ, సమీవుల్లా, జనార్ధన్, %వీజూ% లు, ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## రైతు సేవా సమితి మైదుకూరు నియోజకవర్గ నిర్మాణ మహాసభను జయప్రదం చేయండి: ఏవి.రమణ

మైదుకూరు సూర్య వాస్తవం
రైతు సేవా సమితి మైదుకూరు నియోజకవర్గ నిర్మాణ మహాసభను జయప్రదం చేయండి. ఏవి.రమణ.కడపజిల్లాలోమైదుకూరు నియోజకవర్గం లో గత మూడు సంవత్సరాలుగా రాజకీయ పార్టీలకు అతీతంగా స్వతంత్రముగా రైతు సమస్యలతో పాటు ప్రజా సమస్యల పైన ఉద్యమిస్తున్న రైతు సేవా సమితి మైదుకూరు నియోజకవర్గనిర్మాణ మహాసభ ఈనెల 12వ తేదీమైదుకూరు లో జరుగుతున్నందున రైతులందరూ పాల్గొని జయప్రదం చేయాలని మైదుకూరు మండలం వనిపెంటలో రైతు సేవా సమితి మైదుకూరు నియోజకవర్గ అధ్యక్షులు సహదేవుడు ఆధ్వర్యంలో జరిగిన మహాసభ కరపత్ర విడుదల కార్యక్రమంలో రైతులను



కోరిన రైతు సేవా సమితి జిల్లా అధ్యక్షుడు ఏవి.రమణ. ఈ సందర్భంగా హాజరైన రైతులను ఉద్దేశించి రమణ మాట్లాడుతూ రాష్ట్రంలో గత పది సంవత్సరాలుగా పాలన చేస్తున్నటువంటి పార్టీలు ముఖ్యమంత్రులు రైతు అభివృద్ధి కోసం ఎటువంటి చర్యలు చేపట్టలేదని రైతు కోసం పెండింగ్లో ఉన్న సాగునీటి ప్రాజెక్టులు గాని, నూతన ప్రాజెక్టులు గాని చేపట్టలేదని అలాగే వర్షాలు పడక కరువు వల్ల పంటలు పండక రైతు నష్టపోయిన, పంటలు పండిన కనీస ధరలు కూడా లేక రైతు నష్టపోయిన ఈ పది సంవత్సరాల కాలంలో రాష్ట్రాన్ని పాలించినటువంటి ముఖ్యమంత్రి ఏ విధంగా సహాయ పడలేదని భవిష్యత్తులో కూడా రైతులు తమ హక్కుల కోసం ఐకమత్యంగా ముందుకు వచ్చి ఉద్యమించకపోతే రైతుకు ఆత్మ హత్యలే చరణ్యమని కావున రైతులందరూ రాజకీయాలకు అతీతంగా ఐకమత్యం కావాలని రమణ కోరారు. ఈ కార్యక్రమంలో రమణతోపాటు నియోజకవర్గ అధ్యక్షుడు సహదేవుడు, రామాంజనేయ రెడ్డి, రమేష్, శంకర్, పోలయ్య, ఓబులేష్ తదితరులు పాల్గొన్నారు.

## బిడ్డకు తల్లిపాలు అమృతంలా పనిచేస్తాయి

లక్కిరెడ్డిపల్లి సూర్య వాస్తవం
పుట్టిన అరగంటలోపు తల్లిపాలు తాగించడం వల్ల శిశువుకు అనేక ప్రయోజనాలు ఉంటాయని దేవలంపల్లి పిహెచ్సి ప్రధాన వైద్యురాలు నజియా మెహతా పేర్కొన్నారు.శనివారం లక్కిరెడ్డిపల్లి పంచాయతీలోని రెడ్డివారిపల్లి,హరిజనవాడ, చింతకుంటవాండ్లపల్లి అంగన్వాడీ కేంద్రంలోని



పిల్లల తల్లులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తల్లి ముర్రుపాల వలన వ్యాధి నిరోధక శక్తి పెరుగుదల, మెదడు ఎదుగుదలతో పాటు, పిల్లలు చురుగ్గా ఉండేలా చేస్తాయి అన్నారు.కానీ పాశ్చాత్య సంస్కృతిలో భాగంగా కొందరు సౌందర్యం తగ్గుతుందని,మరికొందరు ఉద్యోగరీత్యా తల్లులు బిడ్డలకు పాలివ్వడం లేదు అన్నారు.పుట్టిన నెలరోజులకే పోతపాలు పట్టిస్తున్నారు అని ఇది శిశువుకి మంచిది కాదన్నారు. నేటికీ కొందరు మూఢ నమ్మకాలతో పుట్టిన రెండు, మూడు రోజుల వరకూ తల్లిపాలను ఇవ్వడం లేదు అని ఇలాంటి చర్యలతో బిడ్డలతో సహా తాము నష్టపోతున్నామనే విషయాన్ని తల్లులు గ్రహించలేకపోతున్నారన్నారు. ఈ నేపథ్యంలో తల్లిపాలలో ఉండే పోషకాలు, బిడ్డ ఎదుగుదల చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ శివకుమార్, ఏఎన్ఎం పుష్పలత అంగన్వాడి కార్యకర్తలు, అంగన్వాడి హెల్పర్లు పిల్లల తల్లులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు ఘనంగా చౌడేశ్వరి అమ్మవారి జయంతి వేడుకలు

ప్రొద్దుటూరు, (సూర్య వాస్తవం):
పట్టణంలోని పలు చౌడేశ్వరిదేవి ఆలయాల్లో చౌడేశ్వరిదేవి జయంతి ఉత్సవాలను ఆదివారం ఘనంగా నిర్వహించేందుకు నిర్వాహకులు ఏర్పాట్లు పూర్తి చేశారు. రామేశ్వరం మోరీల వద్ద ఉన్న చౌడేశ్వరి దేవాలయం, ఆర్టీపీపీ రోడ్డులోని అష్టభుజ మహాచౌడేశ్వరిదేవి, వసంతపేట, సుబ్బిరెడ్డికొట్టాల, పప్పుల బజార్, వినాయకనగర్, ఆచార్లకాలని, విజయనగరం వీధితోపాటు అన్ని చౌడేశ్వరిదేవి ఆలయాల్లో ఉదయం అమ్మవారికి విశేష అభిషేకాలు, అర్చనలు నిర్వహించి ప్రత్యేక అలంకరణ చేయనున్నారు. కొన్ని ఆలయాల్లో మధ్యాహ్నం భక్తులకు పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమాన్ని



నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశారు. భక్తుల రద్దీ దృష్ట్యా బారికేడ్లను ఏర్పాటు చేశారు. అమ్మవారి జయంతి వేడుకలను పురస్కరించుకుని ఆలయాలకు రంగులు వేయించడంతో పాటు విద్యుత్ దీపాలతో అలంకరించారు. చలువపందిళ్లను ఆలయాల ముంగిళ్లలో ఏర్పాటు చేశారు. కొందరు ఆలయాల నిర్వాహకులు రాత్రి అమ్మవారి గ్రామోత్సవం నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశారు. పట్టణంలో సుమారు 18 పైగా చౌడేశ్వరి దేవి ఆలయాలు ఉన్నాయి. చేనేత కులాలవారితోపాటు అందరూ అమ్మవారిని ఆరాధ్య దైవంగా కొలుస్తున్నారు. జయంతి ఉత్సవాల్లో భక్తులు పాల్గొని అమ్మవారిని దర్శించుకుని అన్న ప్రసాదాలను స్వీకరించాలని ఆలయాల నిర్వాహకులు కోరారు.

## రుణాల మంజూరు విషయంలో లబ్ధిదారులను ఇబ్బందులకు గురి చేస్తున్న మేనేజర్ పై చర్యలు తీసుకోవాలి

ప్రొద్దుటూరు, (సూర్య వాస్తవం):
రుణాల మంజూరు విషయంలో లబ్ధిదారులను ఇబ్బందులకు గురి చేస్తున్న మేనేజర్ పై చర్యలు తీసుకోవాలని బాధిత లబ్ధిదారుడు పి.సురేష్, జైభీమ్ రావ్ భారత్ పార్టీ స్టేట్ జాయింట్ సెక్రటరీ పల్లె రమేష్ డిమాండ్ చేశారు. శనివారం ఆయన ఈ విషయమై స్థానిక టిబి రోడ్డులోని బ్యాంక్ ఆఫ్ బరోడా బ్రాంచ్ మేనేజర్ ముద్ర మరియు ఇతర రుణాలు మంజూరు చేయాలంటే లంచం డిమాండ్ చేస్తున్నారని అందుకే బ్యాంకు మేనేజర్ పై చర్యలు తీసుకోవాలని లబ్ధిదారులతో కలిసి నిరసన వ్యక్తం చేశారు. అనంతరం మాట్లాడుతూ లబ్ధిదారులకు అన్ని అర్హతలు ఉన్నప్పటికీ ఇవ్వాలంటే ఒక్కో లబ్ధిదారుణ్ణి కనీసం 4నుండి 6నెలలు బ్రాంచ్ చుట్టూ తిప్పుకుని రుణం నగదు నుండి 10




శాతము లంచం ఇస్తేనే రుణం మంజూరు చేస్తానని చెప్పారన్నారు. కావున బ్యాంకు మేనేజర్ ను తక్షణమే విధుల నుండి తప్పించి విచారణ జరిపి సివిల్ మరియు క్రిమినల్ చర్యలకు సిఫరాసు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాయలసీమ పర్యవేక్షణ సంఘం రాష్ట్ర కన్వీనర్ ములపాక ప్రతాప్ రెడ్డి, ఎం.ఆర్.పి.ఎస్.జిల్లా అధ్యక్షులు గడ్డం నరసింహ, తీట్ల రవికుమార్, పుల్లయ్య, శ్రీనివాసులు డిమాండ్ చేశారు.

# కరుణించని వరుణుడు..

## – వర్షం కోసం ప్రజల ప్రత్యేక పూజలు

పెద్దవడుగూరు ( సూర్య వాస్తవం):



పాతాళ గంగ పైకిరానంటోంది. పైనున్న వరుణుడు కరుణించనంటున్నాడు. నిండుకుండల్లా కళకళలాడాల్సిన బావులు, చెరువులు, కుంటలు, వాగులు, వంకలు నీరులేక వెలవెలబోతున్నాయి. పచ్చని పైర్లతో ఆహ్లాదకరంగా ఉండాల్సిన పొలాలు బోసిపోయి కనపడుతున్నాయి. సీజన్ ప్రారంభమై రోజులు గడుస్తున్నా చినుకు జాడ లేకపోవడంతో ఈ ఏడాది సాగు సాగేనా అనే బెంగ పెద్దవడుగురు అన్నదాతను వెంటాడుతోంది.... పెద్దవడుగూరు మండల కేంద్రంలోని శ్రీ ఆంజనేయ స్వామి దేవస్థానంలో స్వామివారి మూలవిరాట్ 101 కడవలతో నీరును తెచ్చి జలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ వర్షాలు కురవక కరువు పరిస్థితులు నెలకొన్నాయని అందుకే వర్షం కురవాలంటూ నిర్వహిస్తున్నట్లు గ్రామ ప్రజలు తెలియజేశారు.

## జనసేన పార్టీ ఎమ్మెల్సీ పిడుగు హరిప్రసాద్ ని మర్యాదపూర్వకంగా కలిసిన కాలేషా

అనంతపురం సూర్య వాస్తవం:



జనసేన అధినేత రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ రాజకీయ కార్యదర్శి, జనసేన పార్టీ ఎమ్మెల్సీ పిడుగు హరిప్రసాద్ ని శనివారం నాడు మంగళగిరి పార్టీ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసినట్లు అనంతపురం జనసేన నాయకులు నగర ప్రధాన కార్యదర్శి ఏ కాలేశా తెలిపారు. ఈ సందర్భంగా పలు విషయాల పైన చర్చించామని అన్నారు. క్రియాశీలక సభ్యత్వ నమోదులో భాగంగా తన వంతుగా సభ్యత్వాలు పూర్తి చేసినందుకు ప్రత్యేకంగా తనను అభినందించినట్లు పేర్కొన్నారు

## నేడు చెన్నూరులో శ్రీ రామలింగ చౌడేశ్వరి దేవి 95వ జయంతి ఉత్సవాలు

చెన్నూరు. ఆగస్టు. 3.



మండల కేంద్రమైన చెన్నూరు పడమటి వీధిలో వెలసిన శ్రీ రామలింగ చౌడేశ్వరి దేవి 95వ జయంతిని ఆదివారం అమావాస్య రోజున నిర్వహించేందుకు ఆలయ కమిటీ నిర్వాహకులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. ఉదయం ఐదు గంటలకు సుప్రభాత సేవ.6 గంటలకు గణపతి పూజ నిర్వహిస్తున్నారు. ఉదయం 8 గంటలకు అమ్మవారికి 9 నదుల నుంచి సేకరించిన జలముతో పంచామృత అభిషేకం నిర్వహిస్తున్నారు. ఉదయం 11 .30 గంటలకు అమ్మవారికిఊంజల సేవ నిర్వహిస్తున్నారు. అమ్మవారిని దర్శించుకునే భక్తుల కోసం ప్రత్యేక క్యూ లైన్ ఏర్పాటు చేస్తున్నారు. అమ్మవారు శాకాంబరి ప్రత్యేక అలంకరణలో భక్తులకు దర్శనము ఇవ్వడం జరుగుతుంది.మధ్యాహ్నం 12 గంటలకు మహా అన్నసంతర్పణ ఏర్పాటు చేశారు. రాత్రి 8 గంటలకు భజన కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. ఆలయాన్ని విద్యుత్ దీపాలతో అలంకరించి చలువ పందిర్లు ఏర్పాటు చేశారు.

## తాడేపల్లి ప్రజా ఫిర్యాదుల స్వీకరణలో పంతగాని

రైల్వే కోడూరు సూర్య వాస్తవం,

రాష్ట్ర రాజధాని తాడేపల్లిహా టిడిపి కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ



ఆదేశాల మేరకు ప్రతి ఒక నెలలో రెండు వారములు రైల్వే కోడూరు టిడిపి నాయకులు రాష్ట్ర సాంస్కృతిక విభాగం అధ్యక్షులు పంతగాని నరసింహ ప్రసాద్ ప్రజా ఫిర్యాదుల కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా పంతగాని మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి అధిష్టానం తనతో పాటు విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవి, టిడిపి రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాస్ యాదవ్ లు పాల్గొన్నట్టు తెలిపారు. ఈ సందర్భంగా పంతగాని నరసింహ ప్రసాద్ మాట్లాడుతూ రాష్ట్రంలో కుల సమస్యలు పరిష్కారం కానీ సమస్యలను ఉన్నత అధికారులు దృష్టికి తీసుకెళ్లడానికి ఈ కార్యక్రమం ఎంతో ఉపయోగపడుతుందని అందులో భాగంగా జాతీయ అధ్యక్షుడు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తనకు ఈ అవకాశం కల్పించారని నెలలో రెండు వారాలు ప్రజా ఫిర్యాదుల విభాగంలో పాల్గొన్నట్లు పంతగాని నరసింహ ప్రసాద్ వివరించారు.

## మాజీ మంత్రి పెద్దిరెడ్డిని కలిసిన ఎమ్మెల్సీ భరత్

శాంతిపురం ఆగస్టు 3 సూర్య వాస్తవం

కుప్పం నియోజకవర్గ వైసిపి బాధ్యులు చిత్తూరు జిల్లా ఎమ్మెల్సీ భరత్ తిరుపతి స్థానిక న్యూ మారుతి నగర్ లోని మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రా రెడ్డిని ఆయన నివాసంలో శనివారం పలువురు నేతలతో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ



సందర్భంగా ప్రస్తుతం కుప్పం నియోజకవర్గంలో జరుగుతున్న విషయాలపై మాజీ మంత్రి పెద్దిరెడ్డికి వివరించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ వెంట వైసీపీ నేతలు కోదండ రెడ్డి, శ్రీరాములు పలువురు నేతలు పాల్గొన్నారు

# వృక్ష రక్షకుడు.. గ్రీన్ ఆర్మీ వ్యవస్థాపకులు అనిల్

- వృక్షాలకు జీవం పోయడమే ఆయన సంకల్పం
- నగరంలో ఎక్కడ చెట్లను కొడుతున్న వాటికి ఆయనే అడ్డు
- టన్నుల బరువు ఉన్న మాహ వృక్షాలను ఒక చోటు నుంచి మరోచోటికి తరలింపు
- ఎంత ఖర్చైనా ఆయన వెనకాడడు

అనంతపురం క్రైం (సూర్య వాస్తవం):

ప్రకృతిపై ఉన్న ప్రేమతో లక్షలది రూపాయలు ఖర్చు చేసి మహావృక్షాలను తరలించి వాటికి జీవం పోసే మహ యజ్ఞానికి శ్రీకారం చుట్టారు గ్రీన్ ఆర్మీ వ్యవస్థాపకులు, సామాజికవేత్త అనిల్ .....ఇందులో అంతులేని సంతృప్తి కలుగుతుంది ఆయనకు ......నగరంలో ఎక్కడ చెట్లను కొడుతున్న అడ్డుపడి ఆ చెట్టును కాపాడడమే కాకుండా వేల మొక్కలు పంపిణీ చేయడం, వేల మొక్కలు నాటడం ఆయనకు పరిపాటే ...ఇది ఒక ఎత్తు అయితే టన్నుల బరువు ఉన్న మహా వృక్షాలను సైతం ఒక చోట నుంచి మరొక చోటికి భారీ యంత్రాల సాయంతో తరలించి అక్కడ ఈ మహా వృక్షాలని నాటి వాటికి పునర్జన్మనిస్తున్నారు. అనంతపురం నగరంలో ఏ చెట్టైనా కొట్టాలనుకునే ముందు ఒకసారి గ్రీన్ ఆర్మీ అనిల్ ఫోన్ నెంబర్( 84311 23456) కు ఫోన్ చేస్తే ఆ చెట్టును అక్కడి నుంచి తరలించి ఆ చెట్టును వేరేచోట నాటించి వాటికి ప్రాణం పోస్తామనీ అనంతపురం ప్రజలకు ఆయన విజ్ఞప్తి చేస్తున్నారు. ఒక మహా వృక్షాన్ని కాపాడడం అంటే వెయ్యి ముక్కలతో సమానమని అందుకు ఎంత ఖర్చైనా వేనకడకుండా కనీసం వంద మహావృక్షాలను ఈ సంవత్సరంలో తరలించి వాటికి పునర్జన్మను కలిగిస్తామని ఆయన వెల్లడించారు. అందులో భాగంగానే శుక్రవారం నాడు రెండు వేప మహా వృక్షాలను కోర్ట్ రోడ్ లోని పోలీస్ పెట్రోల్ బంక్ దగ్గరనుంచి నడిమీవంక దగ్గర ఉన్న మహత్కార్యాన్ని గత నెల మొదలుపెట్టింది ఇప్పటికి సుమారు 6 మహావృక్షాలను తరలించడమే కాకుండా



గంగమ్మ దేవస్థానం కి తీసుకువచ్చి అక్కడ నాటి మహా వృక్షాలకు జీవం పోశారు. అంతేకాకుండా ఈ మహా వృక్షాల తరలింపు ప్రక్రియ ఎంతో ఖర్చుతో కూడుకున్న పని అయినా అనంత నగరంలోని మహావృక్షాలను కాపాడాలి అనే ఒక దృఢ సంకల్పంతో గ్రీన్ ఆర్మీ ఈ వాటి బాగోగులను 56 రోజులు చూసుకొని ఆ మహా వృక్షాలకు మళ్లీ జీవం పోశారు. ఈ మహా యజ్ఞాన్ని చూస్తున్న ప్రజలు గ్రీన్ ఆర్మీ చేస్తున్న హరిత అనంత కార్యక్రమంలో భాగంగా ఈ మహా వృక్షాల తరలింపు అందరూ ఆశ్చర్యంతో చూసి ఉండిపోతున్నారు.





## ఘనంగా బండారు శ్రావణిశ్రీ జన్మదిన వేడుకలు

నార్పల సూర్య వాస్తవం:

శింగనమల నియోజకవర్గం శాసనసభ్యురాలు బండారు శ్రావణి శ్రీ జన్మదిన వేడుకలు ఆలం వెంకట నరసా నాయుడుఆధ్వర్యంలో ఘనంగా



నిర్వహించారు.శనివారం మండల కేంద్రమైన నార్పలలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయం ఆవరణంలో ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ జన్మదిన వేడుకలు ఘనంగా టిడిపి జిల్లా నాయకులు ఆలం వెంకట నరసానాయుడు ఆధ్వర్యంలో ఘనంగా కేక్ కటింగ్ చేశారు. ఈ సందర్భంగా బండారు శ్రావణి శ్రీ కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసారు.ఎమ్మెల్యే భవిష్యత్తులో కూడా ఉన్నతమైన పదవులు చేపట్టాలని మనస్ఫూర్తిగా కోరుకున్నారు.అలాగే కస్తూరి బా పాఠశాలలోని విద్యార్థినీలకు పెన్నులు పంపిణీ చేశారు. శ్రీ సత్యసాయి ధ్యానమ%శీ%డలి అనాథ ఆశ్రమం లోని విద్యార్థులకు నిత్యావసర



సరుకులు అందజేసారు.ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు ఆలం నాగర్జున నాయుడు,మండల కన్వీనర్ ఎర్రినాగప్ప,పిట్టు రంగారెడ్డి, రాఘవనాయుడు,చంద్రబాబు, పి ఎల్. లక్ష్మి నారాయణ,తలారి కుళ్లాయప్ప,జాఫర్,రాజన్న,ఎన్. మహేష్, ప్రతాప్ చౌదరి,చంద్రశేఖర్ రెడ్డి,సుధాకర్ రెడ్డి,బొగ్గు నారాయణ స్వామి,నాగర్జున నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మూల సాహిత్య కృషి ప్రశంసనీయం

## సుబ్బారెడ్డి, శ్రీహరి డిగ్రీ కళాశాలల అధినేత

మైదుకూరు, సూర్య వాస్తవం:

ఆచార్య మూల మల్లికార్జున రెడ్డి సాహిత్యం, నాటక రంగాలకు చేసిన కృషి ప్రశంసనీయమని శ్రీహరి డిగ్రీ కళాశాలల అధినేత జి సుబ్బారెడ్డి అన్నారు. మల్లికార్జున రెడ్డి చేసిన సాహిత్య సేవలను కొనియాడుతూ శనివారం ఉదయం శ్రీహరి డిగ్రీ కళాశాలలో ఆయనను ఘనంగా సన్మానించారు.సుబ్బారెడ్డి మాట్లాడుతూ నిరంతరం కళా సేవకు అంకితమైన మల్లికార్జున రెడ్డి యోగివేమన విశ్వవిద్యాలయంలో కూచిపూడి, కర్ణాటక సంగీతం కోర్సులను తీసుకురావడంలో విజయం సాధించారన్నారు. కుప్పం విశ్వవిద్యాలయం తెలుగు శాఖ ఆచార్యులు కిన్నెర శ్రీదేవి మాట్లాడుతూ కవిగా,రచయితగా,నాటక కర్తగా,నటునిగా మల్లికార్జున గుర్తింపునుసంపాదించుకున్నారని,రామాయణ మొదలుకొని ఇప్పటికీ ఆయన 18 పుస్తకాలు రాశారని అన్నారు..శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం తెలుగు శాఖ ఆచార్యులు ఆర్. రాజేశ్వరమ్మ మాట్లాడుతూ మల్లికార్జున రెడ్డి పరిశోధన గ్రంథం శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి తాత్విక దార్శనికత ప్రసిద్ధమైందని, ఆయన రాసిన రాయలసీమ నాటక వికాసానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించే నంది నాటకోత్సవాల్లో బహుమతి రావడంఅభినందనీయమన్నారు.శ్రీహరి డిగ్రీ కళాశాల తెలుగు అధ్యాపకులు జయ ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ ఈ జిల్లాలో జరిగే సాంస్కృతిక, సాహిత్య కార్యక్రమాల్లో మల్లికార్జున రెడ్డి ముందు ఉంటాడని, వైయస్సార్ జిల్లా రచయితల సంఘం స్థాపించిఎన్నో కార్యక్రమాలు చేస్తున్నారని, కవులు, కళాకారుల జయంతులు,వర్ధంతులు



క్రమం తప్పకుండా నిర్వహిస్తున్నారన్నారు. ప్రిన్సిపాల్ నరసింహారెడ్డి,న్యాక్ సమన్వయకర్త భాస్కర్,కంప్యూటర్ విభాగం ముక్తార్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ ఆంజనేయ స్వామి ఆలయ ఆవరణ శుభ్రత

చెన్నూరు( సూర్య వాస్తవం) ఆగస్టు3:

కాజీపేట మండలం ఆంజనేయ కొట్టాలు శ్రీ ఆంజనేయ స్వామి ఆలయాల ప్రాంగణంలో బడి గుడి శుభ్రత స్వచ్ఛంద సేవ సంస్థ



అధ్యక్షులు, గురువులు వద్దిపర్తి పద్మాకర్ ఆధ్వర్యంలో, కడప టీం అధ్యక్షులు విశ్వనాథ్ పర్యవేక్షణలో, కడప అడ్మిన్ గిరిధర్ రెడ్డి, పాలగిరి లక్ష్మీదేవి తన టీము మెంబర్లు దాదాపు 50 మంది సభ్యులతో శనివారం ఉదయం ఆలయాల ప్రాంగణాల మొత్తం ఉన్న పిచ్చి మొక్కలు, గడ్డి, కంపచెట్లను తొలగించడం జరిగింది, అదేవిధంగా గుడి ప్రాంగణం మొత్తం చీపురులతో శుభ్రం చేయడంతో పాటు ఆలయాల ప్రాంగణాల చుట్టూ ఎలాంటి చెత్త, చెదారం ప్లాస్టిక్ బాటిల్స్ పేపర్లు ఏరిపారేయడం తో పాటు గడ్డి ,మొక్కలు అన్ని ఒకచోట వేసి కాల్చి వేయడం జరిగింది, ఈ సందర్భంగా టీం లీడర్ పాలగిరి లక్ష్మీదేవి మాట్లాడుతూ, బడి శుభ్రత లో భాగంగా దేశవ్యాప్తంగా తమ సంస్థ సభ్యులు ఉన్నారని తెలిపారు, ఎక్కడైనా బడి, గుడికి సంబంధించిన పారిశుభ్రత సమస్యలు ఉంటే, అక్కడ ఆలయ కమిటీ సభ్యులు కానీ, స్థానిక ప్రజలు కానీ తమ దృష్టికి తీసుకు వచ్చినట్లయితే తమ టీము ఎలాంటి రుసుము తీసుకోకుండా స్వచ్ఛందంగా వచ్చి అక్కడి పరిసరాలను పరిశుభ్రం చేయడం జరుగుతుందన్నారు, పచ్చని గ్రామాలలో బడి ,గుడి ఎంతో ప్రాధాన్యత కలిగినవని మన దైనాందిత జీవితంలో అవి ఎంతో ఉపయోగపడేవని ఆమె తెలియజేశారు, శ్రీ ఆంజనేయ స్వామి ఆలయ కమిటీ సభ్యులు కోరడంతో ఆలయాల ప్రాంగణం అంతా శుభ్రం చేయడం జరిగిందని తెలిపారు, కాగా ఆలయాల సుబ్రత కొరకు వచ్చిన బడి,గుడి టీం సభ్యులందరికీ చెన్నూరు మాజీ సర్పంచ్ పొట్టి పాటి రానా ప్రతాపరెడ్డి దంపతులు ఉదయం టిఫిన్, మధ్యాహ్నం భోజనాలు ఏర్పాటు చేశారు..

## నిత్యవసర సరుకుల పంపిణీలో నాణ్యత ప్రమాణాలను పాటించాలి.

### లక్కిరెడ్డిపల్లి మండల గోదామును ఆకస్మిక తనిఖీ చేసిన ఆర్డిఓ రంగస్వామి

లక్కిరెడ్డిపల్లి సూర్య వాస్తవం

చౌక దుకాణాలకు సరఫరా చేయు నిత్యవసర సరుకుల పంపిణీలో నాణ్యత ప్రమాణాలను పాటించాలని ఆర్డిఓ రంగస్వామి పేర్కొన్నారు. శనివారం మండల కేంద్రంలోని పౌరసరఫరాల గోదామును రాయచోటి ఆర్డిఓ రంగస్వామి ఆకస్మిక తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్క చౌక దుకాణాల డీలర్లకు 100 శాతం బియ్యం తూకాలు వేసి పంపిణీ చేయాలని గోదాము ఇన్చార్జి మల్లికార్జున బాబుకు సూచించారు. బియ్యం బస్తాలను తూకాలు వేసి బస్తాలు నిర్దిష్ట ప్రమాణంలో ఉన్నాయా లేదా అని తనిఖీ చేశారు. పంచదార సరఫరా జాప్యం జరుగుతున్నందున కారణాల గురించి ఆరా తీశారు.సకాలంలో నిత్యవసర సరుకులను చౌక దుకాణాలకు అందించాలని1వ తేదీ నుంచి నిత్యవసర సరుకులు పంపిణీ చేసేటట్లు చూడాలన్నారు. అనంతరం గోదాము దస్త్రాలను క్షుణ్ణంగా



పరిశీలించారు.ఈ కార్యక్రమంలో ఇన్చార్జి తాసిల్దార్ రాఘవేంద్రరావు, ఎన్ఫోర్స్మెంట్ డి.టీ ఉస్మాన్ సాబ్, డిటి రెడ్డన్న, ఆర్ఐ సమ్మద్ ఖాన్, గోదాం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అప్పుడే పుట్టిన శిశువులకు తల్లిపాలు శ్రేష్టం

చెన్నూరు ఆగస్టు 3– (సూర్య వాస్తవం )

తల్లిపాలు బిడ్డకు శ్రేష్టకరమని పుట్టిన పిల్లలకు ఒక గంటలోపు వచ్చే పసుపు పచ్చని పాలను బిడ్డకు ఇవ్వడం వలన బిడ్డకు వ్యాధి నిరోధక శక్తి లభిస్తుందని ఐసిడిఎస్ సూపర్వైజర్ గుర్రమ్మ తెలిపారు, తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా శనివారం చెన్నూరు– 1 తూర్పు హరిజనవాడ అంగన్వాడి సెంటర్ నందు తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు, ఈ సందర్భంగా ఐ సి డి ఎస్ సూపర్వైజర్ గురమ్మ మాట్లాడుతూ తల్లిపాల వారసువాలలో భాగంగా ఆగస్టు 1వ తేది నుండి 7వతేది వరకు మండల వ్యాప్తంగా అన్ని అంగన్వాడి కేంద్రాలలో ప్రపంచ తల్లిపాల





వారోత్సవాలు నిర్వహించడం జరుగుతుందని ఆమె తెలిపారు, ఈ సందర్భంగా ఆమె అంగన్వాడి కేంద్రంలో గల గర్భవతులకు, బాలింతలకు తల్లిపాల ప్రాముఖ్యతను గురించి తెలపడం జరిగింది, అలాగే తల్లిపాలు బిడ్డ ఆరోగ్యానికి శ్రేష్టము అలాగే పుట్టిన పిల్లలకు 1గంట లోపు వచ్చే పసుపు పచ్చని పాలను బిడ్డ కు ఇవ్వడం వలన బిడ్డకు వ్యాధి నిరోధక శక్తి లభిస్తుందని రెండు సంవత్సరాల వయసు వచ్చేంత వరకు కూడా తల్లిపాలన అందించవలసినదిగా ఆమె సూచించారు,అలాగే బాల్య వివాహాలను నిర్మూలించే దిశగా అడుగులు వేయమన్నారు. పిల్లలు పుట్టిన వెంటనే వారికి వ్యాధి నిరోధక టీకాలు వేయించాలని తెలిపారుఈ కార్యక్రమంలో మహిళా సంరక్షణ కార్యదర్శి చంద్రకళ, ఏఎన్ఎం జ్యోత్స్న, అంగన్వాడీ టీచర్లు,ఆశా వర్కర్ లు గర్భవతులు, బాలింతలు పాల్గొన్నారు.

## వార్నింగ్ మైదుకూరు డిఎస్పి టి.వెంకటేశులు

**గతంలో ఎర్రచందనం కేసులో నిందితులుగా ఉన్న 160 మందికి కౌన్సిలింగ్**

**ఎటువంటి నేరాలకు అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడిన కఠిన చర్యలు**

హెచ్చరికలు జారీచేసి మైదుకూరు డిఎస్పి టి.వెంకటేశులు

మైదుకూరు సూర్య వాస్తవం



కడప జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు గారి ఆదేశాల మేరకు మైదుకూరు సబ్ డివిజన్ పరిధిలోని అన్ని పోలీస్ స్టేషన్ ల నందు గతం లో ఎర్రచందనం కేసులలో నిందితులుగా ఉన్న 163 మందిని మైదుకూరు ఎస్డిపిఓ డి ఎస్ పి ఆఫీస్ కు పిలిపించి మళ్ళీ అటువంటి నేరాలలో పాల్గొనకుండా వారికి మైదుకూరు డిఎస్పి టి. వెంకటేశులు కౌన్సిలింగ్ ఇవ్వడం జరిగింది. అంతేకాకుండా ప్రజలు ఎటువంటి అసాంఘిక కార్యక్రమాలకు గురికాకుండా అందరూ అప్రమత్తంగా ఉండాలని ఎర్రచందనం అక్రమ రవాణాలకు పాల్పడి తమ జీవితాలతో పాటు పిల్లల జీవితాలను రోడ్డున పడుతున్న దుస్థితి ఇకమీదట తెచ్చుకోకూడదని పకృతి వనరులను కాపాడడం మనందరి బాధ్యతని విలువైన ఎర్రచందనం ఎర్ర బంగారం అక్రమ రవాణా ద్వారా దేశ విదేశాలు దాటిస్తూ దేశద్రోహులవుతున్నారని అక్రమా అవినీతిపరమైన పనులను ఇకనుంచి అయినా మానుకోవాలని ఎటువంటి నేరాలకు ప్రజలు పాల్పడిన వారికి చట్టరీత్యమైన కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరికలు జారీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మైదుకూరు అర్బన్ సీఐ ఏపీ మస్తాన్, రూలర్ సీఐ, మైదుకూరు నియోజకవర్గం లోని ఎస్సైలు పోలీస్ బృందం పాల్గొనడం జరిగింది.

## తిరుమల చేరుకున్న మంత్రి పార్థసారథి

తిరుమల సూర్య వాస్తవం ప్రతినిధి :

శ్రీవారి దర్శనార్థం మంత్రి కొలుసు పార్థసారథి శనివారం తిరుమల కు చేరుకున్నారు. రెండు రోజుల పర్యటనలో భాగంగా తిరుమలకు చేరుకున్న మంత్రికి టీటీడీ ఓఎస్డి సత్రా నాయక్, జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ అధికారి బాల కొండయ్య, జిల్లా గృహ నిర్మాణ శాఖ అధికారి వెంకటేశ్వర రావు, డిఈ శ్రీనివాసరావు, ఎఈ లు మహేష్, శ్రీరామ్ రెడ్డి, ప్రోటోకాల్ కృష్ణయ్య పుష్ప గుచ్ఛాలు అందజేసి స్వాగతం పలికారు.



మంత్రి ఆదివారం ఉదయం విఐపి విరామ సమయంలో తిరుమల శ్రీవారిని దర్శించుకోనున్నారు.

## పెన్షన్ పంపిణితో ప్రజల్లో ఆనందం:టీడీపీ నాయకులు శ్రీధర్ రెడ్డి

వీరబల్లి: సూర్య వాస్తవం ఆగస్టు 3

మండల కేంద్రమైన వీరబల్లిలో గురువారం వేకువజామున ఆరు గంటలకే ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమం సచివాలయ సిబ్బంది అట్టహాసంగా ప్రారంభించి ప్రజల్లో ఆనందాన్ని నింపారన్నారు. ఈ



కార్యక్రమానికి టీడీపీ సీనియర్ నాయకులు తాటిగుట్ల శ్రీధర్ రెడ్డి పాల్గొని లబ్ధిదారులకు పెన్షన్ అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాటకు కట్టుబడి పెంచిన పెన్షన్లను అందచేస్తున్న ఘనత చంద్రబాబుదే అని అన్నారు. కూటమి ప్రభుత్వంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇచ్చిన మాట ప్రకారం హామీలు నెరవేర్చి ప్రజల్లో ఆనందం నింపుతున్నారని తెలిపారు. ఒకటో తేదీ తెల్లవారి పెంచిన పెన్షన్4000 రూపాయలు ఇంటి వద్దే అందుకున్న అవ్వ, తాతల మోముల్లో చిరునవ్వులే మా ప్రభుత్వానికి దీవనలని అని తెలిపారు. నియోజకవర్గ నాయకులు సుగవాసి సుబ్రహ్మణ్యం ఆదేశానుసారం మండలంలోని అన్ని గ్రామాల్లో ప్రణాళిక బద్ధంగా సమస్యల పరిష్కారానికి కృషి చేసి ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది, పలువురు టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

## వర్గీకరణకు వ్యతిరేకంగా మాల మహానాడు ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహం వద్ద నల్ల బ్యాడ్జీలతో నిరసన

### వర్గీకరణ వద్దు ఐక్యతే ముద్దు నినాదాలతో– మాల మహానాడు జిల్లా యూత్ అధ్యక్షులు తీట్ల చిట్టిబాబు

మైదుకూరు సూర్య వాస్తవం

వర్గీకరణకు వ్యతిరేకంగా మాల మహానాడు ఆధ్వర్యంలో మైదుకూరులోని అంబేద్కర్ విగ్రహం వద్ద నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలియజేస్తూ వర్గీకరణ



వద్దు ఐక్యతే ముద్దు అనే నినాదాలు చేశారు. ఈ సందర్భంగా మాల మహానాడు జిల్లా యూత్ అధ్యక్షులు తీట్ల చిట్టిబాబు మాట్లాడుతూ రాజ్యాంగంలో ఉండే 341 సవరణ చేయకుండా వర్గీకరణ చేయడం రాజ్యాంగాన్ని తూట్లు పరచడము రాజ్యాంగాన్ని అవమానపరిచినట్లు అవుతుందని మాట్లాడారు ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు నర్రా వెంకటసుబ్బయ్య జిల్లా ఉపాధ్యక్షులు చిన్న మాధవయ్య బండి పుల్లయ్య పసల సుధాకర్ నాగులవరం చిన్నయ్య బాలసుబ్బయ్య చిన్నరాయుడు పవన్ వినోద్ తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబు చేసిన చట్టమే వర్గీకరణ సహకారం

### కడప జిల్లా టిడిపి అధికార ప్రతినిధి పీ. మునిశేఖర్ రెడ్డి

మైదుకూరు సూర్య వాస్తవం



చంద్రబాబు చేసిన చట్టమే వర్గీకరణ సహకారం కడప జిల్లా టిడిపి అధికార ప్రతినిధి పీ. మునిశేఖర్ రెడ్డి మైదుకూరు నియోజకవర్గం లోని చాపాడు మండలం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ తొలిసారి ముఖ్యమంత్రి అయిన కొత్తలోనే చంద్రబాబు నాయుడు వర్గీకరణ అంశంపై దృష్టి సారించి దీనిపై పరిశీలనకు రిటైర్డ్ జస్టిస్ పి. రామచంద్రరాజు ఆధ్వర్యంలో కమీషనర్ ను నియమించారు. 28- 5- 1995 లోనే కమిటీ నివేదికను సమర్పించింది. కమిటీ నివేదికపై క్యాబినెట్ సబ్ కమిటీ వేసి షెడ్యూల్డ్ కులాలకు ఉన్న 15% రిజర్వేషన్ను ఏబిసిడి లుగా వర్గీకరిస్తూ 6-6- 1997న జీవో నెంబర్ జారీ చేసినారు. దీని ప్రకారం మాదిగ సామాజిక వర్గాన్ని షెడ్యూల్డ్ కులాలలో రెండవ వెనుకబడిన కులాలుగా గుర్తించారు. నాడు సుప్రీంకోర్టు చారిత్రాత్మకమైన తీర్పు ఇచ్చిందంటే 30 సంవత్సరాల క్రితమే షెడ్యూల్ కులాలలో వెనుకబడిన ఉపకులాలు ఉన్నాయని ఆలోచించిన వ్యక్తి మన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు. సుప్రీంకోర్టు తర్వాత లక్షల మంది మాదిగలతో పాటు 59 ఉపకులాలకు కూడా న్యాయం జరుగుతుంది. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పరిపాలన అనుభవానికి ఈ వర్గీకరణ ఒక నిదర్శనమని ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## తేనెటీగల దాడి : ఒకే కుటుంబంలోని ముగ్గురికి అస్వస్థత

మదనపల్లె క్రైమ్ సూర్య వాస్తవం న్యూస్ :

తేనెటీగల దాడిలో ఒకే కుటుంబంలోని ముగ్గురు గాయపడి తీవ్ర అస్వాస్థతకు గురయ్యారు. ఘటనపై బాదితుల కుటుంబీకులు, జిల్లా ఆస్పత్రి అవుట్ పోస్టు పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.. పెద్దమండెం మండలం, శివపురం పంచాయతి, గొల్లపల్లెకు చెందిన రైతు రెడ్డప్ప (60), అతని కొడుకు వెంకటేశ్వర(45), కోడలు వెంకటరమణమ్మ(35) శుక్రవారం ఊరికి సమీపంలో ఉన్న వ్యవసాయ బోరు వద్దకు వెళ్లారు. బోరు వద్ద వ్యవసాయ పనులు చేస్తున్న ముగ్గురిపైన ఒక్కసారిగా పెద్ద పేరు తేనెటీగలు దాడి చేసి తీవ్రంగా గాయపరిచాయి. బాధితులను కుటుంబీకులు చికిత్స కోసం వెంటనే మదనపల్లి జిల్లా ప్రభుత్వాసుపత్రికి తరలించారు. అత్యవసర విభాగం డాక్టర్లు పరీక్షించి ఇద్దరి పరిస్థితి ఆందోళనకరంగా ఉండడంతో మెరుగైన వైద్యం కోసం డాక్టర్లు తిరుపతి రుయాకు రెఫర్ చేశారు



## రాయలసీమకు వన్నెతెచ్చిన బళ్లారి రాఘవ

### – ఆచార్య మూల మల్లికార్జున రెడ్డి

మైదుకూరు సూర్య వాస్తవం

తెలుగు నాటకాన్ని మహోన్నత శిఖరాలకు తీసుకెళ్లిన మహా నటుడు , దేశ విదేశాల్లో తన నటనా వైభవాన్ని చాటి చెప్పి రాయలసీమకు వన్నెతెచ్చిన నటనా చక్రవర్తి బళ్ళారి రాఘవని వైయస్సార్ జిల్లా రచయితల సంఘం అధ్యక్షులు ఆచార్య మూల మల్లికార్జునరెడ్డితెలియజేశారు. కడప రాజీవ్ కల్చరల్ క్లబ్బులో వైయస్సార్ జిల్లా రచయితల సంఘం వారు బళ్లారి రాఘవ 145 వ జయంతిని ఘనంగా నిర్వహించారు. రాఘవ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులుఅర్పించారు. మల్లికార్జున రెడ్డి మాట్లాడుతూ నాటక రంగ చరిత్రలో 20వ శతాబ్దం పూర్వార్ధం రాఘవ యుగంగా చెప్పవచ్చునని, ఆయన యూరప్ దేశమంతటా పర్యటించి నాటకరంగ మెలకువలు తెలుసుకొని తెలుగు నాటక రంగానికి నూతన సొబగులు చేకూర్చారని అన్నారు. డాక్టర్ పాలెం వేణుగోపాల్ మాట్లాడుతూ రాఘవకు పఠాన్ రుస్తుం, హిరణ్యకశిపుడు, చాణిక్యుడు,దుర్యోధనుడు, కీచకుడు, హరిశ్చంద్రుడు, దశరథుడు, రావణుడు, ప్రతాపరుద్రుడు,రామదాసుమొదలైన పాత్రలు గొప్ప కీర్తి తెచ్చాయని అన్నారు. జీవకళ సత్యనారాయణ మాట్లాడుతూ రాఘవ నటులుగా ఎంత గొప్పవారో దర్శకునిగా,నాటక రచయితగాఅంతేప్రతిభావంతుడని అన్నారు. దేవరశెట్టి గంగయ్య మాట్లాడుతూ ఆయన విదేశీ పర్యటన ముగించుకుని భారతదేశం వచ్చి నాటకాల్లో స్త్రీ పాత్రలు స్త్రీలే ధరించాలనే విప్లవాత్మకమైన మార్పు తెచ్చారన్నారు. ఈ సందర్భంగా రచయితల సంఘం వారు నటులుగా గొప్ప పేరు ప్రఖ్యాతులు



సంపాదించుకున్న గువ్వల సుబ్బరాయుడు, ఎర్ర మాసుపల్లె నాదెండ్ల చిన్న సుబ్బరాయుడు, తుడుముల దిన్నె ఎర్రమల్లు రామయ్య,ప్రొద్దుటూరు నాగరాజు లను ఘనంగాసన్మానించారు. కార్యక్రమములో పట్నం సుబ్బరాయుడు రామసుబ్బయ్య, తిప్పలూరు ఓబులేసు,బాల ఓబయ్య,రామ ప్రసాద్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మదనపల్లె మునిసిపల్ వైస్ చైర్మన్ పై నాన్ బేయిల బుల్ కేసులు..

### సబ్ కలెక్టరేట్ ఫైల్ దగ్ధం కేసులో ఇరుక్కున్న జింక వెంకటా చలపతి

మదనపల్లె క్రైమ్ సూర్య వాస్తవం న్యూస్ :

మదనపల్లె సబ్ కలెక్టర్ కార్యాలయంలో ఫైళ్ల దగ్ధం ఘటనలో మదనపల్లె మునిసిపల్ వైస్ చైర్మన్ జింక వెంకటా చలపతి పై మదనపల్లి వన్ టౌన్ లో నాన్ బెయిలబుల్ కేసులు ఏడు నమోదు అయ్యాయి. వివరాల్లోకి వెళితే... గత నెల 21 ఆదివారం అర్ధరాత్రి మదనపల్లె సబ్ కలెక్టర్ రేట్ లో రెవెన్యూ ఫైల్ దగ్ధం చేసిన విషయం పాటకులకు తెలిసిందే. ఈ ఘటనపై సీరియస్గా స్పందించిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సిఐడి చీఫ్ రవి శంకర్ అయ్యన్నర్, రాష్ట్ర రెవెన్యూ ప్రధాన కార్యదర్శి సిసోడియా ను ప్రత్యేక హెలికాప్టర్లో అదే రోజే మదనపల్లి కు పంపించి ఘటనకు గల కారణాలను సేకరించారు. అనంతరం పోలీసులు పలువురి అనుమానితుల ఇళ్లలో నిర్వహించిన సోదాలలో ఉండకూడని పత్రాలు స్వాధీనం చేసుకోవడం, తదితర పరిణామాలతో జింక వెంకటాచలపతిని అదుపులోకి తీసుకుని విచారించారు. విచారణ అనంతరం కేసును సిఐడి కి అప్పగించారు. ఎనిమిది కేసులు నమోదు చేశామని అప్పట్లోనే డీఐజీ కోయ ప్రవీణ్ ప్రెస్మీట్లో వెల్లడించారు.. గత నెల 27వ తేది రాత్రి మున్సిపల్ వైస్ ఛైర్మన్ జింకా చలపతి ఇంట్లో పోలీసులు సోదాలు చేయగా ఈ సోదాల్లో ఉ ఒడకూడని ఫైళ్లు, కీలక పత్రాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. దీనిపై సీఐ మల్లికార్జున గుప్తా ఫిర్యాదు మేరకు మదనపల్లె వన్ టౌన్



పోలీసుస్టేషన్ లో క్రైం నెంబరు 137/2024గా పోలీసులు కేసు నమోదు చేశారు. ఇందులో భాగంగా ఏడు బీఎన్ఎస్ సెక్షన్లను పోలీసులు జింకా వెంకటా చలపతిపై నమోదు చేశారు. ఇందులో ఫోర్జరీ 336(2), ప్రభుత్వ రికార్డుల ఫోర్జరి 337, ఫోర్జరి రికార్డులు ఉంచుకోవడం 339, దొంగతనం 303(2), 317(2), 317(5). సాక్ష్యాలు చెరిపి వేయడం, నిందితులకు సహకరించడం 238



సెక్షన్ల కింద నాన్ బెయిలబుల్ కేసులు నమోదు చేశారు. ఇదిలా వుండగా మిగిలిన ఏడు కేసుల్లో కూడా ఇవే సెక్షన్లు వుంటాయా, లేదా మరేవైనా సెక్షన్లు కలిపారా అన్న విషయం తెలియాల్సి ఉంది. కాగా పదుల సంఖ్యలో అనుమానితులు, వైసీపీ నాయకులు పరారీలో వున్నారు. కొంత మంది పోలీసు ఎఫ్ ఐ ఆర్ ను సేకరించి ముందస్తు బెయిల్ కోసం హైకోర్టును ఆశ్రయించినట్లు తెలుస్తోంది. ఈ కేసుల్లో మదనపల్లి కు చెందిన రైస్ మిల్లు మాధవరెడ్డి, బాబ్జాన్ సైతం ఉన్నట్లు సమాచారం... నిందితులను త్వరలోనే అరెస్టు చేయనున్నట్లు వినికిడి

## టీడీపీ ఇంచార్జి బాల సుబ్రమణ్యం జన్మదిన శుభాకాంక్షలు:తాటిగుట్ల శ్రీధర్ రెడ్డి

వీరబల్లి: సూర్య వాస్తవం ఆగస్టు3

తెలుగుదేశం పార్టీ రాజంపేట ఇంచార్జి సుగవాసి బాల సుబ్రహ్మణ్యం జన్మదిన వేడుకలు వీరబల్లిలో శ్రీధర్ రెడ్డి స్వగృహంలో ఘనంగా



ఏర్పాటు చేశారు. అభిమానుల మధ్య భారీ కేక్ కోసి శ్రీధర్ రెడ్డి, తాటిగుట్ల సురేంద్రారెడ్డి,రెడ్డప్ప రెడ్డి శాలువా పూల మొక్క అందచేసి బాల సుబ్రహ్మణ్యం ని సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో పార్టీ కోసం అహర్నిశల కృషి చేసిన ప్రతీ కార్యకర్తకు న్యాయం చేస్తామని తెలిపారు. మండల వ్యాప్తంగా టీడీపీ శ్రేణులు భారీగా తరలివచ్చి సుబ్రమణ్యంను పూల దండలు, పుష్ప గుచ్చాలు, దుశ్శాలువలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ



నాయకులు పద్మనాభ రెడ్డి, రామ్మోహన్ రెడ్డి, నేతి ఆంజనేయులు,మండల టీడీపీ ప్రధాన కార్యదర్శి రాయ వెంకటేష్, దొర బాబు, గుదే నాగార్జున, నాగ సుబ్బయ్య, రాయ వెంకట రమణ తుమ్మల రమేష్,విఆర్డీఎస్ సురేంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఇది ఆర్టీసీ బస్ స్టాప్ అనుకుంటే పొరపాటే

### – మండల కేంద్రమైన దువ్వూరు స్టాపింగ్ లేదు

### – అధికారులు స్పందించి దువ్వూరులో స్టాండింగ్ ఏర్పాటు చేయాలి

దువ్వూరు, సూర్య వాస్తవం :

వైయస్ ఆర్ కడప జిల్లా మైదుకూరు నియోజకవర్గం దువ్వూరు మండలం, కడప జిల్లాకు చివరి సరిహద్దు అయినటువంటి మండలం, ఇది పేరుకే దువ్వూరు మండలం మండలం ఈ గ్రామానికి నిత్యం ప్రజలు వివిధ పనుల కోసం వస్తూ ఉంటారు. కానీఇక్కడ నుంచి ఇతర ప్రాంతాలకు ప్రయాణం చేయాలంటే నరకయాతనే,



గంటలకొద్దీ ఆర్టీసీ బస్సుల కోసం వేచి చూడాల్సిందే గత్యంతరం లేక సమయానికి చేరుకోవాలని ప్రాయనికులు ఆటోల లో ప్రయాణం చేస్తారు. ఆర్టీసీ అధికారుల మాటలు ప్రజల ప్రయాణం కోసమే ఆర్టీసీ అంటూ ప్రకటనలు తప్ప, ఇది క్షేత్రస్థాయిలో మటుకు అమలు నోచుకోవడం లేదు. కేవలం హోటల్ ఉంటే సరిపోతుంది ఆర్టీసీ అధికారులకు హోటల్ వారు కేవలం ఒక బస్సుకు 150 రూపాయలు చెల్లిస్తే ఏ ఆర్టీసీ బస్సు అయినా ఇక్కడ ఆగాల్సిందే. హోటల్ కూడా మండల కేంద్రమైన దువ్వూరు బైపాస్ రోడ్డు ఆంజనేయస్వామి గుడి దగ్గర ఉంది .ఎందుకనగా ఆర్టీసీ డ్రైవర్ కు కండక్టర్ కు ఇక్కడ టిఫెనీలు, బోజనాలు ఉచితం. అక్కడ ప్రయాణికులకు కనీస సౌకర్యాలు కూడ ఉండవు. ఆధిక రేట్లతో ప్రయాణికుల జోబులు గుల్ల చేస్తూన్నారు. ఆర్టీసీ అధికారులు కూడా ఆ హోటల్ వద్దే ఆపాలంటూ ఆర్టీసీ బస్సు సిబ్బందికి సిఫారసు చేస్తారు. కేవలం ఆర్టీసీ అధికారులకు హోటళ్ల పైన ఉన్న శ్రద్ధ ప్రయాణికులపై ఎందుకు లేదో ఆ అధికారుల కేరుకా, ఒక 150 రూపాయలు కడితే హోటల్లో వద్ద నిలపబడే ఆర్టీసీ బస్సులు దువ్వూరు గ్రామంలోకి రావాలంటే ఈ డిపోకు దువ్వూరులో స్టాపింగ్ లేదు అని ఆర్టీసీ సిబ్బంది సాకులు చెబుతారు. కేవలం అధికారుల లావాదేవీల కోసమేనా ఆర్టీసీ బస్సులను నడిపేదని ప్రజలు మండిపడుతున్నారు. ఏది ఏమైనా అటు ప్రజా ప్రతినిధులు కానీ ఇటు అధికారులు కానీ దువ్వూరు గ్రామంలోకి వచ్చేలా, ప్రతి ఆర్టీసీ బస్సుకు స్టేజి సౌకర్యం ఏర్పాటు చేసేలా కృషి చేయాలని ప్రజలు కోరుకుంటున్నారు.

## ట్రాక్టర్ ఢీకొని రెండేళ్ల చిన్నారి దుర్మరణం

మదనపల్లె క్రైమ్ సూర్య వాస్తవం న్యూస్ :

ఇంటి ముందు ఆడుకుంటున్న చిన్నారిని ట్రాక్టర్ ఢీకొని మృతి చెందింది. ఈ విషాదకర ఘటన శనివారం సాయంత్రం కోసువారిపల్లిలో జరిగింది. ఘటనకు సంబంధించి తంబళ్లపల్లె ఎస్సై శివకుమార్ కథనం మేరకు వివరాలు..





మండలంలోని కోసువారిపల్లెకు చెందిన దంపతులు చరణ్, నందిని ల కుమార్తె రూప(02) ఇంటి ముందు ఆడుకుంటుండగా, ఓ ట్రాక్టర్ వేగంగా వచ్చి ఢీకొని వెళ్లి పోయింది. ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డ బాధిత చిన్నారిని కుటుంబీకులు చికిత్స కోసం వెంటనే మదనపల్లి జిల్లా ఆస్పత్రికి తరలించారు. ఆస్పత్రి అత్యవసర విభాగం డాక్టర్లు పరీక్షించే లోపే ఆ చిన్నారి మృతిచెందింది. బిడ్డ కళ్ళముందే ప్రాణాలు వదలడంతో.. తల్లి దండ్రులు గుండెలవిసేలా విలపించారు. అప్పుడే నీకు నిండు నూరేళ్ల తీరిపోయాయి తల్లి అంటూ రొమ్ములు బాదుకున్నారు.. వారిని ఓదార్చడం ఎవరి తరం కాలేదు.. ఘటనపై తంబళ్లపల్లి ఎస్ఐ శివకుమార్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు..

## గుర్తు తెలియని వాహనం ఢీకొని మహిళకు తీవ్ర గాయాలు

మదనపల్లె క్రైమ్ సూర్య వాస్తవం న్యూస్ :

బి కొత్తకోట, కర్ణాటక సరిహద్దులోని బోయపల్లి వద్ద శుక్రవారం సాయంత్రం గుర్తు తెలియని వాహనం ఢీకొని కడప జిల్లా మహిళ తీవ్రంగా గాయ పడిందని అస్పత్రి ఔట్ పోస్టు పోలీసులు తెలిపారు.. కడప జిల్లా, ఎమ్మిగనూరు మండలం, పెద్దమరవీడుకు చెందిన దంపతులు రాజు, లక్ష్మీ బ్రతుకు తెరువు కోసం కర్ణాటకలోని గౌనిపల్లికి వచ్చి




స్థిరపడ్డారు. కూలి పనులకోసం బి.కొత్తకోట మండలం, బోయపల్లి వద్దకు వెళ్లారు. చీకటి పడగానే పనులు ముగించుకుని తిరిగి ఇంటికి వెళ్లేందుకు రోడ్డు పక్కన బస్సు కోసం నిలబడి ఉండగా, గుర్తు తెలియని వాహనం ఢీకొని లక్ష్మి తీవ్రంగా గాయపడడంతో స్థానికులు గుర్తించి ఆమెను 108 లో చికిత్స కోసం మదనపల్లి జిల్లా ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఆస్పతి అత్యవసర విభాగం డాక్టర్లు పరీక్షించి మెరుగైన వైద్యం అందించి ఆమె పరిస్థితి ఆందోళనకరంగా ఉండడంతో తిరుపతి రుయాకు రెఫర్ చేశారు. ఘటనపై పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు .

## పిండ మార్పిడి విధానంలో విశిష్ట ప్రతిభ, ముక్కాహో రూపానంద రెడ్డి, ఎమ్మెల్యే అరవ శ్రీధర్

రైల్వే కోడూరు సూర్య వాస్తవం,

రాష్ట్రీయ గోకుల్ మిషన్ ఆధ్వర్యంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో సంయుక్తంగా నిర్వహిస్తున్న లింగ నిర్ధారిత వీర్యం ద్వారా పెయ్య దూడల ఉత్పత్తి పథకంలో , పిండమార్పిడి విధానంలో విశిష్ట ప్రతిభను కనపరిచినటువంటి స్థానిక మండలం శెట్టిగుంట పశు వైద్యశాలలో శనివారం పెయ్యదూడల ప్రదర్శన నిర్వహించారు. సుమారుగా 65 లింగ నిర్ధారిత పెయ్య దూడలు హాజరయ్యాయి. 3 పిండమార్పిడి దూడలు హాజరైయినాయి. హో ఈ కార్యక్రమానికి నియోజకవర్గ టీడీపీ ఇన్చార్జి ముక్కా రూపానందరెడ్డి, ఎమ్మెల్యే అరవ శ్రీధర్, శెట్టిగుంట సర్పంచ్ శివ శైలజ రాష్ట్ర పశుగణాభివృద్ధి సంస్థ సీఈవో డాక్టర్ శ్రీనివాస రావు, రాయచోటి డిఎహెచ్ఓ డాక్టర్ గుణశేఖర్ పిళ్ళై, తిరుపతి జిల్లా పశు గణాభివృద్ధి సంస్థ అధికారి డాక్టర్ బాలసుబ్రమణ్యం, కడప పశుగణాభివృద్ధి సంస్థ అధికారి డాక్టర్ రమేష్, రాజంపేట ఉపసంచాలకులు డాక్టర్ విజయభాస్కర్ రావు, రాయచోటి డీడీ డాక్టర్ మాలకొండయ్య,కడప జిల్లా పశు వ్యాధి నిర్ధారణ కేంద్రం ఏడి డాక్టర్ రాజశేఖర్ , కోడూరు పశువైద్యశాల ఏడి డాక్టర్ సురేష్ రాజు, డాక్టర్లు ,పేరాస్టాఫ్, ఏ హెచ్ ఏ, పశుమిత్రలు తదితరులు పాల్గొన్నారు. అనంతరం దూడల ప్రదర్శన పోటీలో ప్రథమ బహుమతిహోప్రియకి, ద్వితీయ బహుమతిహో లాలమ్మకి, తృతీయ బహుమతి కులాయి రఘుకి అందించారు. ఈ ప్రదర్శనకు విచ్చేసినటువంటి దూడలన్నింటికీ ప్రోత్సాహక బహుమతులు ఖనిజలవణాల ద్రావకాలు అందించారు.



Truth of News
సూర్య వాస్తవం
http://www.suryavastavam.in

# చిత్తూరు/తిరుపతి జిల్లా

ఆదివారం, 04 ఆగస్టు 2024


## 54 లక్షల 55 వేల రూపాయల విలువ చేసే కర్ణాటక మద్యం బాటిళ్లు ధ్వంసం.

బంగారుపాళ్యం సూర్య వాస్తవం:

బంగారుపాళ్యం మండలం మార్కెట్ యార్డులో అక్రమంగా పట్టుబడ్డ సుమారు 54 లక్షల 55 వేల రూపాయల లక్షలు విలువచేసే కర్ణాటక



మద్యాన్ని శుక్రవారం జెసిబి తో తొక్కించి ధ్వంసం చేసినట్లు ఎక్సైజ్ కమిషనర్ శ్రీధర్ బాబు తెలిపారు. ఆయన మీడియాకు వెల్లడిస్తూ జిల్లా ఎస్పీ ఆదేశానుసారం బంగారుపాళ్యం అప్ గ్రేడ్ పోలీస్ స్టేషన్ సిఐ లక్ష్మయ్య ఆధ్వర్యంలో గతంలో 2020 వ సంవత్సరం నుండి 2024వ సంవత్సరం వరకు పట్టుబడిన సుమారు 54 లక్షల 55 వేల రూపాయలు లక్షలు విలువ చేసే కర్ణాటక మద్యం బాటిల్లను జెసిబి సాయంతో ధ్వంసం చేసినట్టు వెల్లడించారు. ఎవరైనా అక్రమంగా కర్ణాటక మద్యాన్ని విక్రయించిన రవాణా చేసిన వారిపైన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## విసీ రిజిస్టర్ కు బీసీ విద్యార్థి సంఘం అభినందనలు

తిరుపతి సూర్య వాస్తవం ప్రతినిధి

శ్రీవెంకటేశ్వర విశ్వవిద్యాలయం ఇన్చార్జి వైస్ చాన్సలర్ గా ప్రొఫెసర్ అప్పారావు, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ భూపతి నాయుడు బాధ్యతలు స్వీకరించిన



వారి ఇరువురిని ఏపీ బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ పర్చూరు నారాయణ గౌడ్ శనివారం మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించి అభినందించారు.

డాక్టర్ నారాయణ గౌడ్ మాట్లాడుతూ 70 సంవత్సరాలు చరిత్ర కలిగిన ఎస్వీయూ కు బీసీ సామాజిక వర్గానికి చెందిన సీనియర్ ప్రొఫెసర్ అప్పారావును ఇన్చార్జి వైస్ చాన్సలర్ గా నియమించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు, విద్యాశాఖ మంత్రి లోకేష్ కు కృతజ్ఞతలు తెలిపారు. జనాభా దామాషా ప్రకారం మిగతా పదవుల్లో కూడా సీనియర్ బీసీ ప్రొఫెసర్లకు అవకాశం కల్పించాలని కోరారు. వీరి వెంట బీసీ విద్యార్థి నాయకులు పవన్ కుమార్, నాగవర్ధన్, రమేష్ యాదవ్ ఉన్నారు.

## ఎస్వియును సందర్శించిన మానవ హక్కుల కమిషన్

తిరుపతి, సూర్య వాస్తవం ప్రతినిధి :

శ్రీవెంకటేశ్వర విశ్వవిద్యాలయాన్ని శుక్రవారం జాతీయ మానవ హక్కుల కమిషన్ చైర్పర్సన్ ఎస్ విజయభారతి సందర్శించారు. ఈ సందర్భంగా



ఎస్వీయూ ఇంచార్జ్ ఉపకులపతి ఆచార్య అప్పారావు, రిజిస్ట్రార్ ఆచార్య భూపతి నాయడులతో మహిళా హక్కుల గురించి అనేక విషయాలు చర్చించారు. త్వరలో జాతీయ స్థాయిలో సదస్సు ఎస్వీయూలో నిర్వహించేందుకు ప్రణాళిక సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. ఎస్వీయూ పక్షాన అధికారులు తమ సంపూర్ణ సహకారం అందిస్తామని చెప్పారు. విశ్వవిద్యాలయం చేపడుతున్న పలురకాల సంరక్షణ చర్యల్ని విసి, రిజిస్ట్రార్లు ఛైర్ పర్సన్ కి వివరించారు. అనంతరం జాతీయ మానవ హక్కుల కమిషన్ చైర్పర్సన్ ఎస్ విజయ భారతిని ఘనంగా సత్కరించారు.

## బీసీల వర్గీకరణ చేపట్టాలి

తిరుపతి సూర్య వాస్తవం ప్రతినిధి

ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణ తరహాలో అత్యంత వెనుకబడిన వర్గాలకు ప్రత్యేక కోటాలు కల్పిస్తూ రాష్ట్రంలో బీసీల వర్గీకరణ చేపట్టాలని అత్యంత




వెనుకబడిన తరగతుల సమాఖ్య వ్యవస్థాపక అధ్యక్షుడు ఇనుకొండ సుబ్రమణ్యం డిమాండ్ చేశారు. శనివారం ప్రెస్ క్లబ్లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో అందన మాట్లాడారు. రాష్ట్రంలో బీసీ కులాలందరికీ అందాల్సిన రిజర్వేషన్ ఫలాలు బీసీలలో కేవలం 5, కులాల వారు మాత్రమే అనుభవిస్తున్నారన్నారు. స్థానిక సంస్థలలో రిజర్వేషన్లు వర్గీకరణ లేకపోవడంతో ఎంబీసీలకు తీరని అన్యాయం జరుగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. నేటి పరిస్థితుల్లో బీసీలలో అత్యధిక శాతం ఎంబీసీ కులాలు చట్టసభల్లోకి వెళ్లలేని దుస్థితి ఏర్పడిందని తెలిపారు. ఈ నేపథ్యంలో బీసీల వర్గీకరణ జరగాల్సిన అవసరం ఉందన్నారు. బీసీల వర్గీకరణ అంశంపై త్వరలో సీఎం చంద్రబాబు దృష్టికి తీసుకెళతామని తెలిపారు. ఈమేరకు రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లోని సంఘాలతో ప్రత్యేక స్థాయి సమావేశాలు ఏర్పాటు చేసి ఇందుకు తగిన కార్యచరణ నిర్ణయిస్తామని తెలిపారు. రాష్ట్రంలో జరుగున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ వర్గీకరణ ప్రకారం ఎంబీసీలకు సీట్లు కేటాయించాలని కూటమి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో సమాజ్య నేతలు కోదండరెడ్డి, ధర్మాచారి, బాబురాజేంద్రప్రసాద్, గంగులప్ప, నాగేశ్వరరావు, గజేంద్ర, జ్ఞానశేఖర్ ముదిరాజ్ పాల్గొన్నారు.

## మిస్ ఆంధ్రా యూనివర్స్ చందనా జయరాం ను అభినందించిన సిఎం

శాంతిపురం ఆగస్టు 3 సూర్య వాస్తవం

చిత్తూరు జిల్లా శాంతిపురం మండలానికి చెందిన మిస్ యూనివర్స్ ఆంధ్రా



చందన జయరాం శుక్రవారం తన కుటుంబ సభ్యులతో వెలగపూడి లోని ముఖ్యమంత్రి కార్యాలయంలో సిఎం చంద్రబాబును కలిశారు.

ఇటీవల మిస్ యూనివర్స్ తెలంగాణా, ఏపీ, కర్ణాటక 1వ రాష్ట్ర ఆడిషన్ ఫినాలే పోటీలలో గెలుపొంది మిస్ యూనివర్స్ ఆంధ్రాగా చందనా జయరాం నిలిచారు.

ఈమె స్వస్థలం చిత్తూరు జిల్లా శాంతి పురం మండలంలోని ఎంకె పురం గ్రామం. చందనా జయరాం తల్లిదండ్రులది వ్యవసాయ కుటుంబం, కాగా




చందనా జయరాం ముంబైలో జరిగిన ఉన్న మిస్ యూనివర్స్ పోటీలకు అర్హత సాధించారు. ఈ సందర్భంగా ఏపీ ఈ సందర్భంగా ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అభినందిస్తూ ముంబైలో జరిగే మిస్ యూనివర్స్ పోటీలలో కూడా విజయం సాధించాలని ఆమెకు శుభాభినందనలు తెలిపారు.

## ట్రాఫిక్ సమస్యలు పరిష్కరిస్తాను : ట్రాఫిక్ డిఎస్పి రామకృష్ణచారి

తిరుపతి సూర్య వాస్తవం ప్రతినిధి

ఆధ్యాత్మిక పుణ్యక్షేత్రమైన తిరుపతి నగరంలో భక్తులు రాకతో ట్రాఫిక్ సమస్యగా మారిందని, తద్వారా నగర ప్రజలు ట్రాఫిక్ సమస్యతో ఇబ్బందులకు గురవుతున్నారని, గతంలో సీఐగా పనిచేసిన అనుభవాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రజలకు శ్రీవారి భక్తులకు ట్రాఫిక్ సమస్య లేకుండా పరిష్కరిస్తానని ట్రాఫిక్ డిఎస్పి రామకృష్ణ చారి తెలిపారు. ఈ మేరకు ట్రాఫిక్ డిఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన రామకృష్ణచారి "సూర్య వాస్తవం" ప్రతినిధితో మాట్లాడారు. జనవరిలో డీఎస్పీగా పదోన్నతి పొందిన రామకృష్ణ చారి నెల్లూరు దిశ స్టేషన్లో డీఎస్పీగా విధులు నిర్వహిస్తున్నారు. రాష్ట్రవ్యాప్తంగా జరిగిన బదిలీల్లో భాగంగా రామకృష్ణ ఆచారి బదిలీపై తిరుపతి ట్రాఫిక్ డిఎస్పీగా వచ్చారు. ఈయన గతంలో అలిపిరి, తిరుచానూరు, పలమనేరు, గంగవరం, ఆళ్లగడ్డ, ఒంటిమిట్ట, తిరుపతి పశ్చిమ, ఎస్బీ, తిరుమల సీఐగా పనిచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీవారి దర్శనార్థం తిరుమలకు ప్రతిరోజు వేల సంఖ్యలో



భక్తులు వస్తుంటారని, తద్వారా నగర ప్రజలకు ట్రాఫిక్ ఇబ్బందులు పడుతున్నారన్నారు. తిరుపతి ప్రాధాన్యతను దృష్టిలో ఉంచుకుని ఎస్పీ ఆదేశాలతో నగరంలో ప్రజలకు భక్తులకు ఎటువంటి అసౌకర్యం లేకుండా ట్రాఫిక్ సమస్యను పరిష్కరించేందుకు కృషి చేస్తానని స్పష్టం చేశారు. ప్రజలందరూ ట్రాఫిక్ పోలీసుల సూచనలు పాటిస్తూ నగరంలో వాహనాలను నడపాలని, మద్యం సేవించి వాహనాలు నడపరాదన్నారు. ట్రాఫిక్ సమస్య పరిష్కారం కోసం అనేక ప్రాంతాలలో వన్ వేలు ఏర్పాటు చేశామని, వాహనదారులు ట్రాఫిక్ నియమ నిబంధనలను పాటిస్తూ వాహనాలు నడపాలని సూచించారు. వాహనదారులు రోడ్లపై ఎక్కడపడితే అక్కడ వాహనాలను పార్కు చేయరాదని నిర్దేశించిన ప్రాంతాలలో వాహనాలు పార్కింగ్ చేయాలన్నారు. ప్రభుత్వం సూచించిన విధంగా హెల్మెట్లను తప్పనిసరిగా ధరించి వాహనాలు నడపాలన్నారు. త్వరలో నగరం మొత్తం పర్యటించి ప్రజలకు ట్రాఫిక్ ఇక్కట్లునుంచి ఉపశమనం కలిగించేందుకు చర్యలు చేపడతామని తెలిపారు.

## నాన్ టీచింగ్ జాయింట్ సెక్రటరీగా ముత్తు వేలు

### ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపిన నారాయణ గౌడ్

తిరుపతి సూర్య వాస్తవం ప్రతినిధి

శ్రీవెంకటేశ్వర విశ్వవిద్యాలయం ఆరోగ్య కేంద్రం సీనియర్ ల్యాబ్ టెక్నీషియన్, నాన్ టీచింగ్ అసోసియేషన్ జాయింట్ సెక్రెటరీగా ముత్తు వేలు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ మేరకు శనివారం ఏపీ బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ పర్చూరు నారాయణ గౌడ్ గజమాలతో సత్కరించి అభినందనలు తెలిపారు. డాక్టర్ నారాయణ గౌడ్ మాట్లాడుతూ ముత్తు వేలు యూనివర్సిటీలో నాన్ టీచింగ్ టీచింగ్ సిబ్బందికి అన్ని రకాలుగా అండగా ఉంటూ సేవలందించాలని కోరారు. వైద్య రంగంలో విద్యార్థులు, అధ్యాపకులు, అధ్యాపకేతరుల మన్ననలు పొందుతూ సమాజానికి తన వంతు సహాయ సహకారాలు అందిస్తున్న ముత్తు వేలును యూనివర్సిటీ నాన్ టీచింగ్ అసోసియేషన్ జాయింట్ సెక్రటరీగా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం శుభపరిణామం అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సుధాకర్ రెడ్డి, జూనియర్ డాక్టర్ అలేఖ్య, డాక్టర్ భరణి, ల్యాబ్ టెక్నీషియన్ ఆలీ, విద్యార్థి నాయకులు శ్రీనివాసులు, పవన్ కుమార్ యాదవ్, నాగవర్ధన్ పాల్గొని సన్మానించారు.



## వ్యవసాయ యాజమాన్య పద్ధతుల పొలంబడి కార్యక్రమం

తవణంపల్లి సూర్య వాస్తవం: ఆగస్టు.

తవణంపల్లి మండలం టీ. పుత్తూరు గ్రామం నందు మేలైన వ్యవసాయ యాజమాన్య పద్ధతులు పొలంబడి కార్యక్రమం శనివారం నిర్వహించడం



జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా వనరుల కేంద్రం చిత్తూరు సహాయ వ్యవసాయ సంచాలకులు నాగ పద్మని పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో నాగ పద్మని మాట్లాడుతూ,వేరుశనగ పంటలు విత్తన శుద్ధి చేసుకోమని సూచించారు. ఒక కిలో విత్తనానికి 10 గ్రాముల ట్రైను డెర్మ తో విత్తన శుద్ధి చేసుకుంటే వేరుశనగలు రొచ్చు ముర్వ, కుళ్ళు తెగులను అరికట్ట వచ్చునని తెలియజేశారు. అంతేకాకుండా వేరుశెనగ పంట చుట్టూ జొన్న, మొక్కజొన్న, పంటలను కంచ పంటగా వేసుకుంటే రసం పీల్చే పురుగులను సమర్థవంతంగా అరికట్టవచ్చునని తెలియజేశారు. వేరుశెనగ అంతర పంటగా కందిని వేసుకోవడం వల్ల అదనపు ఆదాయం పొందవచ్చునని ఒకవేళ పురుగుల ఉధృతి ఎక్కువగా ఉంటే వేప నూనె లీటర్ నీటికి ఐదు మిల్లీలు కలుపుకొని పిజికారి చేసుకుంటే సరిపోతుందిఅని తెలిపారు. అంతేకాకుండా రెండోసారి కలుపు తీసుకునే ముందు జిప్సం ను ఎకరాకు 200 కేజీలు వాడడం వల్ల నాణ్యమైన అధిక దిగుబడిని సాధించవచ్చు అని తెలియజేశారు. మండల వ్యవసాయ అధికారి జి.ప్రవీణ్ మాట్లాడుతూ మట్టి పరీక్ష చేసుకోవడం వల్ల కలిగే ప్రయోజనాలను వివరించారు. మట్టి పరీక్ష ఫలితాలు ఆధారంగా ఎరువులను వాడుకుంటే ఖర్చును తగ్గించుకోవచ్చని తెలిపారు. ప్రకృతి వ్యవసాయ సిబ్బంది సరిత మాట్లాడుతూ వేరుశనగలు బీజరక్ష ద్వారా ఏ విధంగా విత్తన శుద్ధి చేసుకోవాలి అనే అంశంపై రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో పొలంబడి రైతులు ప్రకృతి వ్యవసాయ సిబ్బంది, రైతు సేవా కేంద్ర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నూతన తహసిల్దార్ ను సన్మానించిన జిల్లా బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి జే. సురేంద్రబాబు

బంగారుపాళ్యం, సూర్య వాస్తవం:

బంగారుపాళ్యం మండలం తహసిల్దార్ కార్యాలయంలో శనివారం నూతనంగా బాధ్యతలు చేపట్టిన బాబు రాజేంద్రప్రసాద్ కు శాలువ కప్పి పూలమాలవేసి స్వీట్స్ తో జిల్లా ప్రధాన కార్యదర్శి జే.సురేంద్రబాబు కలసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నూతన తహసీల్దార్ కె.బాబు రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ, గతంలో బంగారుపాళ్యం మండలంలో పనిచేసిన అనుభవం ఉన్న తాను అందరినీ కలుపుకొని



రాజకీయ ఒత్తిళ్లకు తావు లేకుండా ప్రతి ఒక్కరి సమస్యలు రెవిన్యూ పట్ల తీర్చే విధంగా అన్ని విధాల కృషి చేస్తానని కె.బాబు రాజేంద్రప్రసాద్ తెలియజేశారు.

## భూమా శ్రీదేవికి డాక్టరేట్ ప్రదానం

తిరుపతి సూర్య వాస్తవం ప్రతినిధి :



శ్రీపద్మావతి మహిళా విశ్వవిద్యాలయం తెలుగు అధ్యయన శాఖ పరిశోధక విద్యార్థిని భూమా శ్రీదేవికి వర్సిటీ డాక్టరేట్ ప్రదానం చేసినట్లు యూనివర్సిటీ అధికారులు తెలిపారు. ఆమే సహాయాచార్యులు డా. డి. యువశ్రీ మార్గదర్శకత్వంలో " కర్నూలు జిల్లా స్త్రీల పాటలు – ఒక పరిశీలన " అనే అంశంపై పరిశోధన గ్రంథం సమర్పించారు. దీనికి భూమా శ్రీదేవికి డాక్టరేట్ అందజేసినట్టు వర్సిటీ డీన్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ ఆచార్య జీవన జ్యోతి తెలియజేశారు.

## ఎస్వీయూ అధికారులతో ఎమ్మెల్యే పులివర్తి నాని భేటీ

తిరుపతి సూర్యవాస్తవం ప్రతినిధి :

చంద్రగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే పులివర్తి నాని ఎస్వీయూ అధికారులతో భేటీ



అయ్యారు. ఈ మేరకు శనివారం శ్రీవేంకటేశ్వర విశ్వవిద్యాలయం ఇంచార్జ్ ఉపకులపతి ఆచార్య అప్పారావు , రిజిస్ట్రార్ ఆచార్య భూపతి నాయుడులను శనివారం విసి చాంబర్ లో కలిశారు. ఈ సందర్భంగా చంద్రగిరి ఎంఎల్ఏ పులివర్తి నాని విశ్వవిద్యాలయంలో విద్యలో ప్రశాంత వాతావరణానికి, వర్సిటీ అభివృద్ధికి తనవంతు సహాయ, సహకారాలందిస్తానని హామీ ఇచ్చారు. విశ్వవిద్యాలయాన్ని దేశంలో ఉన్నత స్థానానికి తీసుకురావడానికి తాము కృషిచేస్తున్నామని అధికారులు తెలియజేశారు. ఎస్వీయూ అధికారులు ఎంఎల్ఏ తోడ్పాటుకు ధన్యవాదాలు తెలిపారు.

## సమాజం పరిశుభ్రతతో ప్రజా ఆరోగ్యం

తిరుపతి సూర్య వాస్తవం ప్రతినిధి

మన చుట్టూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడంతో సమాజం పరిశుభ్రంగా ఉంటుందని, తద్వారా ప్రజలు ఆరోగ్యకరంగా ఉంటారని పద్మావతి మహిళా డిగ్రీ పీజీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పి నారాయణమ్మ తెలిపారు. కళాశాల ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని పచ్చదనం పరిశుభ్రత కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ప్రిన్సిపాల్ డాక్టర్. టి.నారాయణమ్మ మాట్లాడుతూ పరిశుభ్రత మన జీవితంలో భాగం కావాలన్నారు. మన చుట్టూ ఉన్న పరిసరాలను మనం శుభ్రంగా ఉంచుకుంటే క్రమంగా సమాజం, దేశ పరిశుభ్రతకు కూడా పాటుపడిన వారం అవుతామన్నారు. విద్యార్థినిలు ముఖ్యంగా వ్యక్తిగత పరిశుభ్రతకు ప్రాధాన్యం ఇవ్వాలన్నారు, తద్వారా అనేక రోగాలకు దూరం అవుతామన్నారు. ఎన్. ఎస్. ఎస్. కో ఆర్డినేటర్ డా. కృష్ణవేణి మాట్లాడుతూ కళాశాలలో ప్రతినెల ఈ విధంగా "పచ్చదనం–పరిశుభ్రత" కార్యక్రమంలో విద్యార్థినిలు, అధ్యాపకులు పాల్గొనడం వలన కళాశాలలో స్వచ్ఛమైన, ఆహ్లాదకరమైన వాతావరణం ఏర్పడుతుందన్నారు. దీనివల్ల కాలుష్య నియంత్రణ జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో డా. భద్రమణి, హేమలత, డా.ఉమారాణి, డా. సాయి కుమారి, డా. సునీత, డా.శిరీష, డా. వసుధ, డా. విద్యుల్లత, శారద, నాగ పద్మ, వెంకటలక్ష్మి, జ్ఞాన ప్రసూన, డా. భారతి, డా. సుహాసిని, డా. వర ప్రసూన విద్యార్థినిలు పాల్గొన్నారు



## 84 ఎర్రచందనం దుంగల స్వాధీనం.. ఇద్దరు స్మగ్లర్లు అరెస్టు

తిరుపతి సూర్యవాసం ప్రతినిధి

ఎర్రచందనం దొంగలు అక్రమంగా తరలిస్తున్న స్మగ్లర్లను పోలీసుల అరెస్టు చేసి ఎర్రచందనం దొంగలు స్వాధీనం నేరస్తులపై నిఘా, ప్రత్యేక వాహన తనిఖీల నిర్ణయాలతో తరచుగా ఎర్రచందనం పట్టుపడడం ఫలితాలను ఇస్తోంది. తాజాగా 2497 కేజీల 84 ఎర్రచందనం దుంగల సహా అధికారులు తెలిపారు. ఆర్ఎస్ఐ మురళీధర్ రెడ్డి బృందం వాహనాల తనిఖీలు చేస్తుండగా ఒక ఇన్నోవా కారు అతివేగంగా తనిఖీ పాయింటును దాటి వెళ్ళిందన్నారు. రవాణాలో పాత ఎర్రచందనం స్మగ్లర్లు ఉన్నట్లుగా నిర్ధారించామన్నారు. ఈ అక్రమ రవాణాపై మరింత సమాచారాన్ని రాబట్టడానికి అన్వేషణ జరుగుతోందన్నారు.





చేసుకున్న సంఘటన శనివారం చోటుచేసుకుంది ఈ మేరకు టాక్స్ స్పోర్ట్స్ కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో టాస్క్ ఫోర్స్ ఇంచార్జ్ ఎస్పి ఎల్ సుబ్బారాయుడు మాట్లాడుతూ ఎర్రచందనం అక్రమ తరలింపు వివరాలను వెల్లడించారు. శేషాచలం అడవుల నుండి అక్రమంగా ఎర్రచందనం దోచుకెళ్లడానికి ప్రయత్నిస్తున్న స్మగ్లర్ల ఆగడాలకు టాస్క్ ఫోర్స్ ఇన్చార్జిగా బాధ్యతలు తీసుకున్న జిల్లా ఎస్పీ సుబ్బరాయుడు చేస్తున్న నూతన సంస్కరణలు ఫలితాలను ఇస్తున్నాయి. పాత లగేజీ వాహనం, ఇన్నోవా కారును అధికారులు సీజ్ చేశారు. టాస్క్ ఫోర్స్ ఇన్చార్జి సుబ్బరాయుడు ఆదేశాలతో టాస్క్ ఫోర్స్ ఎస్పి శ్రీనివాస్ ప్రత్యేక పర్యవేక్షణలో డీఎస్పీ చెంచుబాబుకు అందిన సమాచారంతో కడప సబ్ కంట్రోల్ ఆర్ఐ చిరంజీవులు, ఆర్ఎస్ఐ మురళీధర్ రెడ్డి ప్రత్యేక బృందాలుగా ఏర్పడి ప్రొద్దుటూరు నుండి సత్యసాయి జిల్లా చెన్నేకొత్తపల్లి మండలం, పుట్టపర్తి ఫారెస్ట్ డివిజన్ హైదరాబాద్–బెంగళూరు జాతీయ రహదారి దామాజి పల్లి వద్ద వాహనాల తనిఖీలు నిర్వహించామని మరో లగేజ్ వాహనం వాహన తనిఖీలను గమనించి వాహనం ఆపి ఇద్దరు వ్యక్తులు పారిపోవడానికి ప్రయత్నించారన్నారు. వారిని వెంబడించి కడప జిల్లా, ప్రొద్దుటూరు మండలం గోపవరం పంచాయతీకి చెందిన షేక్ హుస్సేన్ వల్లి, తొండూరు మండలం మల్లెల గ్రామానికి చెందిన కాసెట్టి మల్లికార్జునలను అదుపులోకి తీసుకొని లగేజ్ వాహనాన్ని పరిశీలించగా అందులో చెక్కబడిన ఎర్రచందనం దుంగలు 84 ఉన్నాయన్నారు. మురళీధర్ రెడ్డి ఫిర్యాదు మేరకు టాస్క్ ఫోర్స్ పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేసి అదుపులోకి తీసుకున్న వ్యక్తులు ఇచ్చిన సమాచారం మేరకు ఈ అక్రమ ఈ సందర్భంగా టాస్క్ ఫోర్స్ కార్యాలయంలో ఇన్చార్జి, తిరుపతి ఎస్పీ సుబ్బరాయుడు మాట్లాడుతూ ఎర్రచందనం అక్రమ రవాణా నిరోధానికి ప్రత్యేక నిఘాను ఏర్పాటు చేశామని, ఎర్రచందనం స్మగ్లింగ్ లో అలవాటు పడిన నేరస్తులను గుర్తించి వారిపై పీడియాక్టు చర్యలు తీసుకుంటున్నామన్నారు. పట్టుబడిన ఎర్రచందనంతో పాటు వాహనాల విలువ కలిపి కోటిన్నరగా అంచనా వేశామన్నారు. ఈ కేసును చేదించడంలో ప్రతిభ కనబరిచిన డీఎస్పీ చెంచు బాబు, ఇన్స్పెక్టర్ శ్రీనివాసులు, ఆర్ ఐ చిరంజీవులు, ఆర్ఎస్ఐ మురళీధర్ రెడ్డి, సిబ్బందిని అభినందించి నగదు రివార్డులను ప్రకటించారు.

## కాందహాక్ విమాన హైజాక్.. నెట్‌ఫ్లిక్స్ వవెబ్ సీరిస్

1999లో జరిగిన కాందహార్ విమానం హైజాక్ ఘటన గుర్తుందా.. ఈ ఘటనపై తాజాగా నెట్‌ఫ్లిక్స్ వెబ్ సిరీస్ తెరకెక్కిస్తుంది. 1999లో ఇండియన్ ఎయిర్‌లైన్స్ హైజాక్ అయిన విషయం తెలిసిందే. 1999 డిసెంబర్ 24న ఇండియన్ ఎయిర్‌లైన్స్ విమానం ఐసీ814 నేపాల్ రాజధాని కాఠ్‌మాండూ నుంచి లఖ్‌నవూకు వస్తుండగా సాయంత్రం 5 గంటలకు భారత గగనతంలోకి ప్రవేశించగానే అందులోని హైజాకర్లు విమానాన్ని తమ ఆధీనంలోకి తీసుకున్నారు.

## మా రెమ్యూనరేషన్ కాదు.. హీరోలను అడగండి



బాలీవుడ్ అగ్ర నటులు అజయ్ దేవగణ్, టబు ప్రధాన పాత్రల్లో నటించిన ప్రేమకథా చిత్రం 'ఔర్ మే కహా దమ్ థా'. ఈ సినిమాకు నీరజ్ పాండే దర్శకత్వం వహించగా.. శుక్రవారం ప్రేక్షకుల ముందుకు వచ్చింది. అయితే రీసెంట్‌గా ఈ సినిమా ప్రమోషన్‌లో పాల్గోన్న టబు పారితోషికం వ్యత్యాసాలపై గట్టిగా స్పందించింది. ఈ ప్రమోషన్స్‌లో భాగంగా ఒక రిపోర్టర్ ఈ సినిమాకు మీ రెమ్యూనరేషన్ ఎంత అని అడుగుతాడు. దీనిపై స్పందించిన టబు ప్రతిసారి ఈ ప్రశ్నను హీరోయినులను మాత్రామే ఎందుకు అడుగుతారు. నిర్మాతలను అడగవచ్చు కదా! అలాగే మీకు మాత్రమే ఎందుకు ఎక్కువ రెమ్యూనరేషన్ ఇస్తున్నారు అంటూ హీరోలను కూడా అడగవచ్చు కదా? ఇలా మీరు అడిగితే ఇలాంటి విషయంలో ఎన్నో మార్పులు వస్తాయి అని టబు తెలిపారు. రీసెంట్‌గా బాలీవుడ్‌లో క్రూ అనే సినిమాతో బ్లాక్ బస్టర్ అందుకుంది ఈ భామ. కరీనా కపూర్, టబు, కృతి సనన్ ప్రధాన పాత్రల్లో వచ్చిన ఈ చిత్రం రూ.100 కోట్ల వసుళ్లను రాబట్టింది. మరోవైపు ఇప్పటికే అజయ్‌తో కలిసి టబు హిందీ 'దృశ్యం'తో పాటు దే దే ప్యార్ దే సినిమాలో నటించారు. ఇక 'ఔర్ మే కహా దమ్ థా' చిత్రంలో వీరి కాంబో రిపీట్ అవుతుండడంతో మూవీపై భారీ అంచనాలు ఉన్నాయి. ఈ సినిమా కథ విషయానికి వస్తే.. చిన్న వయసు నుంచే ఇష్టాన్ని పెంచుకున్న కృష్ణ(అజయ్), వసుధ (టబు)లు ఒకరంటే ఒకరికి ప్రాణం ఉండి ఎందుకు విడిపోయారు? మళ్లీ తిరిగి కలిశారా? లేదా? విడిపోయిన తర్వాత వారి జీవితాల్లో వచ్చిన మార్పులు ఏమిటి? అనే ఆసక్తికర అంశాలతో ఈ చిత్రం తెరకెక్కింది.

## రాజమౌళి..లెజెండ్ డైరెక్టర్.. ప్రముఖుల అభినందనలు

రాజమౌళి వ్యక్తిగత, సినీ కెరీర్‌పై ఇటీవల దిగ్గజ ఓటీటీ సంస్థ నెట్‌ఫ్లిక్స్ 'మోడ్రన్ మాస్టర్స్'టైటిల్‌తో ఓ డాక్యుమెంటరీ తెరకెక్కించిన సంగతి తెలిసిందే. రాఘవ్ ఖన్నా దీనిని రూపొందించారు. ప్రస్తుతం నెట్‌ఫ్లిక్స్‌లో స్ట్రీమింగ్ అవుతోంది. ఇందులో రాజమౌళి వ్యక్తిగత జీవితాన్ని, సినిమాల రూపకల్పన వెనుక జరిగిన మేకింగ్ విషయాలను చూపించారు. రాజమౌళితోపాటు వారి ఫ్యామిలీ మెంబర్స్, హీరోలైన ప్రభాస్, ఎన్టీఆర్, రామ్ చరణ్, రానాలతో జక్కన్నతో వర్క్ ఎక్స్ పీరియన్స్‌ను చూపించారు. 'మగధీర' గురించి రామ్ చరణ్, తన స్టూడెంట్ నెం.1, సింహాద్రి గురించి ఎన్టీఆర్ ఆసక్తికరమైన సంగతులు చెప్పుకొచ్చారు. సినిమాల పరంగా రాజమౌళి ఫ్యామిలీ బ్యాగ్రౌండ్.. దర్శకుడిగా అతని కెరీర్ ఎలా ప్రారంభమైందనేది మొదలు సినిమాలకు ఏ ఫిల్మ్ బై ఎస్. ఎస్. రాజమౌళి అనే ట్యాగ్‌లైన్ పెట్టే స్థాయి వరకు ఎలా ఎదిగారనే విషయాలను రాజమౌళి చెప్పుకొచ్చారు. అలానే రాజమౌళి తనను ప్రపంచ స్థాయి గుర్తింపు తెచ్చిన 'బాహుబలి' సినిమా, అందులోని పాత్రల గురించి మాట్లాడారు. ఈ సినిమా రిలీజ్ రోజు ఎ÷-లాప్ టాక్ రావడం, కట్టప్ప క్యారెక్టర్‌ను తక్కువగా చూపించడం వంటి విషయాలపై తన అభిప్రాయాలను వ్యక్తం చేశారు. అన్నింటిని మించి 'సింహాద్రి' సినిమా చూసి చిరంజీవి రాజమౌళి దర్శకత్వ ప్రతిభకు థ్రిల్ అయ్యారని రామ్ చరణ్ చెప్పటం హాట్ టాపిక్ అయింది. అలాగే రాజమౌళితో వర్క్ చూశాక ఆయన సినిమాలో చేసేందుకు ఎంత పెద్ద హాలీవుడ్ నటుడైనా కాదనలేరని.. అంత గౌరవం రాజమౌళి పొందారని జేమ్స్ కెమెరూన్ కామెంట్స్ చేశారు. జో రుస్సో మాట్లాడుతూ 'ఆర్ఆర్ఆర్' సినిమాను చూసి సినీ ప్రపంచం విస్తుపోయిందని, దర్శకుడిగా రాజమౌళి పొటెన్షియల్ ప్రపంచవ్యాప్తంగా తెలిసిందన్నారు. హాలీవుడ్ నిర్మాతలు రాజమౌళితో సినిమాలు చేసేందుకు ముందుకొచ్చారాని, కానీ రాజమౌళి హాలీవుడ్‌కు వస్తారా? లేక ఇలానే తన వర్క్‌ను కంటిన్యూ చేస్తారా అనేది ఆయన ఇష్టమని రూసో అన్నారు.



## సూర్య కంగువాతో పోటీపడలేరు: నిర్మాత

శివ దర్శకత్వంలో సూర్య ప్రధాన పాత్రలో తెరకెక్కుతోన్న చిత్రం 'కంగువా' రెండు భాగాలుగా ఇది రానుంది. ఫాంటసీ యాక్షన్ ఫిల్మ్‌గా రూపుదిద్దుకుంటున్న ఈ సినిమా కోసం సినీ ప్రియులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. తాజాగా ఈ చిత్ర నిర్మాత ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ.. సినిమాపై అంచనాలను పెంచారు.అక్టోబర్ 10న ఈ చిత్రం విడుదల కానున్న విషయం తెలిసిందే. ఇదే తేదీన మరికొన్ని చిత్రాలు ప్రేక్షకుల ముందుకు రానున్నాయి. ఈ పోటీపై నిర్మాత కేఈ జ్ఞానవేల్ మాట్లాడుతూ.. 'కంగువ' కంటెంట్ గురించి తెలియదు కాబట్టి.. దీని మొదటి భాగం వచ్చే తేదీకి మరికొన్ని సినిమాలు విడుదలయ్యే అవకాశం ఉంది. కానీ, 'కంగువ2'తో మాత్రం ఎవ్వరూ పోటీకి రాలేరు. ఈ విషయాన్ని నమ్మకంతో చెబుతున్నాను. సినిమా కంటెంట్ అంత బలమైనది' అని చెప్పారు. ప్రస్తుతం ఈ వ్యాఖ్యలు వైరల్‌గా మారాయి. గతంలోనూ నిర్మాత సినిమా ఫలితంపై ఇలాంటి వ్యాఖ్యలే చేశారు. రూ.1000 కోట్లు సాధించడమే లక్ష్యమన్నారు. సీక్వెల్‌కు కథ సిద్ధంగా ఉందన్నారు. పార్ట్ 1 విజయం ఆధారంగా సీక్వెల్ ఎ÷-లాన్ చేయనున్నట్లు తెలిపారు. ఈ సినిమా సూర్యని మరో స్థాయికి తీసుకెళు ్తుందని నమ్ముతున్నట్లు చెప్పారు. యా క్ష న్ తో పా ట ు ఎమోషన్స్‌కు ఇందులో అధిక ప్రాధాన్యం ఉందన్నారు.





## సోషల్ మీడియా ట్రోల్స్ పట్టించుకోను


### మనసులో మాట చెప్పిన బ్యూటీ జాన్వీ

తనపై ప్రముఖ సోషల్ మీడియా వెబ్‌సైట్ రెడిట్‌లో వచ్చే ట్రోల్స్ గురించి తన సోదరి చెప్పేవరకు తెలియదని బాలీవుడ్ బ్యూటీ జాన్వీ కపూర్ అన్నారు. తాజా చిత్రం 'ఉలఝ్' ప్రమోషన్‌లో భాగంగా ఇచ్చిన ఇంటర్వ్యూలో వీటిపై స్పందించారు. 'నాకు సోషల్ మీడియా అంటే భయం. దానికి దూరంగా ఉ ంటాను. 'రెడిట్‌లో చాలా మంది నిన్ను ట్రోల్ చేస్తున్నారు అక్క' అని ఖుషీ చెప్పే వరకు నాకు తెలియదు. వాటిని చూశాక ఎలా స్పందించాలో అర్థంకాలేదు. అందులో దారుణమైన ట్రోల్స్ కూడా ఉన్నాయి. వాటిని నేను పట్టించుకోను' అని చెప్పారు.గతంలోనూ జాన్వీ ఆన్‌లైన్ వేదికగా స్టార్ కిడ్స్ ఎదుర్కొంటున్న విమర్శలపై పలుసార్లు ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. 'సామాజిక మాధ్యమాల్లో వచ్చే విమర్శలను సీరియస్‌గా తీసుకోవాల్సిన అవసరం లేదు. ఎందుకంటే, సోషల్‌మీడియా కల్చర్ అది. నువ్వు పబ్లిక్ ఫిగర్ అయినా, కాకపోయినా ఇలాంటివి నిరంతరం జరుగుతూనే ఉంటాయి. ఆ కామెంట్స్‌కు ప్రాధాన్యం ఇవ్వాల్సిన అవసరం లేదు. ఒక విషయంలో ఈరోజు పొగిడిన వాళ్లే.. రేపు తిడతారు. మనకు తెలియని వాళ్లు ఏదో అన్నారని ఇంట్లో కూర్చొని ఏడవడం ఎందుకు' అని అన్నారు. ప్రస్తుతం ఈ బ్యూటీ 'ఉలఝ్' ప్రమోషన్‌లో బిజీగా ఉన్నారు. జాతీయ అవార్డు గ్రహీత సుధాంశు సరియా తెరకెక్కించారు. జాన్వీ ఇందులో ఇండియన్ ఫారిన్ సర్వీస్ అధికారిణిగా కనిపించనుంది. ఈ పొలిటికల్ థ్రిల్లర్‌లో గుల్షన్ దేవయ్య, రాజేశ్ థైలాంగ్ ముఖ్య పాత్రలు పోషించారు.






## రెండో వన్డేలో కీలక మార్పు..



భారత్-శ్రీలంక మధ్య జరిగిన తొలి వన్డే మ్యాచ్ ఉత్కంఠగా సాగింది. శ్రీలంక భారత్‌కు 231 పరుగుల లక్ష్యాన్ని అందించింది. అయితే టీమిండియా బ్యాట్స్‌మెన్స్ పేలవమైన బ్యాటింగ్ కారణంగా మ్యాచ్ టై అయింది. శ్రీలంక కెప్టెన్ చరిత్ అసలంక వరుస బంతుల్లో చివరి రెండు వికెట్లు పడగొట్టి 13 బంతుల్లో 230 పరుగులకే టీమ్ ఇండియాను కట్టడి చేశాడు. ఈ మ్యాచ్ తర్వాత భారత జట్టుపై అనేక ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ఈ మ్యాచ్‌లో టీమిండియా అవకాశాలను చేజార్చుకున్న తీరు చూస్తుంటే రెండో మ్యాచ్‌లో కొంత మంది ఆటగాళ్లు తప్పుకోవడం ఖాయమని తెలుస్తోంది. అదే సమయంలో, రెండవ వన్డే మ్యాచ్‌కు భారత జట్టులోకి ఒక ప్రత్యేక ఆటగాడు ప్రవేశించవచ్చని సోషల్ మీడియాలో వినిపిస్తున్నాయి. శ్రీలంకతో జరిగే రెండో వన్డేలో భారత జట్టులో రియాన్ పరాగ్‌కు అవకాశం కల్పించవచ్చు. వాషింగ్టన్ సుందర్‌ను తొలగించడం ద్వారా రియాన్ పరాగ్‌కు ప్లేయింగ్ ఎలెవన్‌లో చోటు కల్పించవచ్చు. శ్రీలంకతో జరిగిన తొలి వన్డేలో వాషింగ్టన్ సుందర్ అంతగా ఆకట్టుకోలేకపోయాడు. బౌలింగ్‌లో అతను కేవలం 1 వికెట్ మాత్రమే తీయగలిగాడు. 9 ఓవర్లలో 1 మెయిడిన్ ఓవర్ వేసి 46 పరుగులిచ్చి 1 వికెట్ తీశాడు. ఆ తర్వాత బ్యాటింగ్‌లో కూడా 5 పరుగులు మాత్రమే చేయగలిగాడు. అతను అవసరమైన సమయంలో జట్టుకు సహకరించలేకపోయాడు. ఈ కారణంగా అతను బెంచ్‌కే పరిమితం కావొచ్చు. రెండో వన్డేలో వాషింగ్టన్ సుందర్ స్థానంలో రియాన్ పరాగ్ ఆడొచ్చు. రియాన్ పరాగ్ బ్యాటింగ్, బౌలింగ్ రెండింటిలోనూ సమర్థుడు కావడమే దీనికి కారణం. శ్రీలంకతో జరిగిన మూడో టీ20 మ్యాచ్‌లో అతను అద్భుతమైన స్పిన్ బౌలింగ్‌తో ఆకట్టుకున్నాడు. బౌలింగ్‌లో కూడా అతనికి చాలా సత్తా ఉందని ఇది తెలియజేస్తుంది. అంతే కాకుండా వేగంగా బ్యాటింగ్ చేయడంలో కూడా నిష్ణాతుడు. ఈ కారణంగా రియాన్ పరాగ్ సరైన ఎంపికని తెలుస్తోంది. తొలి వన్డే మ్యాచ్ టై అయిన తీరు టీమ్‌ఇండియాను బాగా దెబ్బతీస్తోంది. ఈ మ్యాచ్‌లో భారత్ సులువుగా విజయం సాధించగలిగినా చివరి క్షణాల్లో అవకాశాన్ని చేజార్చుకుంది.

### ఫైనల్‌లో మను భాకర్

## ఓటమి..



పారిస్ ఒలింపిక్స్‌లో భారత్ మరో పతకాన్ని కోల్పోయింది. భారత స్టార్ షూటర్ మను భాకర్ మరో పతకం తృటిలో చేజారింది. మహిళల 25 మీటర్ల పిస్టల్ ఈవెంట్‌లో నాలుగో స్థానంలో నిలవడంతో.. ఓటమి పాలయ్యారు. హోరా హోరీగా సాగిన పోరులో అద్భుతంగా రాణించిన మను.. 4వ స్థానంలో నిలవడంతో పోటీ నుంచి ఎలిమినేట్ అయింది. టాప్-3 లో ఉంటే పతకం వచ్చేది. ఈ పోటీలో మొత్తం 10 సిరీస్ షాట్లు కాల్చాల్సి ఉంది. ఒక సిరీస్‌లో మొత్తం ఐదు షాట్లు ఉ న్నాయి. మూడు సిరీస్‌ల తర్వాత ఎలిమినేషన్ రౌండ్ ప్రారంభమైంది. కాగా.. ఒలింపిక్స్‌లో ఆమె ఇప్పటికే రెండు కాంస్య పతకాలు సాధించిన విషయం తెలిసిందే.. హంగేరీకి చెందిన నాల్గవ ర్యాంక్ వెరోనికా మేజర్, మను భాకర్ మధ్య పోటీ జరిగింది. ఈ సిరీస్‌లో మను మూడు షాట్లను మిస్ చేయగా, వెరోనికా రెండు షాట్లను మిస్ చేసి మూడు షాట్లతో లక్ష్యాన్ని ఛేధించి మను కంటే ముందుంది. ఈ విధంగా మను పతకాన్ని కోల్పోయింది. దీంతో.. వెరోనికా కాంస్యం కైవసం చేసుకుంది. దక్షిణ కొరియాకు చెందిన జిన్ యాంగ్ స్వర్ణ పతకాన్ని, ఫ్రాన్స్‌కు చెందిన కెమిల్లె రజత పతకాన్ని గెలుచుకున్నారు. అయితే.. 10 సిరీస్‌ల తర్వాత ఇద్దరి స్కోరు 37-37గా ఉంది. ఆ తర్వాత ఇద్దరి మధ్య షూటౌట్ జరిగింది. అందులో జిన్ టార్గెట్‌పై నాలుగు షాట్లు కొట్టగా, కెమిల్ ఒకే ఒక్క షాట్ లక్ష్యాన్ని ఛేధించింది.

## అర్షదీప్ సింగ్‌పై క్రికెట్ అభిమానులు మండిపడ్డారు



231 పరుగుల టార్గెట్.. అప్పటికే రోహిత్ శర్మ సూపర్ బ్యాటింగ్‌తో లంక బౌలర్లను కుమ్మేశాడు. టీ20 స్టైల్లో బ్యాటింగ్ చేస్తూ 30 ప్లస్ బంతుల్లోనే హాఫ్ సెంచరీ పూర్తి చేసుకున్నాడు. గిల్‌తో కలిసి తొలి వికెట్‌కు 75 పరుగులు జోడించి మంచి శుభారంభం అందించాడు.. టీమ్‌లో విరాట్ కోహ్లీ, శ్రేయస్ అయ్యర్, కేఎల్ రాహుల్ వంటి




హేమాహేమి బ్యాటర్లంతా ఉన్నారు.. అయినా కూడా టీమిండియా మ్యాచ్ గెలవలేకపోయింది. శ్రీలంక ఎంత కొట్టిందో.. సరిగ్గా 230 పరుగులు చేసి మ్యాచ్ టై చేసుకుంది. మొత్తానికి మ్యాచ్ అయిపోయాక.. చాలా మంది క్రికెట్ అభిమానులు అర్షదీప్ సింగ్‌పై పడ్డారు. గెలిచే మ్యాచ్ టై అయ్యేందుకు అతనే కారణమంటూ సోషల్ మీడియాలో ట్రోలింగ్ చేస్తున్నారు. 14 బంతుల్లో 1 రన్ కావాల్సిన సమయంలో చేతిలో ఒక్కటే వికెట్ ఉన్నప్పుడు.. అర్షదీప్ సింగ్ అలాంటి అగ్రెసివ్ షాట్‌కు ప్రయత్నించాల్సింది కాదు. కానీ, అతనో టెయిలెండర్ అనే విషయాన్ని గుర్తుంచుకోవాలి. లోయర్ ఆర్డర్ బ్యాటింగ్ చేసేందుకు తీసుకున్న శివమ్ దూబే అవుట్ అయిన సమయంలో కూడా టీమిండియా విజయానికి ఒక్క పరుగు మాత్రమే కావాలి. ఆ సమయంలో అతను అవుట్ అయ్యాడు. కానీ, అతను బ్యాటర్. విజయానికి ఒక రన్ కావాల్సిన సమయంలో ఒక బ్యాటర్ అవుట్ అవ్వడానికి, ఒక బౌలర్ అవ్వడానికి తేడా ఉంటుంది. అర్షదీప్ సింగ్ ఒక బౌలర్‌గా తన పని తాను బాగానే చేశాడు. కానీ, ఇక్కడ విఫలమైంది టీమిండియా బ్యాటర్లే. అందులోనూ ముఖ్యంగా శివమ్ దూబేను తప్పుబట్టాలని క్రికెట్ నిపుణులు అంటున్నారు. చివర్లో వికెట్లు పడుతున్నా.. టెయిలెండర్లతో కలిసి దూబే చివరి వరకు బాగానే నెట్టుకొచ్చాడు. లాస్ట్‌లో ఏదో తేడా కొడుతుంది అన్న సమయంలో.. సిక్స్, ఫోర్‌తో మ్యాచ్‌ను కూడా టై చేశాడు. కానీ, గెలవాలంటే ఒక రన్ కావాలి, నేను అవుట్ అయితే సరిగ్గా బ్యాటింగ్ రాని ఓ బౌలర్ క్రీజ్‌లోకి వస్తాడు. కాబట్టి నేను మ్యాచ్‌ను పూర్తి చేయాలని దూబే ఆలోచించి ఉంటే.. జాగ్రత్తగా ఆడి మ్యాచ్‌ను ఫినిష్ చేసేవాడు. కానీ, అతను అలా చేయకుండా వికెట్ ఇచ్చేశాడు. మరో ఎండ్‌లో సిరాజ్ కూడా అద్భుతంగా బ్యాటింగ్ చేశాడు. వికెట్ల వేటలో ఉన్న హసరంగా, అసలంకాలను సమర్థవంగా ఎదుర్కొన్నాడు.

## బీసీసీఐ కండీషన్‌కు మహమ్మద్ షమీ అంగీకారం

జాతీయ జట్టులోకి రావాలంటే.. ఎవరైనా సరే దేశవాళీ క్రికెట్‌లో ఆడాలి. ఇది బీసీసీఐ పెట్టిన షరతు. దీనిని పాటించకపోవడంతోనే యువ క్రికెటర్ ఇషాన్ కిషన్ ఇబ్బందులు ఎదుర్కొన్నాడు. ఏకంగా సెంట్రల్ కాంట్రాక్ట్‌ను కోల్పోవాల్సి వచ్చింది. ఈ కండీషన్‌ను పాటించేందుకు భారత సీనియర్ పేసర్ మహమ్మద్ షమీ (%హ్మ్రుఎఅ%) సిద్ధమయ్యాడు. గత వరల్డ్ కప్ తర్వాత మోకాలికి శస్త్రచికిత్స చేయించుకున్నాడు. దాదాపు ఆరు నెలల విరామం తర్వాత మళ్లీ మైదానంలోకి దిగనున్నాడు. పశ్చిమ్ బెంగాల్ తరఫున ఆడేందుకు సిద్ధమని ఇప్పటికే ప్రకటించాడు. ఇప్పటివరకు జాతీయ క్రికెట్ అకాడమీలో ఉంటూ బౌలింగ్ ప్రాక్టీస్ చేసిన షమీ.. తన ఫిట్‌నెస్‌ను నిరూపించుకొనేందుకు డొమిస్టిక్ క్రికెట్‌ను వేదికగా చేసుకోవాలని భావించాడు. సెప్టెంబర్‌లో బంగ్లాదేశ్‌తో టెస్టు సిరీస్ నాటికి సిద్ధం కావాలని చూస్తున్నాడు. నవంబర్-డిసెంబర్‌లో ఆసీస్‌తో ఐదు టెస్టుల సిరీస్ జరగనుంది. "నేను ఎప్పుడు జాతీయజట్టులోకి వస్తానో చెప్పడం కష్టమే. దానికోసం తీవ్రంగా సాధన చేశా. భారత జెర్సీని ధరించే ముందు బెంగాల్ తరఫున మైదానంలోకి దిగుతా. పూర్తిస్థాయిలో సన్నద్ధమయ్యేందుకు కనీసం మూడు మ్యాచ్‌లు ఆడేందుకు ప్రయత్నిస్తా. గత వన్డే ప్రపంచకప్ సమయంలో అయిన గాయం ఇంత తీవ్ర స్థాయికి వెళ్తుందని అస్సలు ఊహించలేదు. వన్డే కప్ ముగిసిన తర్వాత.. ఐపీఎల్ ఉంటుంది. అందులో ఆడితే టీ20 ప్రపంచకప్ కోసం రెడీ అవ్వొచ్చని భావించా. కానీ, గాయం పరిస్థితి శస్త్రచికిత్స వరకు వెళ్లింది. ముందుగానే పసిగట్టడంలో నేను విఫలమయ్యా. శస్త్రచికిత్స తర్వాత కూడా వైద్యులు గాయం నయం కావడానికి చాలా సమయం పడుతుందని చెప్పారు" అని షమీ వెల్లడించాడు.




## ఒలింపిక్స్‌లో లవ్ ప్రపోజల్

పారిస్ ఒలింపిక్స్ లో అద్భుతమైన దృశ్యం ఆవిష్కృతమైంది. శుక్రవారం జరిగిన పారిస్ ఒలింపిక్స్‌లో చైనా బ్యాడ్మింటన్ క్రీడాకారిణి హువాంగ్ యా కియోంగ్ స్వర్ణ పతకాన్ని కైవసం చేసుకుంది. అయితే, తన ఆనందం దానికే పరిమితం కాలేదు. స్వర్ణం గెలిచిన వెంటనే తోటి ఆటగాడు ఆమెకు ప్రపోజ్ చేశాడు. డబుల్స్ ప్లేయర్ యుచెన్ మెకాళ్లపై కూర్చుని ఉంగరంతో ఆమెకు లవ్ ప్రపోజ్ చేశాడు. దీంతో.. హువాంగ్ ఆశ్చర్యం, ఆనందంతో ఓకే చెప్పింది. పారిస్ ఒలింపిక్స్‌లో లవ్ ప్రపోజల్ ఇదే తొలిసారి. కాగా.. ఈ క్యూట్ వీడియో ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. హువాంగ్, జెంగ్ సి వీతో కలిసి మిక్స్‌డ్ డబుల్స్ ఈవెంట్‌లో 21-8 21-11తో దక్షిణ కొరియాకు చెందిన కిమ్ వాన్ హో.. జియోంగ్ నా యున్‌లను ఓడించి స్వర్ణ పతకాన్ని గెలుచుకుంది.

PRINTED AND PUBLISHED OWNED BY MOGAL IRSHAD BAIG,ON BEHALF OF IRS PUBLICATIONS.13-2-819-2 RAMBOW RESIDENCE,RTC BUS STAND ROAD. SRINIVASA NAGAR ANANTAPUR,ANDHRA PRADESH-515001. GSTIN:37AAJF15233N1ZY.TEL:7672042522.VIJ ADDRESS:SHEETAL APARTMENT,TF2 DR NO:39-2-15/IE VIJAYAWADA-10.CHIEF EDITOR MD. SHAFEE AHAMED, MOB NO:9948461699.-EDITOR-M.IRSHAD BAIG.CELL: 918500425222 (FOUNDER- N.ARIF ALI).

# చంద్రగిరిలో మానవ హక్కులను కాపాడండి

**-రాజకీయ కక్షలతో భౌతిక దాడులకు తెగపడుతున్నారు**

**-హక్కులకు భంగం కలిగిస్తూ ఆస్తులను ధ్వంసం చేస్తున్నారు**

**-జాతీయ మానవహక్కుల కమిషన్ ఛైర్మన్ కు చెవిరెడ్డి ఫిర్యాదు**



**తిరుపతి సూర్య వాస్తవం ప్రతినిధి :** రాష్ట్రంలో ప్రభుత్వం మారడంతో కొత్త ప్రభుత్వం వచ్చాక చంద్రగిరిలో మానవ హక్కులకు భంగం కలిగిస్తూ రాజకీయ కక్షలతో భౌతిక దాడులకు తెగపడుతున్నారు. ప్రతపక్ష పార్టీలకు చెందిన నాయకుల ఇళ్లు, వ్యాపార సంస్థలపై దాడులకు తెగబడుతున్నారు.. అధికార పార్టీ ఆగడాలకు కొంత మంది ప్రభుత్వ అధికారులు కూడా సహకారం అందిస్తుండటంతో పరిస్థితి దారుణంగా ఉంది.. దయచేసి చంద్రగిరి నియోజక వర్గంలో మానవ హక్కులకు భంగం కలుగకుండా కాపాడండి" అంటూ మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి జాతీయ మానవ హక్కుల కమిషన్ ఛైర్ పర్సన్ విజయ భారతి సయానీకి విన్నవించారు. తిరుమల శ్రీవారి దర్శనార్థం వచ్చిన ఆమెను శనివారం పద్మావతీ అతిథి గృహంలో మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి కలిశారు. గత రెండు నెలలుగా చంద్రగిరి నియోజక వర్గంలో అధికార టీడీపీ నేతలు చేసిన దౌర్జన్యాలు, విధ్వంసాలను ఆమెకు విసదీకరించారు. అధికార బలంతో ప్రత్యర్థి పార్టీల హక్కులకు భంగం కలిగించే విధంగా కక్షసాధింపు చర్యలకు పాల్పడుతున్నారని ఫిర్యాదు చేశారు. పలు గ్రామాల్లో ప్రభుత్వ ఆస్తులను ధ్వంసం చేశారని, అందులో కొంత మంది ప్రభుత్వ అధికారుల పాత్ర కూడా ఉందన్నారు. ప్రజల ప్రాథమిక హక్కులను హరించడమే కాకుండా వారి ఇళ్లపై దాడులు చేసి ధ్వంసం చేసి భయానక వాతావరణాన్ని కల్పిస్తున్నారని విన్నవించారు. మానవ హక్కులకు భంగం కలుగుతున్న తీరును తెలుసుకునేందుకు ఎన్ హెచ్ఆర్ సీ కమిటీ సభ్యులను చంద్రగిరికి పంపించాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం పౌర హక్కులకు భంగం కలిగించిన కొన్ని సాక్ష్యాధారాలతో పాటు ఓ వినతి పత్రాన్ని అందించారు. దీనిపై స్పందించిన ఛైర్ పర్సన్ విజయ భారతి సయానీ గత 60 రోజులలో చంద్రగిరి నియోజకవర్గ వ్యాప్తంగా జరిగిన సంఘటనలపై విచారణకు ఆదేశించి పౌర హక్కులకు భంగం కలిగించిన వారిపై తప్పకుండా చర్యలు తీసుకుంటామన్నారు. బాధితులతో పాటు సంబంధిత ప్రభుత్వ అధికారులను కూడా విచారణ చేస్తామని, ఇందుకోసం ప్రత్యేకంగా హెచ్ఆర్ సీ కమిటీని త్వరలో చంద్రగిరికి పంపుతామని ఆమె చెవిరెడ్డికి హామీ ఇచ్చారు.

## కమీషనర్ బంగ్లా త్వరగా పూర్తి చేపట్టండి



**తిరుపతి సూర్య వాస్తవం ప్రతినిధి :** నగరపాలక సంస్థ కమిషనర్ బంగ్లాను త్వరగా పూర్తిచేసి అందుబాటులోకి తీసుకురావాలని మేయర్ డాక్టర్ శిరీష అధికారులను ఆదేశించారు. శనివారం కమిషనర్ బంగ్లా నిర్మాణ పనులను మేయర్ పరిశీలించారు. కమిషన్ బంగ్లా నిర్మాణ పనులను త్వరగా పూర్తిచేసి, చుట్టూ కాంపౌండ్ వాల్లను నిర్మాణం చేపట్టి అనుకున్న సమయానికి అందుబాటులోకి తీసుకురావాలని కాంట్రాక్టర్లను ఆదేశించారు. మేయర్ వెంట నగరపాలక సంస్థ అసిస్టెంట్ ఇంజనీర్ తేజస్విని, కాంట్రాక్టర్లు వున్నారు.

## శ్రీమాతమ్మ తల్లి జాతరలో ఎమ్మెల్యే అరవ శ్రీధర్



**రైల్వే కోడూరు సూర్య వాస్తవం:** పుల్లంపేట మండలంలో కొండంపల్లి శ్రీ మాతమ్మ తల్లి తిరుణాల మహోత్సవానికి విచ్చేసిన ఇంచార్జి ముక్కా రూపానంద రెడ్డి, ఎమ్మెల్యే అరవ శ్రీధర్ లు హాజరయ్యారు. అమ్మవారి ఆశీస్సులు తీసుకున్న రైల్వే కోడూరు నియోజకవర్గ టిడిపి పార్టీ ఇంచార్జి ముక్కారూపానంద రెడ్డి , శాసనసభ్యులు అరవ శ్రీధర్ అనంతరం ఆలయ కమిటీ వారు గ్రామ ప్రజలు ముక్కా రూపానంద రెడ్డికి, ఎమ్మెల్యే అరవ శ్రీధర్ ని సన్మానించి ,తీర్థ ప్రసాదాల అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎన్డీఏ కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు భారీగా పాల్గొన్నారు.

## ఎర్రచందనం స్మగ్లర్లు అరెస్ట్



**కడప బ్యూరో సూర్య వాస్తవం:** కడప జిల్లాకు చెందిన ఇద్దరు స్మగ్లర్లు ఎర్రచందనం తీసుకెళ్ళుతూ బెంగళూరు–హైదరాబాదు నేషనల్ హైవే దామాజిపల్లి వద్ద పట్టుబడ్డారని టాస్క్ ఫోర్స్ అధికారులు తెలిపారు. ప్రొద్దుటూరు మండలం బి.ఎస్. కాలనీకి చెందిన షేక్ హుస్సేన్ వల్లి, తొండూరు మండలం మల్లెల గ్రామానికి చెందిన కాసెట్టి మల్లికార్జునను అరెస్టు చేసినట్లు తెలిపారు. వారి వద్ద నుంచి 84 దుంగలు, ఇన్నోవా కారు, లగేజ్ వాహనం స్వాధీనం చేసుకున్నామన్నారు.

## రుయాలో కొనసాగుతున్న తల్లిపాల వారోత్సవాలు


**తిరుపతి సూర్య వాస్తవం ప్రతినిధి :** మహిళా శిశు సంక్షేమ శాఖ ఆదేశాల మేరకు రుయా ఆస్పత్రిలో కొనసాగుతున్న తల్లిపాలు వారోత్సవాలను శనివారం రుయా చిన్నపిల్లల విభాగంలో విభాగాధిపతి డాక్టర్ మనోహర్ పర్యవేక్షణలో మోడల్ ఆఫీసర్ డాక్టర్ పద్మజారాణి,అసిస్టెంట్ ప్రొఫెసర్,నోడల్ ఆఫీసర్ డాక్టర్ ప్రసాద్ రెడ్డి, ఎస్ఎన్సియు 1, ఎస్ఎన్సియు 2 టీంల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ మనోహర్ మాట్లాడుతూ మూడవరోజు తల్లిపాల విశిష్టతను తెలుపుతూ తల్లులకు పాటలు, నాటకాల ద్వారా అవగాహన కల్పించడం జరిగిందన్నారు. తల్లిపాల వల్ల పోషకాహార ప్రయోజనాలు ఎన్నో ఉంటాయని అందులో శిశువులకు ప్రోటీన్లు, కొవ్వులు, కార్బోహైడ్రేట్లు, విటమిన్లు, ఖనిజాల మిశ్రమం, రోగనిరోధక వ్యవస్థ అభివృద్ధిని పెంచడం మొదలగు ఎన్నో ప్రయోజనాలను కలిగి ఉంటుందన్నారు. కార్యక్రమంలో పద్మావతి కాలేజ్ ఆఫ్ నర్సింగ్,స్విమ్స్ కాలేజ్ ఆఫ్ నర్సింగ్, పీడియాట్రిక్స్ విభాగం, ఎస్వీ వైద్య కళాశాల వైద్యులు, వైద్య విద్యార్థులు, సిబ్బంది, పిఆర్ఓ వీరకిరణ్ పాల్గొన్నారు.

## హెల్త్ ఎంప్లాయిస్ సర్వసభ్య సమావేశం



**తిరుపతి సూర్య వాస్తవం ప్రతినిధి :** తెలుగునాడు మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ వైద్య ఆరోగ్య శాఖ ఉద్యోగుల అసోసియేషన్ సర్వసభ్య సమావేశాన్ని విజయవంతం చేయాలని ఆ యూనియన్ కన్వీనర్ లోకేష్ బాబు పిలుపునిచ్చారు. ఆదివారం క్రైమ్ పోలీస్ స్టేషన్ ఎదురుగా ఉన్న పద్మావతి మహిళా మండలి సమావేశ మందిరంలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశానికి ఆశ, సిహెచ్ఓ లు హాజరై సమస్యలపై చర్చించడం జరుగుతుందన్నారు. జీతాలు, ఆర్థికపరమైన జీవో 143, రీ డెవలప్మెంట్, జీఎన్ఎం ట్రైనింగ్ కి వెళ్లిన ఏఎన్ఎంల, కాంట్రాక్ట్ ఏఎన్ఎంల అంశం, ఎంఎల్ హెచ్ పి,సిహెచ్ఓ, ల్యాబ్ టెక్నీషియన్లు, ఫార్మసిస్టులు, స్టాఫ్ నర్సస్, ఎఫ్ఎన్ఓ, ఎమ్ఎన్ఓ డిపార్ట్మెంట్ కు సంబంధించిన విషయాలపై మాట్లాడడం జరుగుతుందన్నారు. ఈ సమావేశానికి స్థానిక ప్రజాప్రతినిధులు, రాష్ట్ర అధ్యక్షులు నాగరాజు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీనివాసచార్యులు, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ భానుమూర్తి హాజరుకానున్నట్లు పేర్కొన్నారు. కావున వైద్య ఆరోగ్య శాఖలో పనిచేస్తున్న ప్రతి ఒక్కరు తప్పక హాజరై ఈ సమావేశాన్ని విజయవంతం చేయాలని కోరారు.

## టిడిపిలో చేరిన మరో ముగ్గురు మున్సిపల్ కౌన్సిలర్లు



**ప్రొద్దుటూరు, (సూర్య వాస్తవం):** ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి సమక్షంలో శనివారం 16వ వార్డు కౌన్సిలర్ మోపూరి రేవతి, నాయకులు, అనుచరులు, 21వ వార్డు కౌన్సిలర్ కొవ్వూరు స్వాతి రెడ్డి, ఆమె భర్త, నాయకులు కొవ్వూరు కృష్ణ చైతన్యా రెడ్డి, వారి అనుచరులు, 36 వ వార్డు కౌన్సిలర్ అలవలపాటి అరుణ దేవి, ఆమె భర్త, పలువురు అనుచరులతో కలిసి తెలుగుదేశం పార్టీలో చేరారు. టిడిపి లో చేరిన కౌన్సిలర్లను, నాయకులను ఎమ్మెల్యే వరదరాజులరెడ్డి పార్టీ కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కౌన్సిలర్ల రాకతో మున్సిపాలిటీలో టిడిపి బలోపేతమవుతున్నదని ఆశాభావం వ్యక్తం చేశారు. శుక్రవారం నలుగురు, శనివారం ముగ్గురు కౌన్సిలర్లు పార్టీలో చేరడంతో పాటూ ఎన్నికలకు ముందు 5 మంది కౌన్సిలర్లు టిడిపిలో చేరారని, దీంతో మున్సిపాలిటీలో టిడిపి బలం పెరిగిందని, కౌన్సిల్ లో ప్రొద్దుటూరు అభివృద్ధికి మరింతగా కృషి చేస్తామని వివరించారు. ఈ కార్యక్రమంలో తెదేపా రాష్ట్ర కార్యదర్శి నంద్యాల కొండారెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ ముక్తియార్, పట్టణ అధ్యక్షుడు ఇవి సుధాకర్ రెడ్డి, నాయకులు బసిరెడ్డి రాజేశ్వరరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.






# అవయవదానం అవగాహనతో మరో ప్రాణరక్షణ

**తిరుపతి సూర్య వాస్తవం ప్రతినిధి:** అవయవ దానం పట్ల ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండడంతో పాటు అవయవ దానం చేయడంతో మరో ప్రాణాన్ని కాపాడవచ్చని స్విమ్స్ ఉపకులపతి డా? ఆర్.వి.కుమార్ తెలిపారు. ఈ మేరకు శనివారం ప్రపంచం అవయవ దానం దినోత్సవం పురస్కరించుకొని అవయవ దానం అవగాహన ర్యాలీ చేపట్టారు. ఈ ర్యాలీ పద్మావతి హాస్పిటల్ నుంచి వాల్మీకి సర్కిల్ వరకు కొనసాగింది. ఈ సందర్భంగా అవయవ దానంపై కరపత్రాలను పంపిణీ చేస్తూ దాని ఆవశ్యకతపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్విమ్స్ లో స్వచ్ఛందంగా అవయవదానం చేసే వారి కోసం మొట్ట మొదటిసాం ఆన్ లైన్ రిజిస్ట్రేషన్ ద్వారా ఎన్రోల్మెట్ చేసుకొనే పద్ధతిని ప్రవేశపెడుతున్నానని, అవయవదానం అనేది ఒక వ్యక్తి వారి సమ్మతితో వారి అవయూలను చట్టబద్ధంగా తొలగించి మరొక వ్యక్తికి మార్పిడి చేయడానికి అనుమతించే ప్రక్రియ అని పేర్కొన్నారు. అవయవ మార్పిడి శస్త్ర చికిత్సలతో స్విమ్స్ స్థాయిని ఖ్యాతిని ఇనుమడింప చేస్తున్నానున్నారు. ప్రభుత్వ రంగ సంస్థలలో ఇలాంటి శస్త్ర చికిత్సలు దేశంలో ఎక్కడ జరగలేదని తొలిసారిగా స్విమ్స్ లోనే ఆవిష్కృతమైంద న్నారు. 2024 జనవరి నెలలో స్విమ్స్ నందు ట్రిపుల్ ట్రాన్స్ ప్లాంటేషన్ విజయవంతంగా నిర్వహించామని ఇలాంటి అవయవమార్పిడి చికిత్సలు భవిష్యత్తులో మరెన్నో జరుగుతాయని తెలియజేశారు. శ్రీపద్మావతి చిన్నపిల్లల హృదయాల హాస్పిటల్ డైరెక్టర్ డాక్టర్ శ్రీనాథరెడ్డి,స్విమ్స్ మెడికల్ సూపరింటెండెంట్ డా.రామ్, ఆర్ఎ.ఎం.ఓ. డా? కోటిరెడ్డి, శ్రీపద్మావతి మహిళా వైద్య కళాశాల ప్రిన్సిపల్ డా॥ఎ ఉషాకళావత్, కాలేజ్ ఆఫ్ ఫిజియోథెరఫీ ప్రిన్సిపల్ డా? కె.మాధవి, కాలేజ్ ఆఫ్ నర్సింగ్ ప్రిన్సిపల్ డా? సుధారాణి, డిప్యూటి డైరెక్టర్ ప్రభావతి, గ్యాస్ట్రో ఎంట్రాలజీ విభాగాధిపతి డా? వెంకటారామి రెడ్డి, మెడిసిన్ డాక్టర్ హరిక్రిష్ణ, పిఆర్ఓ వి.రాజశేఖర్ ఎంఎస్ డబ్ల్యూ, విభాగాధిపతులు, వైద్యులు, ఎం.బి.బి.ఎస్. ఫిజియోథెరఫి నర్సింగ్ కళాశాలల విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.



# ప్రజా సేవా తత్పరులు.. ఎంపీ కేశినేని చిన్ని

**-ఘనంగా జనదిన వేడుకలు**

**-అభిమానుల సంబరాలు**

**విజయవాడ,ప్రతినిధి సూర్యవాస్తవం :** విజయవాడ పార్లమెంట్ సభ్యులు కేశినేని శివనాథ్ చిన్ని పుట్టిన రోజు సందర్భంగా నగరంలోని అనేక చోట్ల అభిమానులు,తెలుగుదేశం కార్యకర్తలు పలు సేవా కార్యక్రమాలు నిర్వహించి.. వేడుకలను ఘనంగా జరిపారు. నైజాం గేట్ సెంటర్ వద్ద 55వ డివిజన్ టీడీపీ అధ్యక్షులు మొహమ్మద్ జాహిద్ ఆధ్వర్యంలో చిన్ని పుట్టినరోజు వేడుకల కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర తెలుగుదేశం పార్టీ నాయకులు ఖాదీమ్ - ఏ- మిల్లత్ (ప్రజాసే వకుడు ) మొహమ్మద్ ఫతాఉల్లాహ్ విచ్చేసి కేక్ కటింగ్ చేయడంతోపాటు కేశినేని చిన్ని సేవాతత్పరతను కొనియాడుతూ ప్రసం గించారు. కేశినేని చిన్ని లాంటి పార్లమెంట్ సభ్యుడు దొరకడం విజయవాడ నగర ప్రజలు చేసుకున్న అదృష్టం అని అన్నారు. పార్లమెంటు మొదటి సమావేశాల్లోనే విజయవాడకు కావల సిన నీధుల గురించి మాట్లాడి విజయవాడ ప్రజల వాణిని బలంగా వినిపించారన్నారు. రామవరపాడు ఫ్లైఓవర్ అలాగే విజయవాడ రైల్వే స్టేషన్ అభివృద్ధి గురించి బడ్జెట్లో నిధులు కేటాయించడం చిన్ని కృషి మేరకే జరిగిందని ఫతావుల్లా అన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు గారి సహాయ సహకారాలతో ఎంపీ చిన్ని ఇంకా అనేక ప్రజాహిత కార్యక్రమాలు చేపడతారని, విజయవాడ ప్రజల ఆకాంక్షకు అనుగుణంగా విజయవాడ నగరాన్ని అభివృద్ధి పథంలో నడుపుతారన్నారు. అన్ని సామాజిక వర్గాల అభివృద్ధి కోరే నాయ కుడు కేసినేని శివనాథ్ చిన్ని అని కార్యకర్తల హర్షద్వానాల మధ్య ప్రకటించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర తెలుగు మహిళ ఉపాధ్య క్షురాలు షేక్ ఆష, విజయవాడ పార్లమెంట్ మైనార్టీ సెల్ ఉపా ధ్యక్షులు మొహమ్మద్ తమీమ్ అన్సర్, మరియు 55వ డివిజన్ తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్య కర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# తల్లిదండ్రులకు యువతి అప్పగింత

**- జిల్లా ఎస్పీ సత్వర స్పందన**

**అనంతపురం క్రైం (సూర్య వాస్తవం):**అనంతపురం రెండవ పట్టణ పోలీసులు బళ్లారి కు చెందిన ముస్లిం యువతిని తల్లిదండ్రులకు అప్పగించారు. ఐఎంఎం వ్యవస్థాపక అధ్యక్షులు మహబూబ్ బాషా కథనం మేరకు బళ్లారికి చెందిన ముస్లిం యువతీ అఫ్రీన్ రెండు రోజుల క్రితం అనంతపురం నగరానికి రైలు మార్గాన వచ్చింది. అక్కడే ఉన్న ఆటో ఎక్కి ఎక్కడికి పోవాలో తెలియక ఆటో డ్రైవర్ బాబ్జాన్ ను ఇక్కడ ఏమైనా పని దొరుకుతుందా అని అడగ్గా అతడికి అనుమానం కలిగి వెంటనే ఐఎంఎం మహబూబ్ బాషాకు ఫోన్చేసి సమాచారాన్ని అందిం చాడు. తక్షణమే మెహబూబ్ భాష అనంతపురం జిల్లా ఎస్పీ కేవీ మురళీకృష్ణకు ఫోన్చేసి వివరాలు తెలపగా అందుకు జిల్లా ఎస్పి సత్వరమే స్పందించి ఆ యువతి



తల్లిదండ్రులకు అప్పగించాలని రెండవ పట్టణ సీఐ క్రాంతి కుమార్ కు ఆదేశించారు. సీఐ క్రాంతి కుమార్ తక్షణమే యువతీ తల్లిదండ్రులను పిలిపించి వారి ఆధ్వర్యంలో కౌన్సిలింగ్ ఇచ్చి యువతి తల్లిదండ్రులకు అప్పజెప్పారు మానవ దృక్పథంతో వెంటనే స్పందించిన జిల్లా ఎస్పీ మురళీకృష్ణ కు ఐఎంఎం పార్టీ తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జాకీర్, బాబ్జన్, కాజా, షంషీర్ తదితరులు పాల్గొన్నారు.

# చిరుధాన్యాల ఉత్పత్తుల మేళా ప్రారంభం

**తిరుపతి సూర్య వాస్తవం ప్రతినిధి:** రాస్ కృషి విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో ఎయిర్ బైపాస్ రోడ్డులో రాస్ ప్రధాన కార్యాలయంలో తలపెట్టిన రెండు రోజుల చిరుధాన్యాల ఉత్పత్తులు, సేంద్రీయ ఉత్పత్తుల మేళాను శనివారం ప్రారంభించారు. ఈ మేళాలలో సుమారు 25 మంది ఎంటర్ ప్రైన్యుర్లు, రైతు ఉత్పత్తిదారు సంఘాలు, రైతులు వారి వారి చిరుధాన్యాల విత్తనాలు, ఉప ఉత్పత్తులు, సేంద్రీయ విధానంలో పండించిన పండ్లు, కూరగాయాలు, ఆకు కూరలు, ఆర్గానిక్ సబ్బులు వంటి వాటిని ప్రదర్శించారు. ఈమేళాకు సందర్శకులు విచ్చేసి చిరుధాన్యాల ఉత్పత్తులు, సేంద్రీయ ఉత్పత్తులను తిలకించి కొనుగోళ్లు చేపట్టారు. ఈ మేళా ఆదివారం కూడా ఉంటుందని దీనిని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని సీనియర్ శాస్త్రవేత్త, రాస్ కృషి విజ్ఞాన కేంద్రం హెడ్ డాక్టర్ ఎస్.శ్రీనివాసులు కోరారు.



# అట్టహాసంగా టీడీపీ ఇంచార్జి బాల సుబ్రమణ్యం జన్మదిన శుభాకాంక్షలు



**రాయచోటి సూర్య వాస్తవం:** తెలుగుదేశం పార్టీ రాజంపేట ఇంచార్జి సుగవాసి బాల సుబ్రహ్మణ్యం జన్మదిన వేడుకలు వీరబల్లిలో శ్రీధర్ రెడ్డి స్వగృహంలో ఘనంగా ఏర్పాటు చేశారు. ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు, రొట్టె పంచి పెట్టారు. అభిమానుల మధ్య భారీ కేక్కోసి శ్రీధర్ రెడ్డి, తాటిగుట్ల సురేంద్రారెడ్డి,రెడ్డప్ప రెడ్డి శాలువా పూల మొక్క అందచేసి బాల సుబ్రహ్మణ్యం గారిని సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో పార్టీ కోసం అహర్నిశల కృషిచేసిన ప్రతీ కార్యకర్తకు న్యాయం చేస్తామని తెలిపారు. మండల వ్యాప్తంగా టీడీపీ శ్రేణులు భారీగా తరలివచ్చి సుబ్రమణ్యంను పూలదండలు, పుష్పగుచ్చాలు, దుశ్శాలువలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు పద్మనాభ రెడ్డి, రామ్మోహన్ రెడ్డి, నేతి ఆంజనేయులు,మండల టీడీపీ ప్రధాన కార్యదర్శి రాయ వెంకటేష్, తుమ్మల రమేష్, గుదే నాగార్జున, దుర్గం ఆంజనేయులు, నాగ సుబ్బయ్య, రాయ వెంకట రమణ,విఆర్డీఎస్ సురేంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేటు ట్రావెల్స్ బస్సు బోల్తా 13 మందికి గాయాలు




**బంగారుపాళ్యం సూర్య వాస్తవం:** బంగారు పాళ్యం మండలం మొగిలి ఘాటు వద్ద శనివారం తెల్లవారు జామున ప్రైవేట్ బస్సు బోల్తా పడి 13 మందికి స్వల్ప గాయాలు అయ్యాయి. 28 మంది ప్రయానీకు లతో బెంగళూరు నుండి నెల్లూరు వెళ్తున్న గ్రీన్ లైన్ ప్రైవేట్ బస్సు మొగలి ఘాటు వద్ద అదుపుతప్పి బోల్తా పడింది. ఈ ప్రమాదంలో గాయపడిన క్షతగాత్రులును బంగారపాళ్యం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తు న్నారు.

# ఎస్వీయూ కుంభకోణంపై విచారణ జరిపించండి

**తిరుపతి సూర్య వాస్తవం ప్రతినిధి :** ఎస్వీయూలో గత వైసిపి ఐదేళ్ల పాలనలో జరిగిన అక్రమ నియామకాల్లో అధికారులు, మధ్యవర్తులు దండుకున్న రెండు కోట్ల రూపాయల అవినీతి, అక్రమాలపై విచారణ జరిపించి చర్యలు తీసుకోవాలని బీజేవైఎం మాజీ రాష్ట్ర కార్యదర్శి కే విష్ణువర్ధన్ రెడ్డి డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా శనివారం రిజిస్ట్రార్ ఆచార్య మాదాల భూపతి నాయుడికి వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ వర్సిటీ కి రాష్ట్ర ప్రభుత్వం నుంచి తీసుకు రావాల్సిన 200 కోట్ల తీసుకురాకపోగా దాదాపుగా 160 మంది ఎన్ ఎమ్ ఆర్ లు, అతిధి ఆధ్యాపకులను అక్రమ మార్గాలలో తీసుకోవడం జరిగిందని ఆరోపించారు. ఈ నియామకాలపై విచారణ చేపట్టి వెంటనే తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నేతలు పురుషోత్తం రెడ్డి, ప్రశాంత్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు.



# నామినేటెడ్ పదవులలో అవకాశం కల్పించండి

**-ముఖ్యమంత్రి చంద్రబాబుకు రజనీకాంత్ విజ్ఞప్తి**

**తిరుపతి సూర్య వాస్తవం ప్రతినిధి:**ఎన్డీఏ కూటమి భారీ విజయం సాధించి అధికారం చేపట్టిన టిడిపి ప్రభుత్వంలో పార్టీ కోసం కృషి చేసిన తనకు నామినేటెడ్ పదవులలో అవకాశం కల్పించాలని తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి కంకణాల రజనీకాంత్ నాయుడు కోరారు. ఈ మేరకు శనివారం తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్ట్ కు రూ.5 వేల రూపాయల చెక్కును చంద్రబాబుకు అందించారు. రజనీకాంత్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును కలవాలని వచ్చేవారు తీసుకొస్తున్న బొకేలు, శాలువలకు వృధాగా డబ్బులు ఖర్చు చేయకుండా అమరావతి రాజధాని నిర్మాణానికి, ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్ట్ కు, అన్నా క్యాంటీన్ల పునరుద్ధరణకు, ముఖ్యమంత్రి సహాయ నిధికి విరివిగా తమ వంతు విరాళాలు ఇచ్చే విధంగా పార్టీ క్యాడర్ కు సీఎం చంద్రబాబు సూచించార అన్నారు. ఆయన ఆదేశాల మేరకు తనవంతుగా సేవా కార్యక్రమాలకు సంబంధించి ఐదువేల రూపాయలు చెక్కును అందజేసినట్లు తెలిపారు.గత 22 సంవత్సరాలుగా అనేక విధాలుగా తెలుగుదేశం పార్టీ అభ్యున్నతకు విజయానికి నిరంతరం కృషి చేస్తున్న తనకు తగిన ప్రాధాన్యత ఇస్తూ రాష్ట్రస్థాయిలో నామినేటెడ్ పదవి ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. కష్టించే వారికి తెలుగుదేశం పార్టీలో సముచిత స్థానం ఎల్లప్పుడూ ఉంటుందని చంద్రబాబు చెప్పారన్నారు.



# కూటమి ప్రభుత్వం సూపర్ 6 పథకాలు వెంటనే అమలుచేయాలి



వేంపల్లి, సూర్య వాస్తవం: కూటమి ప్రభుత్వం ఏర్పడి 50 రోజులు అవుతున్నా ఇంకా ఎన్నికల్లో ప్రజలకు హామీ ఇచ్చిన వాగ్దానాలు అమలు కాలేదని, వెంటనే అమలు చేయాలని రాజ్యసభ మాజీ సభ్యులు, కాంగ్రెస్ నేత డాక్టర్ తులసిరెడ్డి అన్నారు. అధికారంలోని వచ్చి 50 రోజులు దాటుతున్నా ఇంకా సామాజిక పెన్షన్లు తప్ప మిగతా 5 పథకాలు అమలు కాలేదని దుయ్యబట్టారు. నిరుద్యో యువతకు నెలకు రూ.3 వేలు ఏప్పుడిస్తారని అన్నారు. తల్లికి వందనం పథకం క్రింద స్కూలుకు వెళ్ళే ప్రతి విద్యార్థికి ఏడాదికి రూ 15,000. ఇంకా అమలు కాలేదన్నారు. రైతులకు సంబంధించి ప్రతి రైతుకు ఏటా రు 20,000 ఆర్థిక సాయం అందించలేదన్నారు. ప్రతి మహిళకు నెలకు రూ 1500 (19 సంవత్సరాల నుంచి 59 సంవత్సరాల వరకు) ఇంకెన్నాళ్లన్నారు. ప్రతి ఇంటికీ ఏడాదికి ఉచితంగా 3 గ్యాస్ సిలిండర్లు అమలు ఎప్పుదన్నారు. ఇక మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం సరేసరి రవాణా మంత్రి సమీక్షలకే సరి ఎప్పుడు ఈ పథకాన్ని రాష్ట్రంలో అమలు చేస్తారని అన్నారు. ఖజానా చూస్తే ఖాళీగా వుంది అని ప్రభుత్వం శ్వేతపత్రాల పేరుతో సాకు పత్రాలు విడుదల చేసి పలాయన వాదం పాటిస్తోందన్నారు. ఖజానా ఖాళీగా వుండేది,రాష్ట్రం అప్పుల కుప్ప అయిన విషయం తెలిసే టిడిపి కూటమి సూపర్6 హామీలిచ్చింది. తప్పించుకోవడం కుదరదు.అమలు చేసి తీరాల్సిందే. ఆలస్యం చేయకుండా త్వరగా అమలు చేయాలన్నారు.

# నిండు నూరేళ్లు సుఖసంతోషాలతో ఉండాలి

**-ఎమ్మెల్యే ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి**



**వీరబల్లి సూర్య వాస్తవం:** కుష్వంత్ రెడ్డి నిండు నూరేళ్లు జీవించాలని ఎమ్మెల్యే ఆకేపాటి అమర్నాథరెడ్డి అన్నారు వీరబల్లి వైసిపి నాయకులు విజయ భాస్కర్ రెడ్డి మనవడు మరియు రాజంపేట నియోజకవర్గం వైసీపీ నాయకులు గాలివీటి విజయ సాగర్ రెడ్డి( శ్రీరేఖ) కుమారుడు(మదన్ రెడ్డి) కుష్వంత్ రెడ్డి పుట్టినరోజు వేడుకల్లో ఎమ్మెల్యే ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు అనంతరం ఈ వేడుకలకు విచ్చేసిన వైఎస్ఆర్సిపి కార్యకర్తలతో మాట్లాడుతూ కార్యకర్తలకు అందరికీ అండగా ఉంటామని కార్యకర్తలకు ఏ సమస్య వచ్చినా అండగా ఉంటామన్నారు అనంతరం ఎంపీపీ రాజేంద్రనాథ్ రెడ్డి మాట్లాడుతూ కుష్వంత్ రెడ్డి మరెన్నో పుట్టినరోజు వేడుకలను జరుపుకోవాలని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు గాలివీటి వీరనాగిరెడ్డి ధర్మారెడ్డి సానిపాయి వైసీపీ నాయకులు రమణ ఓదివీడు ఎంపీటీసీ సుబ్బరామరాజు విశ్వేశ్వరయ్య కుళాయి రెడ్డి అమర్నాథ్ రెడ్డి సర్పంచ్ నాగిరెడ్డి మండల వైసీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# గుండెపోటుతో హెడ్ కానిస్టేబుల్ మృతి

**- మృతుడి కుటుంబానికి జిల్లా ఎస్పీ సానుభూతి**



**అనంతపురం క్రైం (సూర్య వాస్తవం):** అనంతపురంలోని మూడవ పట్టణ పోలీసు స్టేషన్లో పని చేస్తున్న హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాసులు (హెచ్.సి 1926) గుండెపోటుతో మృతి చెందారు.ఈయన మృతి పట్ల జిల్లా ఎస్పీ కె.వి.మురళీకృష్ణ సానుభూతి వ్యక్తం చేశారు. విధి నిర్వహణలో ఉన్న శ్రీనివాసులుకునిన్న తెల్లవారు జామున గుండె పోటు రావడంతో చికిత్స నిమిత్తం స్థానిక జిల్లా సర్వజన ఆసుపత్రికి తరలించారు. మార్గమధ్యలోనే చనిపోయాడు. ఆ శవాన్ని సందర్శన నిమిత్తం స్థానిక కళ్యాణదుర్గం రోడ్డు సమీపంలోని తమ గృహంలో ఉంచారు. పలువుర అధికారులు, సిబ్బంది మృత దేహాన్ని సందర్శించి ఆ కుటుంబాన్ని పరామర్శించారు. మృతుడికి భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు. శ్రీనివాసులు 1990 వ సంవత్సరంలో జిల్లా పోలీసు ఏ.ఆర్ విభాగంలో కానిస్టేబుల్ చేరాడు. ఆతర్వాత 2010 సంవత్సరంలో సివిల్ విభాగానికి కన్వర్షన్ అయ్యాడు. హెడ్ కానిస్టేబుల్ గా అనంతపురం త్రీటౌన్ పోలీసు స్టేషన్లో పని చేస్తూ గుండెపోటుతో చనిపోయాడు. ఈ మృతదేహానికి స్థానిక జెఎన్టీయు రోడ్డులోని హిందూ శ్మశాన వాటికలో ప్రభుత్వ లాంఛనాలతో అంత్యక్రియలు నిర్వహించారు.

ఏ.ఆర్ డిఎస్పీ మునిరాజ, త్రీటౌన్ సి.ఐ ధరణీ కిశోర్, ఎస్సై గోపాలుడు, జిల్లా పోలీసు అధికారుల సంఘం అడహక్ కమిటీ సభ్యులు సాకే త్రిలోక్ నాథ్, సుధాకర్ రెడ్డి, గాండ్ల హరినాథ్, తేజ్ పాల్, శ్రీనివాసుల నాయుడు, లక్ష్మినారాయణ, తదితరులు అంత్యక్రియలు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఎస్వీయూ అక్రమాలపై విచారణ జరిపించండి

**తిరుపతి సూర్య వాస్తవం ప్రతినిధి :** రాష్ట్ర వ్యాప్తంగా విశ్వవిద్యాలయాలలో అవినీతి కేంద్రాలుగా మార్చి అక్రమ మార్గంలో అనేక నియామకాలు చేపట్టారని, వీటన్నిటిపై విచారణ జరిపించాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు తెలుగు యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాగల ఆనంద గౌడ్ తెలియజేశారు. ఈ మేరకు శనివారం తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి జరిగిన అక్రమాలను వివరించారు.ఎస్వి యూనివర్సిటీ, పద్మావతి మహిళా యూనివర్సిటీ లో అనేక అక్రమ నియామకాలు జరిగాయని, వీటన్నిటిపై విచారణ జరిపించి అక్రమాలకు పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. విశ్వవిద్యాలయాలను ఉన్నత విద్య మండలి చైర్మన్ హేమచంద్ర రెడ్డి తమ జోబు సంస్థల మార్చుకొని అక్రమ డిప్టేషన్లో కూడా తీసుకొచ్చారన్నారు. ఎస్వి



విశ్వవిద్యాలయంలో నిబంధనల విరుద్ధంగా ఎన్.ఎం.ఆర్ నియామకం చేపట్టారని, వీటన్నిటిపై విచారణ జరిపించి చర్యలు తీసుకోవాలని సీఎం కోరారు. రాష్ట్ర వ్యాప్తంగా ఇంచార్జ్ ఉప కులపతులుగా నియమించారని, బీసీలకు న్యాయం చేయడం పట్ల కృతజ్ఞతలు తెలిపారు.

# మహిళా పోలీసులకు క్యాన్సర్పై అవగాహన సదస్సు

**తిరుపతి సూర్య వాస్తవం ప్రతినిధి :**టాటా ట్రస్ట్ క్యాన్సర్ ఫ్రీ ఇండియా వారి ఆధ్వర్యంలో శనివారం మహిళా పోలీస్ సిబ్బందికి, కుటుంబ సభ్యులకు ఉచిత క్యాన్సర్ అవగాహన స్క్రీనింగ్ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమాన్ని జిల్లా ఎస్పీ ఎల్ సుబ్బారాయుడు ప్రారంభించి ప్రసంగించారు. నేటి సమాజంలో పని ఒత్తిడి, కల్తీ ఆహారం, దురలవాటు వలన వయసు నిమిత్తం లేకుండా క్యాన్సర్ కు గురి అవుతున్నారు. ముఖ్యంగా మహిళలు ఈ వ్యాధికి గురి అవుతున్నారు. సాదారణంగా పని ఒత్తిడి వలన వారి వారి ఆరోగ్యం పైన శ్రద్ధ తీసుకోక పోవడం ఒక కారణంఅన్నారు. ఎన్ని పనులున్నా మనకోసం మన ఆరోగ్యం కోసం సమయాన్ని కల్పించుకొని వైద్య పరిక్షలు చేసుకోవాలి. ముందే తెలుసుకోవడం వల్ల వ్యాధిని నయం చేసుకోవడానికి ఆస్కారం ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీలు పరిపాలన వెంకట్రావు, క్రైమ్ విమలకుమారి ఏఆర్ డిఎస్పి డి.శ్రీనివాస రావు, ఆర్.ఐ లు రవికుమార్, రవీంద్ర రెడ్డి, పోలీస్ యూనిట్ డాక్టర్ మధూరి, పి.వి.హేమంత్ కుమార్ పోగ్రాం మేనేజర్, వి.వెంకయ్య బాబు డెంటిస్ట్, కే.మహేంద్ర డి.ఈ.ఓ, వి.రెడ్డి కుమారు పి.సి, పి.మేహతాజ్ నర్స్, బి.అమరావతి నర్స్ మహిళా పోలీస్, పోలీస్ కుటుంబ సభ్యులు, పోలీస్ అసోసియేషన్ ప్రెసిడెంట్ సోమ శేఖర్ పాల్గొన్నారు.

